PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licensed to post without prepayment — హైదరాబాదు — బుధవారం — 22-6-83 — వెల: 70 — సంచిక: 80 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80



సంపాదకీయం:

ఘన విజయం

ఇంచుమించు అందరూ ఎదురు చూసినట్లే తాడేపల్లి గూడెం శాసన సభ స్థానాన్ని పెద్దపల్లి లోక సభ స్థానాన్ని తెలుగుదేశం పార్టీయే గెలుచుకుంది. తాడేపల్లి గూడెంలో బాగా పెద్ద మెజారిటీ వస్తే పెద్దపల్లిలో గణనీయమైన అధిక సంఖ్యలోనే ఓట్లు వచ్చాయి శ్రీ రామారావు పార్టీవారికి. పోటీ ఇటు కాంగ్రెస్ (ఇందిరా) పార్టీకి అటు తెలుగుదేశానికీమధ్య మాత్రమే ఉన్నట్లు తెలుస్తూనే ఉంది. ఈ మధ్య కొంత కాలంగా ముఖ్యమంత్రి శ్రీ రామారావు విధానాలు, చర్యలు కొన్నిటి మీద వాగ్వివాదాలు చురుకుగానే జరుగుతూ వచ్చాయి. వీటి వలన కాంగ్రెస్ (ఇందిర) పార్టీ ప్రయోజనం పొందగలదని ఆశపడిన వారికి ఆశాభంగమే కలిగినది. ఇప్పటి ఈ పరిణామాలని 1975–77 పరిణామాలతో పోల్చి చూడవచ్చు. అప్పట్లో శ్రీమతిగాంధి కేవలం తమ ఎన్నిక కేసు పోయిందని అత్యవసర పరిస్థితి లేదా ఎమర్జెన్సీని విధించారు కొన్ని నెలలపాటు దేశంలో వ్యక్తి స్వేచ్ఛని అణచివేయించారు. అయినా సరే 1977లో తెలుగువారు ఆమెనే ఘనంగా గెలిపించారు 1980లో ఆమె దేశంలో ఎక్కువ రాష్ట్రాలలోనే మరింత ఘనంగా గెలిచారు బహిరంగంగా జరిగే కొన్ని రకాల చర్చలకి ఓటర్ల ఎంపికలకి అన్వయం కుదుర్చటం కష్టమే అనిపిస్తుంది. శ్రీమతి గాంధి దక్షిణాది రాష్ట్రాలలో, పశ్చిమ బెంగాల్ లో, కాశ్మీరులో తమబలాన్ని కోల్పోయారు. పంజాబులో కూడా త్వరలోనే కోల్పోతారనే అనిపిస్తుంది. ఆమె రాజకీయ పక్షంలో ఆమె తప్ప ఇతరులకి ఎవరికీ చెప్పుకోతగిన స్థానం ఉండటానికి వీలులేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆమె పార్టీలో స్వంత బలం మీద ఎన్నికలలో గెలుప గలిగినవారు దాదాపు లేనట్లే భావించాలి అటువంటి వారికే ఆమె కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పదవులని ఇస్తున్నారు. వారి వలన తెలుగువారికి ప్రత్యేకంగా మేలు జరుగుతుందని ఆశించటం వాస్తవిక దృష్టిని ప్రదర్శించదు. గెలిచిన లుగు దేశం అభ్యర్థులని అభినందిస్తూనే ఆంధ్రప్రదేశ్‌లో ఏం చి ప్రతిపక్షం ఒకటి ఏర్పాటుగలదని ఆశించాలి. కేవలం ఒక వ్యక్తి పేరు మీద నడిచే రాజకీయ పక్షానికి ఆ వ్యక్తి లేకపోతే ఉనికి ఉండదు. తెలుగువారి రాష్ట్రంలో అటువంటి రాజకీయ పక్షాలు మనమే కాకుండా వ్యక్తులు కొందరు ఉన్నా లేకపోయినా కొనసాగగల రాజకీయ పక్షాలు అభివృద్ధి చెందగలవని అనుకోటంలో తప్పేమీ లేదు.

చర్చలకు అకాలీల తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 21

పంజాబ్ సమస్య పరిష్కారానికి తిరిగి చర్చలకు కేంద్ర ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని అకాలీదల్ అధ్యక్షుడు శ్రీ హర్చంద్‌సింగ్ లోంగోవాల్ తిరస్కరించడంతో ఈ విషయంలో ప్రభుత్వం రాజీ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలింది.

పంజాబ్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అకాలీదల్ చేసిన విస్పష్టమైన సూచనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంలేదని శ్రీ లాంగోవాల్ కేంద్ర హోంమంత్రి శ్రీ నేదికి శాసన సమాధానంలో విమర్శించారు. శ్రీ నేది పంపిన ఆహ్వానంపై శ్రీ లోంగోవాల్ కొన్ని వివరణలు కోరగా అయన ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ సుదీర్ఘమైన జవాబు వ్రాశారు. ఇందుకు శ్రీ లాంగోవాల్ పంపిన ప్రతి జవాబులో కేవలం తొమ్మిది ఎంక్వయరీ మాత్రమే వున్నాయి. శ్రీ నేది పేర్కొన్న విషయాలను శ్రీ లోంగోవాలి అసలు ప్రస్తావించనేలేదు

అకాలీదల్ అధిష్టానవర్గం సోమవారం రాత్రి మరుగళవారం ఉదయం శ్రీ నేది లేఖపై సుదీర్ఘమైన చర్చ జరిపిన అనంతరం తాము ఈ జవాబు ఇచ్చామని శ్రీ నేది లేఖ తిరుకు సముచితమైన రీతిలోనే తమ సమాధానం వున్నదని శ్రీ లోంగోవాల్ కిలేకరులకు చెప్పారు.

కేంద్రంలో, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో అకాలీలు ఇప్పటివరకు కనీసం పాతికసార్లు చర్చలు జరపారని అయన కేంద్రం ఒక నిర్ణయానికి రాలేనిస్థితిలో వుంటే మరో విడత చర్చల వల్ల ప్రయోజనం వుందా? శ్రీ లోంగోవాల్ అన్నారు

ఇది ఇలా వుండగా పంజాబ్ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగు పర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడటానికి ఢిల్లీ మాజీ పోలీసు కమిషనర్ శ్రీ ఏ. యస్. బిందర్‌ను కేంద్రం పంజాబ్‌కు పంపింది, శ్రీ బిందర్ ప్రస్తుతం కేంద్ర గృహ నిర్మాణమంత్రిత్వశాఖలో సంయుక్తకార్యదర్శిగావున్నారు

పంజాబ్ ప్రభుత్వం ఇదే సమయంలో ఇద్దరు డి. ఐ. జి. లను ప్రమోషన్ ఇచ్చి అతివాదులను అణచివేత దాడిలో అప్పగించింది. కొత్తగా మరో ఐ.జి పి.వి నియమిస్తారని తెలుస్తున్నది.

పాటియాలాలో మేనకా గాంధీ అరెస్ట్

పాటియాలా, జూన్ 21:

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి శాంతి యాత్ర జరపడానికి ప్రయత్నించినందుకు రాష్ట్రీయ సంజయ్ మంచ్ అధ్యక్షురాలు శ్రీమతి మేనకా గాంధీని, ఆమె పార్టీకి చెందిన మరో 90 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వీరందరినీ పోలీసు వాన్‌లలో గోవింద పురకు అ తరువాత అన్నాకు తీసుకుని వెళ్లి వాన్‌లో దిగి వెళ్ళిపోవలసిందిగా అదికారులు కోరారు. వాన్‌లో దిగటానికి శ్రీమతి మేనక నిరాకరించటంతో పోలీసులు బలవంతంగా ఆమెను దింపటానికి ప్రయత్నించారు. ఈ దశలో మంచ్ కార్యకర్తలు ఆమెఉన్న వాన్‌ను పరివేష్టించి నిలిచారు. పోలీసులు వారిపై లేఠీకగా లాఠీ చార్జి చేశారు.

ఆ తరువాత శ్రీమతి మేనకను ఆమె బృందాన్ని పాటియాలాకు తరిగి తీసుకొని వచ్చి జైలు పెట్టారు. శ్రీమతి మేనక తనను అసమర్థ కార్యకర్తలను హైకాస పెట్టినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి తైన పాటియాలాపోలీసులపైనా చర్యతీసుకోవలసిందని సివిల్‌లైన్ పోలీసు స్టేషన్‌లో ఒక ఫిర్యాదు దాఖలు చేశారు.

అంతకుముందు విలేఖరులతో మాట్లాడుతూ ఆమె, ప్రభుత్వం అకాలీల సమస్యపై నిర్ణయాన్ని కాలాలనే ఆశ్యం చెస్తోందని ఆరోపించారు విదేశాల నుంచి తనకు సహాయం అందుతోందన్న ఆరోపణను ఆమె ఖండించారు.

శ్రీమతి మేనకా గాంధీ పాటియాలా సర్కిట్ హౌస్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తమను విదేశీ ఏజెంటుగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొనడం సబబుకాదని శ్రీమతి మేనకాగాంధీ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) విద్యార్థులేకాక, విశ్వాసంతో మెలిగిన ప్రతి ఒక్కరిని శ్రీమతి గాంధీ విదేశీ ఏజెంటుగానే పేర్కొంటారని శ్రీమతి మేనకా అరోపించారు,

ఢిల్లీలో ప్రధాని నివాసం గృహం ముందే శాంతి యాత్ర ఎందుకు చేయలేదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, నేడు ఢిల్లీలో కూడా శాంతి యాత్ర జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ (ఐ) దేశ సమైక్యతను భంగం చేస్తున్నదని కూడా ఆరోపించారు.

శ్రీమతి మేనకాగాంధీ పరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, తాము సంజయ్ మంచ్‌ను ప్రారంభించినప్పుడు తమ వాణ్ణి ఒక్కరే శాసన సభ్యుడు మార్చిలో పార్లమెంటుకు వెళ్తుండగా ముఖద్వారంవద్దనే పోలీసులు ఆమెను అరెస్టుచేశారు. పోలీసులు అంత కతకు ముందే సర్కిట్ హౌస్ చుట్టూ విహారవేళారు దీనికి ముందు శ్రీమతి మేనకా గాంధీ రాజ్‌పురాలోని ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

అకాలీలు తమ దృక్పథాన్ని మార్చుకోవాలనీ, ఉగ్రవాదుల చేతిలో కీలుబొమ్మగా ఉండరాదని శ్రీమతి మేనకా గాంధీ అకాలీలకు విజ్ఞప్తి చేశారు. ఖలిస్తాన్ డిమాండ్‌ను వదిలివేయాలని కోరారు,

అరెస్టుకు ముందు సర్కిట్ హౌస్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తమను విదేశీ ఏజెంటుగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొనడం సబబుకాదని శ్రీమతి మేనకాగాంధీ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) విద్యార్థులేకాక, విశ్వాసంతో మెలిగిన ప్రతి ఒక్కరిని శ్రీమతి గాంధీ విదేశీ ఏజెంటుగానే పేర్కొంటారని శ్రీమతి మేనకా అరోపించారు,

ఢిల్లీలో ప్రధాని నివాసం గృహం ముందే శాంతి యాత్ర ఎందుకు చేయలేదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, నేడు ఢిల్లీలో కూడా శాంతి యాత్ర జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ (ఐ) దేశ సమైక్యతను భంగం చేస్తున్నదని కూడా ఆరోపించారు.

శ్రీమతి మేనకాగాంధీ పరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, తాము సంజయ్ మంచ్‌ను ప్రారంభించినప్పుడు తమ వాణ్ణి ఒక్కరే శాసన సభ్యుడుండేవారని ప్రస్తుతం తమ పార్టీలో ఇరవైమంది పార్లమెంట్ సభ్యులు, 7 మంది శాసన సభ్యులు ఉన్నారని అన్నారు.

పంజాబ్‌లోని అసమ్మతి వాదులైన కాంగ్రెస్ (ఐ) నాయకులు తలెత్తారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ వారు తమను రహస్యంగా కలిసి తమ అభిప్రాయాలు తీసుకొంటూనే ఉంటారని చెప్పారు.

పాటియాలాలో శాంతియాత్రకు గాను 10 రోజుల ముందే అనుమతి కోరినప్పటికీ అధికారులు అనుమతి ఇవ్వడానికి నిరాకరించారని శ్రీమతి మేనకాగాంధీ అన్నారు.

పాటియాలాలో నెలకొని ఉన్నపరిస్థితుల దృష్ట్యా శాంతి యాత్రకి అనుమతిచ్చే అవకాశమేలేదని పంజాబ్ ప్రభుత్వానికి నూచించామని జిల్లా అధికారులు తెలిపారు దీనికిగాను శ్రీమతి మేనకా గాంధీ చండీఘర్‌నుండి అనుమతి పొందవచ్చునని కాని ఆమె అనుమతి గైకొనకుండగ పట్టణంలో ఇప్పటికీ ఇంకా నిషేధాజ్ఞలు అమలులో ఉన్నందున శాంతి యాత్రకి తిలోదకాలు ఇచ్చుకోవడమో లేక అరెస్టు కావడమోతప్పదని వారు అన్నారు.

ఢిల్లీలో మంచ్ కార్యకర్తల అరెస్ట్

న్యూఢిల్లీలో ప్రధాన మంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించటానికి వెళ్లా పోలీసు వరుసలను భేదించటానికి ప్రయత్నించిన సంజయ్ మంచ్ కార్యకర్తలు అరవై మందిని అరెస్ట్ చేశారు,

(6-వ పేజీ చూడుడు)



ప్రాంతీయ సంఘాలు రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 21:

రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ సంఘాలను రద్దు చేయాలని మంత్రిమండలి సోమవారం నిర్ణయించింది. మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం ఉదయం విలేఖరుల గోష్ఠిలో వివరిస్తూ ప్రాంతీయ సంఘాలకు నిధులు, నిధులు ఏవీ లేకుండా అధ్యక్షులు మాత్రం కొనసాగడం వల్ల వారివల్ల వ్యయమే గాని ఎటువంటి ప్రయోజనం కలగటంలేదని అన్నారు.

మంత్రివర్గ నిర్ణయాలను ముఖ్యమంత్రి తిరుపతి, సమావారా. పారిశ్రమిక శాఖ మంత్రి శ్రీ చెగొండి హరిరామజటాలు విలేఖరులకు వివరించారు శ్రీ హరిరామజటాలు విలేఖరులకు తెలిపారు. గుర్తు గుర్తు ముఖ్యమంత్రిని ప్రశ్నలు అడగ, శ్రీ "హరిరామ నాకు తెలుసు. అయినప్పటికీ ఎక్కువ భారం మోయాలనుకుంటున్నాను. నీవీ పరిశ్రమ (నీకూ డోఫీ) దాదా అయిన నిర్వహిస్తారు." అని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

1974లో అరు సూత్రాల పథకము క్రింద. రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ప్రణాళిక, అభివృద్ధి మండలులు ఏర్పడ్డాయి. వాటికి కేంద్ర ప్రభుత్వం 5 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ 90 కోట్లు నిధులు సమకూర్చింది. 6వ ప్రణాళికా కాలంలో ఈ మండలులకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు సమకూర్చలేదు రాష్ట్ర ప్రభుత్వం కల్పించి చేసినప్పటికి కేంద్రం నిధులు రాకపోయిందనందున, ఈ మండలులు ఎటువంటి ప్రయోజనం సాధించలేక పోతున్నందున వాటిని కొనసాగించడం అనవసరమని మంత్రివర్గం భావించి రద్దు చేసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

ప్రాంతీయ సంఘాల రద్దుతోపాటు ఉద్యోగుల జోన్ వ్యవస్థ రద్దు కాదని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

ప్రభుత్వశాఖలకు చెందిన వస్త్రాలు

ప్రభుత్వశాఖలకు అవసరమైన వస్త్రాలనన్నిటినీ ఆప్కో వారివద్దనుంచే నేతవస్త్ర నిల్వలనుండి పూర్తిగా కొనుగోలు చేయాలని తద్వారా చేనేత పరిశ్రమను అదుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందువల్ల చేనేత పారిశ్రామికులను అదుకోవడానికి వీలవుతుందని ప్రభుత్వశాఖలకు అవసరమైన నూలుకాంపస్త్రాలు అప్కోనుండి కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

కాకి, డ్రిల్‌వంటి పాలిస్టరు వస్త్రాలు చేనేత రంగంలో ఉత్పత్తి అవుతున్నాయని వాటి నాణ్యత ధరలు సరసంగా వున్నాయని అనేక చేనేత కార్మికసంఘాల విజ్ఞప్తి మంత్రివర్గం ఈనిర్ణయం గైకొన్నట్లు ముఖ్యమంత్రి తెల్పారు.

న్యాయాధికారి పదవుల్లో రిజర్వేషన్

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ ప్లీడర్ల నియామకంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ వర్తింప చేయాలనే

(6వ పేజీ చూడుడు)

కలైడోస్కోప్

పథకం విఫలమయినా బయటికి బాగానేవుందని చెప్పుకోవాలి. చెత్త సినిమాను పంద రోజులాడించినట్లు అనుకో!

అధికార పార్టీపై శేఖర్ విమర్శ

హోదల్ (హర్యానా), జూన్ 21

జాతీయ సమైక్యతకు ప్రమాదం ఏర్పడిందంటూ అధికారపార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలను జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విమర్శించారు. తక్షణ రాజకీయ ప్రయోజనంకోసం వీరు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అయన అన్నారు.

కన్యాకుమారినుంచి ఢిల్లీకి పాదయాత్ర జరుపుతున్న శ్రీ చంద్రశేఖర్ మంగళవారం ఉదయం ఇక్కడ హర్యానాలోకి అడుగు పెట్టారు. ఈ నెల 25 న ఢిల్లీలోని గాంధీ సమాధి వద్ద అయన పాదయాత్ర ముగుస్తుంది. అరు నెలలక్రితం అయన ఈ యాత్ర ప్రారంభించారు.

శ్రీ చంద్రశేఖర్‌కు హోదల్ వద్ద ఘన స్వాగతం లభించింది. చుట్టు ప్రక్కల ప్రాంతాలనుంచి గూడా ప్రజలు తెల్లవారుజామునే అక్కడకు చేరుకుని అయనకు స్వాగతం పలికారు.

తన అరునెలల పాద యాత్రలో వివిధ ప్రాంతాల ప్రజలతో ఏర్పడిన సన్నిహిత పరిచయంద్వారా, మొత్తంమీద భారత దేశ ప్రజలందరికీ దేశ సమైక్యతలో విశ్వాసం వున్నదని తాను గట్టిగా చెప్పగలనని శ్రీ చంద్రశేఖర్ విలేకరులతో అన్నారు.

అన్ని ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలూ దాదాపు ఒకే రీతిలో వున్నాయని, ఆ సమస్యలవల్ల వారి వైఖరి కూడా ఒకేరీతిలో వున్నదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ప్రజల మూడ్ (మనోస్థితి) ఎలా వున్నదని విలేకరులు అయనను ప్రశ్నించారు "ఏమిదాగులేదు ఒక్క నిప్పురవ్వతో ఏ క్షణాన, ఎక్కడయిన పెద్ద మంటలు చెలరేగవచ్చు అని అయన అన్నారు.

ఢిల్లీ వెళ్లిన తర్వాత 27 న పంజాబ్ వెళ్లనని హిందూ సిక్కుల ఐక్యతను ప్రయత్నిస్తానని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. పంజాబు సమస్యకు ప్రతిపక్షందే బాధ్యత అని ప్రధాని శ్రీమతి గాంధీ చేసిన ఆరోపణ గురించి ప్రస్తావించగా. అతివాద సిఖ్ సంస్థ "దల్ ఖల్సా" పుట్టు పూర్వోత్తరాలు గురించి న్యాయ విచారణ జరిపించాలని శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ కోరారు. అందుకు ప్రభుత్వం ఎందుకు సన్నద్ధంకాలేదు అని శ్రీ చంద్రశేఖర్ సమాధానమిచ్చారు

పాదయాత్రలో ప్రజల నుంచి ఎల్లప్పుడూ, ఏదిలక్షిలు దాకా పిలుపులు అందాయని దీనిలో ఒక ట్రస్టు ఏర్పాటుచేయాలని భావిస్తున్నామని ప్రజా సమస్యల గురించి ప్రజల సమీకరణతో ఈ ట్రస్టు కృషి చేయాలని తమ ఉద్దేశ్యమని అయిన అన్నారు.

ఖరీఫ్ పంటల సేకరణ ధరలు త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21:

పరి ప్రత్తి, తదితర ఖరీఫ్ పంటల సేకరణ ధరలను ప్రభుత్వం త్వరలో ప్రకటించగలదని కేంద్ర వ్యవసాయ మంత్రి రావు బిరేంద్రసింగ్ తమ శాఖకు చెందిన సంప్రదింపుల సంఘం సమావేశంలో తెలియ చేశారు.

ఇందులు సంబంధించి వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సు చేసిన ధరలు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని ఎరిపిలను మూడిన వెంటనే ధరలు ప్రకటించబడగలవనీ. అయిన అన్నారు.

వ్యవసాయం అందుకు సంబంధించిన లుతో రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన భారీ కార్యక్రమాలను గురించి అయిన వివరించారు.

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

ఓటమి: ప్రతిపక్షాలచే చర్చ బహిష్కరణ

పాట్నా, జూన్ 21:

మూడు సంవత్సరాలుగా బీహార్ లో అధికారంలోవున్న శ్రీ జగన్నాథ్ పై ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి అనుకూలంగా 93 ఓట్లు రాగా ప్రతికూలంగా 174 ఓట్లు వచ్చాయి.

భారతీయ జనతాపార్టీ, మార్క్సిస్టు కోఆర్డినేషన్ వర్గంవారు సంయుక్తంగా ఈ అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించారు, ఈ తీర్మానంపై జరిగిన చర్చలో పైరెండు వర్గాలవారు మినహా మిగిలిన ప్రతిపక్షాల వారు ఎవరూ వాల్గొనలేదు.

శ్రీ జగన్నాథ్ మంత్రి వర్గంపై 1981 మార్చిలో ఒక అవిశ్వాస తీర్మానకూ ప్రతిపాదించబడింది. అది వీగిపోయింది ఇది రెండవ అవిశ్వాస తీర్మానం

ఈ తీర్మానాన్ని బి. జె. పి. గ్రూపు నాయకుడు శ్రీ ఇందర్‌సింగ్ నామ్‌ధారీ ప్రతిపాదించారు.

తీర్మానం ప్రతిపాదించబడిన తరువాత మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ (జనతాపార్టీ) తమ పార్టీ తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనబోదని అయితే తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగలదని చెప్పారు.

జూన్ నదిహేడున జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రస్తుత శాసన సభ సమావేశాల ఆరంభన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలని అంగీకరించబడిందనీ, ఆ సమావేశానికి శ్రీ ఇందర్ సింగ్ నామ్‌ధారీ కూడా హాజరైనారని శ్రీ కర్పూరీ ఠాకూర్ అన్నారు.

అయితే ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా బి. జె. పి. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ వర్గాలు ముందుగానే అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించామనీ, చర్చలో పాల్గొనరాదని తమ పార్టీ నిర్ణయించుకోవటానికి అదే కారణమనీ శ్రీ ఠాకూర్ వివరించారు.

బి. జె. పి. తో పాటు అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసిన మార్క్సిస్టు కోఆర్డినేషన్ వర్గం నాయకుడు శ్రీ కృష్ణా శంకర్ పటేల్ వాదన అనంతరం తమ పార్టీ కూడా తీర్మానానికి మద్దతు తమ పార్టీ చర్చను బహిష్కరిస్తున్నదని ప్రకటించారు.

సి. పి. ఐ. సి. పి. ఎం., కాంగ్రెస్ (ఎస్) ఆర్. డి. యు. ముస్లిం లీగ్ పార్టీలు కూడా చర్చలో పాల్గొనకపోవటానికి తమ తమ పార్టీల తీర్మానంపై చర్చను బహిష్కరిస్తున్నామనీ. అయితే తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగలమని చెప్పారు.

ఇందుతో తీర్మానంపై జరిగిన చర్చలో బి. జె. పి. ఏకాకి స్థాయికి దిగజారింది. 325 మంది సభ్యులుగల శాసనసభలో ఇందిరా కాంగ్రెస్ సంఖ్య 148 అనుకూల 40, బి. జె. పి. 23 సి. పి. ఐ 22, సి. పి. ఎం 12, కాంగ్రెస్ (ఎస్) 9 సి. పి. ఎం 8 ఫార్వర్డ్ బ్లాక్ ముస్లిం లీగ్ 14, పార్టీ బ్లాక్ 1 ఎస్. యు. సి. ఐ 1 ఇండిపెండెంటు 6, నామినేటెడ్ సభ్యులు వున్నారు

(మార్క్సిస్టు కోఆర్డినేషన్ సభ్యుడు ఇ.డి పెండెల్లు క్రింద కిక్కి వస్తారు)

తీర్మానంపై మూడున్నర గంటలసేపు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభలో అనేక విషయాల ప్రస్తావనలు పెరిగి పోయాయి. సభ వేళలో 41 నిమిషాల సేపు బాయిదా కూడా చేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా మాట్లాడుతూ మతపక్షమైన బి. జె. పి. విషయంలో జాగ్రత్తగా వుండవలసిందని ప్రతిపక్షాలను కోరారు.

ప్రధాన జాతీయ పక్షం ప్రవర్తించుచున్న భారతీయ జనతాపార్టీ వేరు చేయబడుచుండి జాతీయ స్రోయస్సు పోరాడం చేయగలదని శ్రీ జగన్నాథ్ అన్నారు. బి. జె. పి, గట్టు రట్టు చేయబడినదంటూ శ్రీ జగన్నాథ్ జనతాపార్టీ ప్రస్తావన రావటానికి ప్రధాన కారణం బి. జె. పి. యేనని అన్నారు.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించటంలో బి. జె. పి. రాజకీయ ప్రయోజనాలు సాధించటానికి పూనుకుందని, ప్రజా స్వామ్య శక్తులు అన్నీ బి. జె. పి కి దూరంగా వుండాలని అయిన కోరారు.

పాలకపక్షమైన ఇందిరా కాంగ్రెస్‌కు తానే జాతీయ ప్రత్యామ్నాయం అనే భావాన్ని ప్రజలలో తలిగించటానికి బి. జె. పి. ప్రయత్నిస్తున్నదనీ, అవిశ్వాస తీర్మానాన్ని ఆ పార్టీ ప్రతిపాదించటానికి కారణం అదేనేనీ అయిన అన్నారు.

శాసనసభ సమావేశం ముగిసిన తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ ఠాకూర్ బి. జె. పి. అనాలోచితంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంవల్ల శ్రీ జగన్నాథ్ మంత్రివర్గాన్ని గద్దెదింపటానికి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలకు దెబ్బ తగిలిందని అన్నారు.

సి. పి. ఐ నాయకుడు శ్రీ రాజా నుమాల్ పూర్చే బి. జె. పి. ఇందిరా కాంగ్రెస్‌తో కుమ్మక్కు అయి అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిందని ఆరోపించారు.

తెలంగాణాలో ఈనాంలు రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 21:

తెలంగాణా ప్రాంతంలో సర్వీస్ ఈనాములు. దేవాదాయ, ధర్మాదాయ ఈనాములను రద్దుచేసే బిల్లుకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం సచివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ, ఇటువంటి ఈనాముల రద్దు ఆంధ్రప్రాంతంలో ఇదివరకే జరిగినదనీ, రాష్ట్ర మంత్రి వర్గం గతసాయంత్రం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర మంతా ఒకే విధానం ఉండాలనే ఉద్దేశ్యంతో కూడినదేనని చెప్పారు.

ప్రజాకోర్టు సంఘం చేసిన సిఫార్సుల వల్ల నిలుపుచేసిన 1955 తెలంగాణా ఈనాముల రద్దు చట్టాన్ని 1973 నవంబరు 1వ తేదీనుండి అమలు జరుపుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు

తెలంగాణా ప్రాంతంలోని సర్వీస్ దేవాదాయ, ధర్మాదాయ ఈనాముల రద్దు పూర్వం నుండి అమలులోకి వస్తుందని అయిన అన్నారు.

గ్రేస్ మార్కులు లేవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 21:

ఎస్ ఎస్ సి. ఇంటర్ మీడియట్ పరీక్షలు తప్పిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు మంజూరు చేసేది లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం ఉదయం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు,

గ్రేస్ మార్కులు యిచ్చే విషయం ప్రభుత్వం ఆలోచించడమే లేదని ముఖ్యమంత్రి అన్నారు, సాధ్యమైనంత వరకు ప్రతిభను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. "గ్రేస్ మార్కులు అలవాటయిపోయింది. పరీక్షలు తగ్గడానికి ప్రమాణాలు పడిపోవడమే కారణం" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఉన్నత విద్యలో ఎక్కువమందికి సీట్లు యివ్వలేని స్థితిలో వున్నందున, ఎస్. ఎస్. సి. ఇంటర్‌లో ఎక్కువ మందిని కృతార్థులను చేయలేదా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి ఖండించారు. వారవలసిన వారికి తగినసౌకర్యాలు వున్నాయని అయిన అన్నారు.

పరీక్షలో కాపీలు కొట్టే వారిపై గట్టి నిఘావేసిన తోగిసేటు కళాశాల నిర్వహించే పరీక్షల లేకుండా పోయిందని వారంతా నిర్లక్ష్యం చేయకుండా చదువుకోవటం మంచిదనీ, ఇదివరకే తమ పరీక్షలు రాసిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు మంజూరు చేసేది లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం ఉదయం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు,

భారతీయ జనతాపార్టీ, మార్క్సిస్టు కోఆర్డినేషన్ వర్గంవారు సంయుక్తంగా ఈ అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించారు, ఈ తీర్మానంపై జరిగిన చర్చలో పైరెండు వర్గాలవారు మినహా మిగిలిన ప్రతిపక్షాల వారు ఎవరూ వాల్గొనలేదు.

శ్రీ జగన్నాథ్ మంత్రి వర్గంపై 1981 మార్చిలో ఒక అవిశ్వాస తీర్మానకూ ప్రతిపాదించబడింది. అది వీగిపోయింది ఇది రెండవ

ఫోన్: 2448.

ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ

ప్రభుత్వ పాడి పశు సంపద క్షేత్రము, కరీంనగరం

పశువుల వేలం ప్రకటన

తేది 3—7—83 ఆదివారము ఉదయము 11 గంటలకు పాడిపశువుల అభివృద్ధి కేంద్రము (Govt. Live stock Farm) కరీంనగరము ఆవరణలో బహిరంగ వేలము నందు ఈ దిగువ పేర్కొనబడిన పశువులు వేలము వేయబడును.

1)	మాల్వీ తార్పాకర్ ఆవులు	5	— 7
2)	,, ,, పెయ్యలు	6	— 2
3)	,, ,, మగ దూడలు	—	— 2
4)	జర్సీ క్రాస్ ఆవులు	3	— 5
5)	,, పెయ్యలు	3	— 2
6)	,, మగ దూడలు	6	— 3
7)	ఫ్రీషియన్ ఆవులు	—	— 2
8)	,, దూడలు	2	— —
9)	ముర్రా గేదెలు	—	— 3
10)	,, పెయ్యలు	1	— —
11)	,, మగదూడలు	4	— —
	మొత్తము	30	26

నిబంధనలు

1) వేలము మొదలగుటకు ఒక గంట ముందుగా వేలం పాడువారు రూ 300 (మూడు వందల రూపాయలు) నగదు అసిస్టెంట్ డైరెక్టర్ గారి కార్యాలయములో డిపాజిట్ చేయవలెను.

2) తగిన ధర రాలేదని అనిపించిన పక్షమున, పశువులను వేలములో అమ్ముకుండుటకు అసిస్టెంట్ డైరెక్టర్ గార్కి పూర్తి అధికారము కలదు.

3) ఏ విధమైన కారణము చూపించకుండ వేలమును ఆపుటగాని, వేలము యొక్క గడువు పొడగించుటకు గాని అసిస్టెంట్ డైరెక్టర్ గారికి పూర్తి అధికారము కలదు

4) వేలములో గెలుపొందిన వారందరూ అమ్మకపు పన్నుతో సహా పశువుల ధర చెల్లించి రశీదు పొందిన వెంటనే పశువులను తీసుకొని పోవలెను. అట్టి పశువులను తీసుకొని పోనియెడల బాధ్యత వారిదే.

5) ఒక వేళ వేలములో గెలుపొందిన వారు చెల్లించవలసిన ధరమును చెల్లింపక, పశువులను తీసుకొని పోతున్నవారు డిపాజిట్లు కోల్పోవుదురు.

6) ఎట్టి పరిస్థితిలో నైనను పశువులను కొన్న వారు ఫారమ్ ఆవరణలో వారి పశువులను ఉండనీయరాదు,

(సం) అసిస్టెంట్ డైరెక్టరు (ఎ.హెచ్)
గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారము
కరీంనగరం

DIPR No. 1187/Advt/C2/83

Andhra Pradesh State Electricity Board

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్

స్టోర్సు యార్డు వద్ద లభించు వివిధ రకాలైన స్క్రాప్ అమ్మకంనకై

టెండరు నోటీసు

కె. టి. పి. ఎస్. సెంట్రల్ స్టోర్స్, పాల్వంచ వద్ద అభించగల యీ క్రింది అయిటంలకు చెందిన వివిధ రకాలైన స్క్రాప్‌ను "ఉన్న చోటునే ఉన్న విధంగానే" అనే పద్ధతి మీద కొనుగోలు చేయుటకై ట్రిప్లికేటు వందు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతి అయిటంనకు ఎదురుగా చూపిన తేదీ మరియు సమయంలో డిప్యూటీ సెక్రటరీ. (బోర్డు మీటింగ్స్) విద్యుత్ సౌధ, హైదరాబాద్-500049 వారిచే అందుకోబడి, చూపిన గడువు తేదీలు మరియు సమయాలలో హాజరైన టెండరు దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు ప్రతి దానికి ఎదురుగా చూపబడింది. స్పెసిఫికేషన్ ఖరీదును పే ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్-500049 వారి పేర్న హైదరాబాద్‌లో గల ఏదైన షెడ్యూల్డు బాంకులో చెల్లింపబడునట్లు తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. ఇతర విధములైన చెల్లింపులు అంగీకరించబడవు. అభ్యర్థనతో పాటు డిమాండు డ్రాఫ్టును మేనేజింగ్ ఇంజనీరు/గ్రిడ్ (ఆపరేషన్) IV వ అంతస్తు, విద్యుత్ సౌధ, హైదరాబాద్-500049 వారికి పోస్టు ద్వారా స్పెసిఫికేషన్ పొందే నిమిత్తం పంపవలెను.

స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద డిమాండు డ్రాఫ్టును దాఖలు పర్చి, యీ క్రింది సంతకం దారుని ఆఫీసులోని రూమ్ నం. 409 నుండి స్వయంగా స్పెసిఫికేషన్ కాపీలు పొందవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులు యందును తిరిగి యివ్వబడదు. స్పెసిఫికేషన్ కొనిన వారు మాత్రమే కోట్ చేయవలెను.

వ నం.	స్పెసిఫికేషన్ నంబరు	వివరణ	స్పెసిఫికేషన్ ఖరీదు	అందుకోబడు గడువు తేది సమయం	తెరువబడు గడువు తేది సమయం
1.	CEGT 132/83	అల్యూమినియం, పిసి. ఎస్ ఆర్ కండక్టర్, అల్యూమినియం కేబుల్ స్క్రాప్ (ఆర్మర్డ్ & అన్ ఆర్మర్డ్) మరియు అల్యూమినియం వైరు స్క్రాప్	26	25-7-83 నాడు మ. 12 గం.	25-7-83 మ. 3 గం.
2.	CEGT 133/83	జి.ఐ.స్క్రాప్ & జి.ఐ. వైర్ స్క్రాప్	26	26-7-83 మ. 12 గం.	26-7-83 మ. 3 గం.
3.	CEGT 134/83	బ్రాస్ స్క్రాప్	26	27-7-83 మ. 12 గం.	27-7-83 మ. 3 గం.
4.	CEGT 135/83	పనికిరాని బ్యాటరీలు, టైర్లు, ట్యూబులు, కన్వేయర్ బెల్టు.	26	28-7-83 మ. 12 గం.	28-7-83 మ. 3 గం.
5.	CEGT 136/83.	పారిఫిన్ కార్బోయా (Carbouya) 20 లీటర్లు, బాల్డ్రమ్ములు గ్రీస్ బారెల్స్ మరియు ఆయిల్ బారెల్స్.	26	29-7-83 మ. 12 గం.	29-7-83 మ. 3 గం.
6.	CEGT 137/83	కాస్ట్ ఐరన్ మరియు మాంగనీసు స్టీల్ స్క్రాప్.	26	30-7-83 మ. 12 గం.	30-7-83 మ. 3 గం.

(సం) ఎస్. వి. రామలింగస్వామి
సూపరింటెండింగ్ ఇంజనీర్
గ్రిడ్ (ఆపరేషన్)

ఫోన్ నం. 34580,
తంతి: GENERATION
టెలెక్స్: HD—318.
IV వ అంతస్తు,
విద్యుత్ సౌధ, హైదరాబాద్—500 049.

DIPR No. 846/Advt/IV/C3/83

Printed and Published for Nageswara Rao Estates Trust by S. Nageswara Rao at the Andhra Patrika Press, Barbeer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna, Phones: 36992, 35867

కుటుంబ నియంత్రణ శిశు సంరక్షణ పై స్త్రీలకు శిక్షణ

ఆలూరు జూన్ 21:

జనాభా పెరుగుదల పిల్లల మానవిక వ్యాధుల నివారణకు, తల్లి తండ్రులు తమకోసం తమ కిష్టమైన వాద్యతలు పిటుంబ నియంత్రణ మంచంటి అంశాలపై జూలై 16 నుంచి ఆలూరు తాలూకాలోని 9 గ్రామాలలో స్త్రీలకు శిక్షణాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాయలసీమ సేవాసమితి తిరుపతి శాఖకు చెందిన ఆలూరు విభాగం ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎం. అంజనేయులు ఇక్కడి ఒక సమావేశంలో తెలియజేశారు. స్థానిక మండాయితీ బోర్డు గ్రంథాలయంలో జరిగిన సమావేశానికి ఎ. డి. వో. శ్రీ రంగస్వామి అధ్యక్షత వహించారు. స్త్రీలు తాత్కాలిక శాశ్వత కుటుంబనియంత్రణ పద్ధతిని అనుసరించే అంశాలపై స్థానిక ప్రభుత్వం డాక్టర్ శ్రీమతి పద్మలక్ష్మి హార్డిగేరి డాక్టర్ ఎం. వి, సుబ్బయ్య హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ గుండన్నలు ప్రసంగించారు.

పిల్లల విద్యాప్రమాణంలో తల్లిదండ్రులు వాటిందవలసిన బాధ్యత గురించి ఆలూరు తాలూకా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్ వి రమణ ప్రసంగించారు ఆదోనిలో వైద్యనిపుణులతో అధ్యాత్మాల్ బ్రొస్కోపిక్ ఆపరేషన్ చేయించుకొన్న వారికి అగినపాతి పథకం ఇస్తామని అందుకు స్త్రీలకు తగిన సలహాలు ఇవ్వడానికి గ్రామ గ్రామాన ఆరోగ్య కార్యకర్తలను నియమించామని డా. సుబ్బయ్య తెలిపారు. వ్యయంగా స్త్రీలే ఆపరేషన్‌కు ముందుకు రావాలని అతి చిన్న అపరేషను అయిన ల్యాపొస్కోపిక్ పద్ధతిని స్త్రీలు అందరూ అనుసరించి విజయవంతం చేయాలని శ్రీ గుండన్న కోరారు. కార్యక్రమం అనంతరం పొసంబంధ శాఖ వారు పిత్మోషో ప్రదర్శన నిర్వహించారు. (కం)

కాంగ్రెస్ (ఐ) కార్యకర్త హత్య

వరంగల్ జూన్ 21

20 వ తేది ఉదయం 11 30 కి ఇక్కడికి సమీపంలోని కామారం గ్రామం బస్టాండు లోటులో శ్రీ కె. ఎస్. రెడ్డి అనే వ్యక్తిని సి. పి. ఎం. పార్టీకి చెందిన సంజీవరెడ్డి మరి తొమ్మిదిమంది వ్యక్తులు కత్తితో హత్యచేసినట్లు పోలీసులు తెల్పారు. హతుడు కె. ఎస్. రెడ్డి గతంలో కాంగ్రెస్ (ఐ) కార్యకర్త అయిన పిదప ఎన్నికల్లో తెలుదేశానికి సపోర్టు చేశాడని తెలిసింది. దుండగులు గండ్రపు గొడ్డళ్ళతో నరికినట్లు తెలా తెలిసింది.

---

6 వ అడిషనల్ జడ్జి కోర్టులో, సిటీసివిల్ కోర్టు హైదరాబాదు. ఆం. ప్ర.

O. S. NO. 1603 of 1981

Between:

సయ్యద్ నఖీ సాహెబ్ —వాది.

బిల్ గ్రామి మరియు ఇతరులు

మరియు

రాజా రాంకరన్ మరియు ఇతరులు. —ప్రతివాదులు.

నోటీసు

To

(1) రాజారావ్ కరన్, S/o లేట్ రాజా ధరమ్‌కరన్, వయస్సు: సుమారు 65 సం. వృత్తి: రిటైర్డ్ కలెక్టర్, నివాసం: రోడ్ నెం. 7, బంజారాహిల్స్, హైదరాబాద్ (డి-1)

(2) రాజా ఉమాకరన్, S/o రాజా ధరమ్ కరన్, వయస్సు: 40 సం. వృత్తి: వ్యాపారం, నివాసం: రోడ్ నెం. 7, బంజారా హిల్స్, హైదరాబాదు (డి-2).

(3) రాజా విజయకరన్, S/o రాజా ధరమ్‌కరన్, వయస్సు: 39 సం. వృత్తి: ప్రభుత్వ సర్వీసు, నివాసం: రోడ్ నెం. 7, బంజారా హిల్స్, హైదరాబాదు. (డి—3)

(4) రాజా తేజ్ కరన్, S/o రాజా ధరమ్‌కరన్, వయస్సు: 38 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: రోడ్ నెం. 7, బంజారా హిల్స్, హైదరాబాదు. (డి—4)

పిటిషనర్ తాలూకు డిక్లరేషన్ మరియు శాశ్వతమైన (Perpetual) ఇంజంక్షన్ గురించి వాది మీపై, పైన తెల్పిన దావా దాఖలు చేసి వున్నారనియును, సదరు దావా తేది 29—6—1983 ఉదయం 11 గంటలకు మీ హాజరు నిమిత్తం నిర్ణయించబడి వున్నదని ఈ నోటీసు ద్వారా తెలియజేయనైనది. సదరు తేదీనాడు ఈ కోర్టు నకు మీరు హాజరు కావలెను. లేని పక్షములో ఎక్స్ పార్టీగా భావించబడి నిర్ణయం గైకొనబడును.

కోర్టు ఉత్తర్వులతో జారీ చేయబడినది

ఎం. పాపారెడ్డి,
అడ్వకేటు.

హైదరాబాద్. ఆం. ప్ర.
తేది 13-6-1983.

విదేశీయుల చట్టం నిబంధనల సవరణ

న్యూఢిల్లీ, జూన్ 20: విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద వున్న నిబంధనలను సవరించే విషయం కేంద్రం తీవ్రంగా యోచిస్తున్నది.

అప్పీలేట్ జుడిషియల్ ట్రిబ్యునల్‌కు ఒక సభ్యుని కంటే ఎక్కువ మందిని నియమించే విషయం పరిశీలనలో వుంది.

అస్సాంలో విదేశీయులను గుర్తించడానికి ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

ఇప్పుడున్న నిబంధనల ప్రకారం ట్రిబ్యునల్‌కు ఒక సభ్యుడు మాత్రమే వుంటాడు. ముగ్గురు, అంతకుమించి సభ్యులను నియమించాలని అస్సాం ప్రభుత్వం గిట్టిగా కోరింది. దేశీయాంగ శాఖ ఈ సూచన పట్ల మొగ్గుతూ వుంది.

పరిశీలించిన నిబంధనలను త్వరలో మంత్రి మండలి ఆమోదానికి పంపుతారు.

దీనితోపాటు ముగ్గురేసి సభ్యులతో ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసి, అస్సాంలోని 126 శాసనసభా నియోజక వర్గాలలో విదేశీయులను గుర్తించాలనిఅస్సాం ప్రభుత్వం చేసిన మరో సూచనను కూడా కేంద్రం ఆమోదించ నున్నది.

ఈ ట్రిబ్యూనల్స్‌కి జిల్లా జడ్జీలుగానీ, లేదా అదనపు జిల్లా జడ్జీలు గానీ నియమింపబడతారు. ఈ ట్రిబ్యునల్స్‌లో ఇద్దరేసి అస్సామీయేతర జడ్జీలు నియమింపబడాలని అస్సాం ప్రభుత్వం సూచించింది.

తొలుత కేవలం 20 ట్రిబ్యునల్స్ మాత్రమే ఏర్పాటు చేయాలని అనుకున్నారు.

మద్రాసు మార్కెట్

వేరుసెనగనూనె ధరలో స్వల్పమైన హెచ్చు తగ్గులు

మద్రాసు, జూన్ 20: ఉత్తరార్కాటు సేలం, పుదుక్కోట, రామనాడ్, పెరియార్ జిల్లాలలో వర్షాలు కురియడంతో, పొలాలను వేరుశనగ వేసేందుకు అనువుగా తయారు చేసుకొంటున్నారు.

ద. ఆర్కాటు, ఉ. ఆర్కాటు మార్కెటింగ్ కేంద్రాలకు వేరుశనగ విలకడగా రోజుకు 40 టన్నుల చొప్పున చేరుకొంటున్నది. వేరుశనగ 80 కిలోలబస్తా గత సోమవారం వాడు రు. 515 స్థాయిలో ప్రారంభం అయి బుధవారం నాటికి రు. 510 లకు తగ్గి వారం అంతా అంతే స్థాయిలో వుండిపోయింది.

మూడో మియంలో గత సోమవారం వేరుశనగనూనె ధర క్వింటాల్ 1 కి అంతకు ముందు వారం కంటే 5 రూపాయలు ఎక్కువగా రు. 1415 (పన్నులు అదనం) స్థాయిని ప్రారంభించి, మంగళవారానికి రు. 10 పెరిగి రు. 1425కు చేరుకొనటం సమంగా 57 క్వింటాళ్ళు ఆ తర్వాత రు. 1430 కి పెరగటం, బుధవారం నాడు, ధర రు. 10 లకు తగ్గి రు. 1420 కావటం, గురువారం నాటికి రు. 1425, శుక్రవారం నాటికి ఇంకా తగ్గి 1420 కావడం జరిగింది. శనివారం మధ్యాహ్నంకి ధర క్వింటాలు రు.1420.

ఆముదం క్వింటాలు సోమవారంనాడు రు. 1010 తో ప్రారంభించి మంగళవారం రు. 1015, ఆ రకంగానే గురువారం దాకా పాగి, శుక్రవారం రు.1010 (పన్నులు అదనం) స్థాయికి తిరిగి తగ్గినది.

కొబ్బరిబూనె 16.5 కి.జి.ల డబ్బా (డబ్బా పన్ను కలిపి) సోమవారం రు.354తో ప్రారంభం అయి బుధవారం రు.349 అయింది. 5 రూపాయలు తగ్గింది. శుక్రవారానికి అదే స్థాయిలో వుండి శనివారం 18 వ రు. 350 అయింది. పన్నులు మూడో క్వింటాలు 1 కి మామూలు రకం రు. 1400 అగ్మార్కు రకం రు. 1500 స్థాయిలో నిలకడగా వుంది.

వేరుశనగ పంట సోమవారంనాడు 70 కేజీల బస్తా 149 నుంచి మంగళవారానికి రు. 150 అయి, వారం చివరి వాకా ఆ స్థాయి కొనసాగింది.

మార్కెట్ ధరలు:

మద్రాసు, జూన్ 20: గత వారం మార్కెటు ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

బియ్యం నెల్లూరు : సాంబ	
75 కె. జి.	రూ. 270—320
కొత్తవి	రూ. 245—250
సాంబ (75 కె.జి)	రూ. 370—400
బి. ఆర్. 20.	240—245
ఆంధ్రముసూరి 100 కె.జి.	రూ. 340—370
చిల్లర (కె. జి.)	రూ. 4.10—5.20
ఉప్పుడుబియ్యం	
ఆంధ్ర మసూరి	రూ. 370
ఆక్కర్లు	రూ. 370
చిల్లర కె. జి.	రూ. 4.00—4.70
ముతక ధాన్యాలు :	
నల్ల క్వింటా.	రూ. 170
జొన్న క్వింటా.	రూ. 155
రాగి క్వింటా.	రూ. 187
శనగలు 100 కె.జి.	రూ. 270—275
శనగపప్పు 100 కె.జి.	రూ. 319 325
చిల్లర ధర కిలో	రూ. 3.50
బఠాణీలు క్వింటా.	రూ. 325—330
కందులు క్వింటా.	రూ. 510—545
కందిపప్పు క్వింటా.	రూ. 575—695
చిల్లర ధర కిలో	రు. 6.40—7.00
మినుములు క్వింటా.	రూ. 450—460
మినప్పప్పు	రూ. 510—605
చిల్లర ధర కిలో	రూ. 6.00—6.20
పెసలు	రూ. 350—370
పెసరపప్పు	రూ. 450—475
చిల్లర కె. జి.	రూ. 5.00—5.20
నిలవ (రాంపాడ్) క్వింటా	
పెద్దవి	రూ. 580
చిన్నవి	రూ. 480
పారి కొత్తవి	రూ. 480—550
చిల్లరధర కె.జి.	రూ. 7.00—8.00
ధనియాలు గుంటూరు	
1 వ రకం క్వింటా.	రూ. 580—590
2 వ రకం	రూ. 520—530
గుంతకల్లు	రూ. 520—530
చిల్లర ధర కిలో	రూ. 6.50—7.00
వెల్లుల్లి కొత్తవి క్వింటా.	
పెద్దవి	రూ. 600
చిన్నవి	రూ. 450
చిల్లరధర కిలో	రూ. 5.00—6.50
చింతపండు క్వింటా.	
1982 (ప్రత్యేక శ్రేష్ఠం)	రు. 950—970
1 వ రకం	రూ. 900—920
2 వ రకం	రూ. 850—870
1983 (ప్రత్యేక శ్రేష్ఠం)	రు. 650—700
1 వ రకం	520—550
రెండవ రకం	450—480
నాసిరకం	రూ. 350—400
చిల్లరధర కె.జి.	రూ. 7.00—11.00
బెల్లం క్వింటా.	
(ప్రత్యేక శ్రేష్ఠం)	రూ. 400—420
మొదటి రకం	రూ. 380—390
రెండవ రకం	రూ. 360 370
చిల్లర ధర కె.జి.	రూ. 3.50—4.00
గోధుమరంగు వంచదారా.	
మొదటిరకంపాతది క్వింటా.	రూ. 340—350
రెండవ రకం కొత్తది	రూ. 320—330
కుంకుళ్లు	
నాణ్యమైనవి	రూ. 420—450
చిల్లరధర (కిలో)	రూ. 6.00
పసుపు	
సేలం	రూ. 1100
ఈరోడ్	రూ. 1050
చిల్లరధర (కిలో)	రూ. 12.00—13.00

గుత్తిలో దివ్యజ్ఞాన సమాజ సమావేశం

గుత్తి జూన్, 21:

ఇటీవల గుత్తి దివ్యజ్ఞాన సమాజ సమాజ్య సమావేశం జరిగింది. రాయలసీమ దివ్యజ్ఞాన సమాజ సమాజ్య అధ్యక్షులు శ్రీ పాణ్యంరామనాథశాస్త్రి ప్రవచనిస్తూ విశ్వమానవ సోదరత్వం దివ్యజ్ఞాన సమాజం ఆశయమని, 18th లో ప్రచురికాలో రచ్చన్ పవిలచే ఏర్పాటు చేయబడిన ఈ సంస్థకు ప్రస్తుతం 96 దేశాలలో శాఖలు వున్నవని వివరించారు. గుత్తి లాంటిచోట క్రిందటే దివ్యజ్ఞాన సమాజం స్థాపించ బడిందని, అందు ఈ ప్రాంతంలో ప్రముఖులుగా పేరొందిన శ్రీ పట్టుకేశవ పిళ్ళైవంటివారు ఈ సంస్థ సభ్యులై సర్వమానవ సోదరత్వాన్ని పోషించారని అనాడు సంఘ కార్యక్రమాలకు వారు నిర్మించుకొన్న భవనం ప్రస్తుతం శిథిలావస్థలో వుండటం విచారకరమని స్థానిక సభ్యులు దీనివి దాను వరచి పూర్వపు ఔన్నత్యాన్ని నిలబెట్టాలన్నారు.

దివ్యజ్ఞాన సమాజం జాతీయ ఉపన్యాసకులు శ్రీ యస్. సి. రామానుజాచార్యులు ప్రవచనిస్తూ మానవులు ధర్మార్థకామాలనే పురుషార్థాలను సక్రమంగా నెరవేర్చి నట్లయితే పరమ పురుషార్థం అందగల అదే సిద్ధిస్తుందని లోకాః సమస్తాః సుఖినో భవంతు, అన్న సూక్తి ఆధారంగా సర్వ మానవులు సౌహార్ద భావంతో మెలుగాలన్న ది తత్వశాస్త్ర సారాంశ మని ప్రతిబింబించు విశ్వమానవ శ్రేయస్సుకు కృషిచేయాలన్నారు. ప్రముఖ న్యాయవాది శ్రీ. యస్. వి శివరావు గృహంలో కార్యకర్తల సమావేశంలో శ్రీ యస్. సి రామానుజాచార్యులు రాయలసీమ దివ్యజ్ఞాన సమాజ సమాజ్య అధ్యక్షి కార్యదర్శులు శ్రీ పాణ్యం రామనాథ శాస్త్రి, శ్రీ కె. సుబ్బారావు పాల్గొన్నారు. (కం)

వసంత దాదా పాటిల్

హైదరాబాదు, జూన్ 21:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంత దాదా పాటిల్, జూన్ 22 పాయంత్రం బొంబాయినుంచి విమానంలో హైదరాబాద్ వస్తారు.

మర్నాడు ఉదయం కాచిగూడ లో శ్రీశైలం వెడతారు. అదేరోజు రాత్రి హైదరాబాదు తిరిగి వస్తారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 26 పరిశు సగరంలో లేకవ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

పి.సి.సి. అధ్యక్షుల సమావేశం

న్యూఢిల్లీ జూన్, 21:

పి.సి.సి.ల (ఇం కాం) అధ్యక్షుల సమావేశం నేలాఖరుకు జరుగుతుంది. ఇతర అంశాలతో పాటు కాంగ్రెసు ఎన్నికలలో పార్టీ గెలుపు, ఓటమి గురించి చర్చిస్తారు. కోర్టు నెలల క్రితం జరిగిన సమావేశం నిర్ణయాలపై తీసుకున్న చర్యలను సమీక్షిస్తారు.

★ గట్టి ఇటుకల తయారీకి తేలిక పద్ధతి

చౌబారు మట్టి, థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వ్యర్థ పదార్థంగా వెలువడే "ఫ్లయి యాష్" నుంచి భవనాల నిర్మాణానికి పనికివచ్చే ఇటుకలను తయారు చేసే పద్ధతిని రూర్కీలోని కేంద్ర భవన నిర్మాణ పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసింది. ఫ్లయిఆష్ వలన పరిసరాల కాలుష్య సమస్యలు, దానిని ఏ విధంగా వినియోగించుకోవాలి, తొలగించాలో అనే సమస్యలు ఎదురయి ఉన్న ఈ తరుణంలో ఈ ఇటుకల తయారుకు ఉపయోగించే పద్ధతిని కనిపెట్టారు.

ఈ పద్ధతిని ఆంధ్రప్రదేశ్ లోని ఇటుకల ఉత్పత్తిదారులు భారీ యెత్తున అనుసరిస్తున్నారు. ఇంత మటుకు ఒక కోటి ఇటుకలు ఉత్పత్తి చేశారట.

ఈ పద్ధతి వలన మంచి నాణ్యం గల ఇటుకలు, కొంత ఉప్పు మిశ్రమం చేసిన ద్రవం, మసులకమయిన తగు రీతి మిశ్రితం చేసిన ఇసుకతో కలపటం ఈ పద్ధతి.

★ 'ఇస్క్‌కాన్'పై నష్టపరిహారం విధింపు

"హరేకృష్ణ" తత్వం ప్రచారం చేసే వర్గంవారు ఒక యువతిని వేధింపటం అపహరించటం జరిగిన కేసులో 32.3 మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

తన మనస్సుపై ఒత్తిడి చేశారనీ, తన బంధువులంతా పిలావాలని సమ్మోటట్లుగా ఒత్తిడి చేయబడిందనీ ఆమె తెలియజేసింది అని అమెరికా సం. రా. లోని శాంటా ఆనా (కాలిఫోర్నియా) నుంచి యు. పి. ఐ. 18వ తేదీ భోగట్టా.

రూబిన్‌జార్జి (23) ఆమె తల్లి మార్షియా "ఇస్క్‌కాన్"పై దావా వేశారు. ఆక్రమ నిర్బంధం, మనసుకు ఒత్తిడి కలిగించటం వలన మృతి కల్గించటం, భావోద్రేకం వలన వివారం కల్గించుటకు పరువు నష్టం ఈ ఆరోపణలన్నీ చేస్తూ "ఇస్క్‌కాన్" (కృష్ణ—చైతన్య అంతర్జాతీయ సంఘం— ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షస్‌నెస్) పైన, ఈ తల్లీకూతుళ్లు దావా వేశారు.

ఈ సమాజం నుంచి తన కుమార్తెను రక్షించటానికి ప్రయత్నించటం కారణంగా అస్వస్థత వచ్చి నందువలన రూబిన్‌జార్జి తండ్రి జేమ్స్ జ్ఞాపకశక్తి పోయినట్లు దావాలో అరోపించబడింది.

తన భర్త మరణశయ్యపై ఉండి వ్యక్తపరచిన కోర్కెపై ఈ దావా వేయబడిందని శ్రీమతి జార్జి తెలియజేశారు. ఈ దావాలో 32.3 మిలియన్ డాలర్లు నష్టపరిహారాన్ని కాలిఫోర్నియా, లూసియానా, న్యూయార్క్, అటావాలోని ఇస్క్‌కాన్ సంస్థలూ, ఇద్దరువ్యక్తులు కలిసి చెల్లించాలని అరెంజి కవుంటి సుపీరియర్ కోర్టు జ్యూరీ 5 మాసాలు వివారణ జరిపి నిర్ధారించింది.

అచ్చంపేటి సమితి అభివృద్ధి పనులు

మహబూబ్‌నగర్, జూన్ 21:

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట సమితి సర్వసభ్య సమావేశం శ్రీ కె, త్రిరాం సమితి అధ్యక్షుని అధ్యక్షతన జరిగింది. మండల విశాఖాధికారి శ్రీ అవ్వలాచార్య అభివృద్ధి పనుల గూర్చి తెలిపారు సమితిలోని ఉప్పు నూతల లింగాల కొండివాగుల గ్రామాలలో 2000 ఎకరాల భూమి భూసార పరిరక్షణ పథకం క్రింద తీసుకో బడినదని తెలిపారు. సమితిలో ఇలహీన వర్గాల వారికి ఇళ్ళు కట్టించే పథకం క్రింద సమీప 204 ఇండ్లు, ప్రతిఇంటికి రు4100 చొప్పున చేపట్టబడినవని, 303 ఇండ్లు లా 1000 చొప్పున ప్రతి ఇంటికి నిర్మింప బడుతున్నవని తెలిపారు. 82-83 సంవత్సరంలో 266 హరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసినట్లు 108 గిరిజనులకు ఆర్థిక సహాయము మంజూరు అయినట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి తెలిపారు. ఈ ఖరీఫ్ సం. కాలంలో 8 టన్నుల హైబ్రిడో జొన్నవిత్తనాలను 8 టన్నుల అధిక దిగుబడి నిచ్చే తెల మొక్క, ఇతర రకాల వరి విత్తనాలు సరఫరా చేయబడుతాయని సహాయ వ్యవసాయ అధికారి తెలిపారు.

సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ యమ్ గోపాలరెడ్డి గారు పెద్దపల్లి, కొండారెడ్డి పల్లి సర్పంచులు. శ్రీ నిరంజన్‌రెడ్డి శ్రీ చిలపతి రావు తదితర సభ్యులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని అందరు విద్యార్థులకు విస్తరింపచేయాలని కులం అడ్డాయింతో నిమిత్తములేకుండా భోజనం సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రకటన

నుక్కు పొడి, పెయింట్ పళ్లపొడి, తయారు చేయువారికి చిన్న, పెద్ద సైజు తగిరడబ్బాలు, లిక్కర్ వారికు సీసాలు చేయబడును.

Anas Industries, 70, Mayor Basudev St, Madras - 600 021

ఏజంట్లు కావలెను

1984 బొమ్మల క్యాలెండర్లకు, టేబుల్ క్యాలెండర్లకు, డైరీలకు ఆర్డర్లు బుకింగు ఏజెంట్లు కావలెను. పెర్సెంటేజ్ కమిషన్, లోనను.

Raj Trading Company,
P. B. No. 132, Sivakasi-626123

EDUCATIONAL

Teachers Training Physical Education Ten Months Course S.S.L.C. and above Admitted. Separate Hostels for Men and Women. Apply with Rs. 10/. Postal Order for Prospectus and application. Giri College of Physical Education, Bethamangala, Kolar Dt. [Karnataka]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

టీచర్ ట్రయినింగ్ కోర్సు (T.T.I.)

అర్హత: S. S. C. లేదా సమానము.
కోర్సు: 2 సంవత్సరములు.
సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రయినింగ్ కోర్సు.
(మేము Admissions చేయు కోర్సు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది)
వివరములకు: రూ. 5/— M. O.

—: GUIDANCE FOR ADMISSIONS :—

విజయా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్
గూడూరు — నెల్లూరు జిల్లా.

శ్రీ వివేకానంద గురుకుల విద్యాలయం
మహానంది (పి.ఓ.), కర్నూలు జిల్లా. (ఆం. ప్ర.)

1) ప్రభుత్వ గుర్తింపు పొందిన జూనియర్ కాలేజి (రెసిడెన్షియల్) (జి.ఓ. ఎం.ఎస్. నెం. 369 తేది 3-9-82) జూనియర్ సీనియర్ ఇంటర్ తరగతులలో అడ్మిషన్స్ జరుగుచున్నవి. తెలుగు - ఇంగ్లీషు మీడియం లలో కో-ఎడ్యుకేషన్ కలదు. ఎస్. సి, ఎస్. టి. విద్యార్థులకు ఉచిత భోజన వసతి కలదు. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ. 6/— ప్రిన్సిపాల్ గారికి పంపవలెను.

2) 1 నుంచి 10 తరగతులు గల తెలుగు మీడియం (రెసిడెన్షియల్) హైస్కూలులో అన్ని తరగతులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి.

3) అంతర్జాతీయ విద్యా ప్రమాణములు గల రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూలు. సి. బి. ఎస్. కి అనుబంధము. చక్కని హాస్టల్ వసతులతో కో-ఎడ్యుకేషన్ కలదు. ఎల్ కె జి నుండి 6 వ తరగతి వరకు అడ్మిషన్స్ జరుగుచున్నవి.

వివరములకు పై అడ్రసుకు వ్రాయండి.

ప్రిన్సిపాల్,
ఆల్బర్ట్ ట్యూజన్‌మన్
(హోలెండ్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము- అటవీ శాఖ
గుంటూరు, అటవీ డివిజన్, గుంటూరు.

టెండరు నోటీసు

ఈ క్రింది డీజిల్ ఇంజన్లతో పాటు పంపు సెట్లను అనుబంధ సామగ్రితో సహా తేది. 2—7—83 మ. 3 గం. లోగా సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

10 హెర్స్ పవర్ డీజిల్ ఆయిల్ ఇంజన్లు 4/4" వ్

ఎయిడెడ్ పాఠశాలల రిటైర్డు అధ్యాపకుల సమస్య

నిడుదవోలు, జూన్ 21 : ఆదుకోవ కుండా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రిటైర్ అయిన ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు, రెండు నెలల జీతం మార్చి 15 ఉత్తర్వు వచ్చినంతి ఒకటే, ఆ తర్వాత సుప్రీం కోర్టు ఉత్తర్వులు రావించి ఒకటే ఇస్తులు అమలుజేయా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు ఇంకా చెల్లించబడ లేదు. డి.ఇ.ఒ. ఆఫీసుకు వెళ్ళి ఆడగ్గా మూడు విధాలైన తమ కెట్టి ఉత్తర్వులూ అందలేదని వారు పేర్కొన్నారు.

రెండు ఉత్తర్వులలోను "ఎయిడెడ్" అనే మాట ప్రత్యేకించి పేర్కొనబడ లేదు కాని రెండవ ఉత్తర్వులు ఉపాధ్యాయులకు చెల్లించడానికే విషయంలో ఎట్టి అభ్యంతరం లేదు అని పేర్కొనబడింది. అయితే, రిట్ పిటిషనర్లు కోర్టులో విషయం అయితే, మొత్తం తిరిగి చెల్లించబడదని కూడా పేర్కొనబడింది.

లోకల్ బోర్డులు తమ సాధారణ నిధుల నుంచి చెల్లించటం జరిగింది. ఎయిడెడ్ స్కూలు ఉపాధ్యాయులకు చెల్లించబడలేదు.

రాష్ట్ర ప్రభుత్వంపై వ్యాజ్యాని సుప్రీం కోర్టుకు వెళ్ళే విషయం తాము సన్నాహాలు జరుపుతున్నామని ఎయిడెడ్ స్కూలు టీచర్స్ సంఘం ప్రతినిధి తెలియజేశారు. (క)

ఇటీవలి ఈరోజు

ఉదయం 9కి పాఠశాల, సాయంకాలం 7కి పొడకార్యక్రమం, రైతులకు. భారత వాయుదళం, చిత్రహార్ (హిందీ సినిమా పాటలు), హిందీ వార్తలు, లూసీషో, గాజులు, జానపద పాటలు, నృత్యం ఇంగ్లీషువార్తలు.

విబంధ రాజ్యాల ప్రభావం పెరుగుదల: 'ప్రావదా' వ్యాఖ్య

మాస్కో, జూన్ 21 :

బరోపా పర్యటనలో శ్రీమతి గాంధీ చేసిన ప్రసంగాలు ప్రపంచ వ్యవహారాలపై పెరుగుతున్న విబంధ రాజ్యాల ప్రభావానికి నిదర్శనమని 'ప్రావదా' పత్రిక వ్యాఖ్యానించింది.

శాంతి పరిరక్షణ, స్వేచ్ఛగా విభిన్న దేశాల ప్రజలు తమ అభివృద్ధిని సాధించుకోవడం, అణుయుద్ధప్రమాదంవల్ల విబంధ రాజ్యాలు చూస్తూ వూరుకోవని చెప్పడం, ఇవన్నీ ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై ఈ ఉద్యమ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని తెలిపింది. ప్రపంచ వ్యవహారాలలో అణ్యరాజ్య సమితి పాత్రను పెంచాలన్న శ్రీమతి గాంధి సూచనలను శ్రద్ధగా పరిశీలించవలసి వుందని ప్రావదా అభిప్రాయపడింది.

ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ అట్లాస్ తయారికి, ప్రచురణకు కృషి చేసిన అధికారులు, సాంకేతిక నిపుణులకు జూన్ 18 న హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అవార్డులు అందజేశారు.

ఆయుర్వేద వైద్యులకు రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, జూన్ 21:

ఆయుర్వేద వైద్యులు ఆధునిక వైద్య పరిశోధన ఫలితాలను ఉపయోగించుకోవాలని, వాటిని దేశ ప్రజల, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఉపయోగించడానికి శ్రద్ధగా కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ అన్నారు.

51వ అఖిలభారత ఆయుర్వేదిక్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ప్రారంభిస్తూ, దేశీయ వైద్యాభివృద్ధికి అరవ పణాళికలో ప్రభుత్వం రు. 83.50 కోట్లు కేటాయించింది, క్రీ.శ. 2000 నాటికి అందరికి ఆరోగ్యం అనే లక్ష్యం సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం సాధించాలంటే ఆయుర్వేద వైద్యులు ఈ మొత్తాన్ని ప్రయోజన కరంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

రోగ నివారణ కన్నా పరోధమే మేలని అంటూ, రోగులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఆయుర్వేద వైద్యులు బోధించాలని ఆయన సలహా ఇచ్చారు.

భారతదేశాన్ని సందర్శించిన ప్రాచీన యాత్రికులు ఆయుర్వేదం గురించి వారి యాత్రా విశేషాలలో ఉట్టంకించారని, అంటే ఈ వైద్య విధానం యొక్క ప్రాధాన్యాన్ని వారు నూచించినట్లేనని ఆయన అన్నారు. వైద్యశాస్త్ర పరిశోధనలో కనుగొన్న కొత్త విషయాలని వైద్యులు, పరిశోధకులు, తదితరులు వినియోగించుకోగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ జి. శంకరానంద్ మాట్లాడుతూ ఆయుర్వేద ఔషధాలకు పాశ్చాత్య దేశాలలో మంచి గిరాకి ఉందని అన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో వాటిని తయారు చేసే వాటి ద్వారా విదేశీ మారకం బాగా సంపాదించే అవకాశాలున్నాయన్నారు. అయితే అంతర్జాతీయమైన ఆయుర్వేద ఔషధాలు దొరకకపోవడం అందరికీ ఒక సమస్యగా తయారైందని చెప్పారు. 410 ఆయుర్వేద ఔషధాల సామాన్య ఔషధాల ప్రమాణీకరణను ఈ ప్రణాళికా కాలంలోనే పూర్తిచేయగలమని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ప్రదర్శనలు అదుపు చేయండి: చర్చికి పోలిష్ ప్రభుత్వ హెచ్చరిక

జెనెవా(పోలండ్) జూన్ 21:

పోలిష్ రిటీ యూనియన్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరగకుండా అదుపుచేయమని కేథలిక్ చర్చిని పోలండ్ ప్రభుత్వం హెచ్చరించింది. పోప్ పాల్ తమ మాతృదేశం సందర్శిస్తున్న సందర్భంగా ఈ ప్రదర్శనలు అధికమయినాయి.

అలా ప్రదర్శనలను అదుపుచేయని పక్షంలో సైనిక శాసనం రద్దుచేయడం అవశ్యం కాగలదని కూడా ప్రభుత్వం చర్చిని బెదిరించింది.

కోర్టులలో పని స్తంభన

గుంటూరు, జూన్ 20: ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును రిటైర్ సంవత్సరాలకు తగ్గించిన ఫలితంగా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తుల స్థానంలో ఇంతవరకూ క్రొత్తవారిని నియమించకపోవడంతో గుంటూరు జిల్లాలోని కోర్టులలో వ్యాజ్యాలు పేరుకుపోతున్నట్లు తెలుస్తున్నది. ఉద్యోగులు సుప్రీంకోర్టు తీర్పుకై ఎదురు చూస్తున్నందువల్లనే ప్రభుత్వం క్రొత్తవారిని నియమించలేదని భావిస్తున్నారు.

జిల్లాలోని మొత్తం 29 మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులలో పదకొండు కోర్టులలో మేజిస్ట్రేటులు లేరు. గుంటూరు పట్టణంలోని 8 వార్డులలో ఒక కోర్టులో న్యాయమూర్తి లేరు.

అదేవిధంగా నర్సారావుపేటలో వాలంగు కోర్టులలో రెండింటిలో, చీరాల, గురజాల, బాపట్ల, తెనాలిలోని మూడు కోర్టులలో ఒక కోర్టు చొప్పున మేజిస్ట్రేటులు లేరని తెలుస్తున్నది. మేజిస్ట్రేటులు లేకపోవడంతో తమకు కేసులు బుక్ చేయడానికి పీలుకాక పోవుతుందని ఒక పోలీసుఅధికారి వాపోయారు.

ఇలా గుండగా గత బుధవారంనాడు మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీగా శ్రీ వై. వెంకటాచలం పదవీ బాధ్యతలను స్వీకరించారు. అదేవిధంగా రెండవ, మూడవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీలుగా శ్రీ ఎ.వెంకటేశ్వరరావు, శ్రీ బి. వి. రంగరాజు పదవీ బాధ్యతలను స్వీకరించారు. (వి)

సి. డి. దేశ్‌ముఖ్ ఐ. ఎం. ఎఫ్. పదవి స్వీకరించి ఉంటే...

బొంబాయి, జూన్ 20 : రిజర్వు బ్యాంకు గవర్నరు పదవి, భారత దేశం ఆర్థికమంత్రి పదవి ఎలా ఎన్నో ఉన్నత పదవులను సమర్థతతో నిర్వహించిన శ్రీ. శ్రీ. సి.డి. దేశ్‌ముఖ్ కావాలని అనుకుంటే 1951 లో అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్) కి మేనేజింగ్ డైరెక్టరు అయ్యేవారు. బెల్జియం, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ నాపిక్‌గట్ ఐ. ఎం. ఎఫ్. కి మొట్టమొదటి మేనేజింగ్ డైరెక్టరు. ఆయనకు వారసుడుగా శ్రీ దేశ్‌ముఖ్ ఆ పదవిని స్వీకరించి ఉంటే ఐ. ఎం. ఎఫ్. నిర్వహణలో దేశాల సమస్యలపట్ల మరింత శ్రద్ధ చూపే సంస్థగా రూపొందే ఉండేది. అంతేగాక ప్రపంచ బాంక్‌కి అమెరికన్, ఐ. ఎం. ఎఫ్. కి ఒక బరోపా దేశస్థుడు అధిపత్యం వహించే సంప్రదాయం విచ్ఛిన్నమయ్యేది.

శ్రీ అంతోనీకాంప్టర్ వ్రాసిన "ద మనీ లెండర్స్— బ్యాంకర్స్ అండ్ ఎ వరల్డ్ ఇంటర్నేషనల్" అనే గ్రంథంలో ఈ వివరాలు ఉన్నట్లు శ్రీవజీలాల్‌దక్షిణ్ కూడ్సు సంతాప జూన్ 11వతేదీ సంచికలో ప్రచురించిన ఒకవ్యాసంలో తెలిపారు.

కడపజిల్లాలో బస్సుల జాతీయకరణ

పులివెందుల, జూన్ 21:

ప్రభుత్వం త్వరలో కడప జిల్లాలోని అన్ని ప్రయివేటు బస్సులను జాతీయం చేయనున్నట్లు పదే పదే ప్రకటిస్తున్నప్పటికి జరుగుతున్న జాప్యం, జిల్లాప్రజల్లో తీవ్ర అసహనం రేకెత్తిస్తున్నది. ప్రయివేటు యజమానులకు ప్రభుత్వానికి మధ్య ఏదో రహస్య ఒప్పందం జరిగినట్లు ప్రజలు అనుకొంటున్నారు. ఇందులో ప్రముఖ జిల్లా (తె. దే) నాయకుని పాత్ర ఉన్నట్లు తెలిసింది. జిల్లాలోని 121 రూట్లలో ఆర్. టి. సి. నడిపేందుకు 85 బస్సులు చాలునని ఇంకా 15 బస్సులు రాగలవని ఆర్.టి.సి. ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు. ఎప్పుడు జాతీయకరణ జరిగినా, ఆర్.టి.సి. బస్సులను నడిపేందుకు సిద్ధంగా వుందని అయన తెలియజేశారు. కాబట్టి ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు అస్కారం లేకుండా రవాణామంత్రి ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని సత్వర జాతీయకరణ గావించాలని కడప యువజన కాంగ్రెసు (ఐ) సభ్యులు శ్రీ టి. ఆదుప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

జూన్ 15 న ఆస్లోలో పరిసర వాతావరణ రంగంలో సహకారానికి సంబంధించిన అవగాహన పత్రంపైన, సాంస్కృతిక మార్పిడి ఒప్పందంపైన సంతకాలుజరుపుకున్న అనంతరం పరస్పరం పత్రాలను అందజేసుకుంటున్న నార్వే విదేశాంగమంత్రి శ్రీ స్వెన్‌స్టేన్ (కుడివైపున ఉన్నవారు), భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. రసగోత్ర.

"భవసాగరాన్ని తరించటానికి భగవంతుడే నావ:" శ్రీ జయేంద్రసరస్వతి

ఒంగోలు, జూన్ 21: శ్రీకంచి కామకోటి పర్యజ్ఞ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జయేంద్రసరస్వతి స్వాములవారు ఒంగోలు పట్టణమునకు వచ్చారు. పట్టణ పౌరులందరి తరపున స్వామివారికి పవిష్ట భిక్ష చేశారు. పసీవ గ్రామాలన్నిటి నుండి వందలాది ప్రజలు విచ్చేసిదర్శనం చేసుకుని స్వామి వారి నుండి తీర్థ ప్రసాదాలు గైకొన్నారు.

సాయంత్రం లయన్స్ క్లబ్ మునిసిపల్ ఆడిటోరియంలో స్వామి వారికి ఒంగోలు పుర ప్రజల పక్షమున పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బచ్చల బాలయ్య స్వాగత సన్మాన పత్రమును సమర్పించారు. స్వామివారు పభను ఆశీర్వదించి తమ ప్రవచనంలో ఇలా అన్నారు. "మనది హిందూ ధర్మం అది అనాది. దానికి నాయకుడు ఎవరూ లేరు. ఈశ్వరుడే నాయకుడు. పుణ్య క్షేత్రాలు కూడా నాయకులే. శివరాత్రి, వైకుంఠఏకాదశి, నవరాత్రి మొదలగు పుణ్యకాలం మనము మన నాయకుడైన ఈశ్వరునకు చేసుకొనే పేరలు. తీర్థాలలో పుణ్య క్షేత్రాలలో మన దేహములకున్న మలినము గుడ్డలకు పట్టిన మలినమే కాకుండా పాపాలు క్షాళనం కాబడతాయి. మన ఆత్మలు పవిత్రతమవుతాయి. అందుకనే ఎంతో పవిత్ర భావంతో తీర్థాలకు పుష్కరాలు, కుంభమేళాలు, అర్ధకుంభమేళాలు జరుగుతుంటాయి. పదిని తరించడానికి మనం నామము పుపయోగించినట్లుగానే ఈ భవసాగరాన్ని తరించటానికి భగవంతుడనే పడవ వున్నది. మార్కుడు ఏ విధంగా నడించి పోడో ఎల్లప్పుడు ఎక్కడో ఒక చోట వెలుగుతూ వుంటాడో అలాగే హిందూ ధర్మం కూడా నడించి పోవలసిన వత్తు లేదు. కాకపోతే అద్దానికి మకిలి పట్టినట్లుగా ఈ ధర్మానికి మలినం పట్టనట్లు. దాన్ని క్షాళనం చేసి మనలకు ధర్మ ప్రజాళాన్ని కలిగించటమే మన తార్యుల విధి. ఆదర్శమైన ఆచరించేధర్మం హిందూ ధర్మం. కలియుగంలో దాని వాసి కొంత తగ్గింది. అది యిప్పుడు మాటలలోనే మిగిలి వున్నది. ఆచరణలో తరగి పోయింది. 'పత్యంవద' అని వేదాలు శాసనాన్ని స్వయంగా అమల్చేసి చూపించటానికి రాముడు గాని, పరిత్యాగుడు కాని వారి జీవిత కాలంలో పర్వకష్టులు వినియోగించి చూపించారు. అదే విధంగా ఇటీవల కాలంలో గాంధిజీ కూడా సత్యానికి అంత ప్రాధాన్యత యిచ్చారు. ప్రజలందరు స్వధర్మాన్ని ఆచరించాలి. పరధర్మాల కోసం ఎగబడ కూడదు. ప్రతి ప్రాణి పుట్టుట, గిట్టుట అనేది సహజం, కాని మనిషన్న వాడు అంతటితోటే తృప్తి పొందకూడదు. పుట్టుట, గిట్టుటకుమధ్య వున్నదే అనేదాన్ని కూడా పార్థకంచేయాలి. మనిషిగా పుట్టిన దేవుడు కూడా తనను గురించి ధైవ స్తోత్రం చేసే ఒప్పుకోకుండా మనిషిగా తన ధర్మాన్ని అనుష్ఠించి చూపించాడు. రామాయణం కంటే రాముడు చూపిన మార్గమే దుష్టుడికి దూరంగా వుండండి అనేది. శరీర పోషణ కోసం చెడ్డ ఆహారం తిన కూడదు. అన్నం తినేటప్పుడు ప్రతివారు "అహం వైశ్వా నరో భూత్వా" అనే శ్లోకాన్ని "బిభ్రాదేహ కృతాపరంబంధకరి" అనే మకుటంలో వున్న ఒక శ్లోకాన్ని విధిగా పఠించటం అవసరం. యింటి నుండి బయటకు బయలుదేరునప్పుడు "పథ మాలిగదీశార్కి" అనే శ్లోకాన్ని చదువుకోవటం మంచిది. నిద్రపోయే సమయంలో "అచ్యుతం కేశవం" అనే శ్లోకాన్ని చదువుకుంటేమంచిది. దుర్లభమైన జన్మ లభించినందుకు శాంతంగా సుఖంగా, ఆనందంగా ధర్మాచరణచేస్తూ జీవించాలి" అని స్వామి వారు పేర్కొన్నారు.

స్వామివారు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బచ్చల బాలయ్యకు, మునిసిపల్ కమిషనర్ శ్రీ మహమ్మద్ ఖాసిం సాహెబ్‌కు తులసి మాలలు ప్రసాదించి కుంకుమార్చనలతో ఆశీర్వదించారు. శ్రీ ఖాసిం సాహెబ్ వందన సమర్పణ చేశారు.

స్వామివారి లాక వందర్భంలో న్యాయవాది శ్రీగొల్లపూడి శివరాం తమ వ్యక్తిగత సమస్యలో స్వామి వారికి విడిది ఏర్పాటు చేశారు. (వి)

పుస్తకాల సరఫరాలో విద్యాశాఖ వ్యాపారధోరణి

గుంటూరు, జూన్ 20 : పాఠశాలలకు నేరుగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సరఫరా చేయడంలేక జిల్లా విద్యాశాఖ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తున్నది.జిల్లా విద్యాశాఖ వారు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తకాల డిపో నుండి టోకుగాపుస్తకాలను కొని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు.

జిల్లా విద్యాశాఖపుస్తకాల ధరపై ప్రభుత్వ పాఠ్య పుస్తకాల డిపో నుండి కొంత కమిషన్ పొందుతున్నప్పటికీ, పాఠశాలలకు ఎలాంటి కమిషన్ ఇవ్వడంలేదని ఒక పాఠశాల ప్రధానాధ్యాపకులు చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులే విద్యాశాఖాధికారులుగా నుండి పుస్తకాలను రవాణా చేసుకోవలసి రావడంతో రవాణా ఖర్చులు అదనంగా పడుతున్నాయని, అందుచేత పుస్తకాలను నిర్ణయించిన ధర మీద పది, పదిహేనుశాతం పెంచి విద్యార్థులకు అమ్మవలసి వస్తుందని అయిన వివరించారు.

గత సంవత్సరం పుస్తకాల కొనుగోలులో పాఠశాలలకు కొంత కమిషన్ ఇచ్చేవారు. అయినప్పటికీ రవాణా, తదితర ఖర్చులుఎక్కువయి పెంచి ధరలకు అమ్మవలసి వచ్చేదిది. అయితే ఈ సంవత్సరం అసలు కమిషన్ ఇవ్వక పోవడంలో మరింత కష్టనష్టాలు వస్తున్నట్లు తెలుస్తున్నది.

పాఠశాలలలోని పుస్తకాల స్టోర్సుల నిర్వహణకు ప్రభుత్వం నరఫరా చేస్తున్న పుస్తకాల వంపిణీ పెద్ద అలవెన్సుగా తయారయిందని మరో ప్రధానాధ్యాపకులు కోపంతో అన్నారు. అసలు ప్రతి పనుపు ప్రభుత్వం ద్వారానే అమ్మాలనుకోవడం అనవసరపు నష్టాలకు కారణ మవుతున్నదని,స్వేచ్ఛావిపణిలో సరసమైన ధరలకు అమ్మించలేక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి, అసమర్థతకుదిక్కు మని అయన విమర్శించారు.

ప్రభుత్వ పుస్తకాల వంపిణీలో వస్తున్న నష్టాలను ఇతర పుస్తకాలు, నోట్లు వంటివి అమ్మి పూడ్చుకోవలసి వస్తుందని ఒక పాఠశాలోని స్టోర్ నిర్వాహకుడు చెప్పారు. పాఠశాలకు గూడా తగిన కమిషన్ ఇస్తే ఈ ఇబ్బంది ఉండదని అయిన అన్నారు.

ఇలావుండగా నోటు పుస్తకాల వంపిణీ గూడా సక్రమంగా లేదని, విద్యార్థుల అవసరాల మేరకు సరఫరా జరగడం లేదని తెలుస్తున్నది. ఇంతవరకూ గుంటూరు జిల్లాలో వివిధ రకాల నోటు పుస్తకాలను 27 లక్షలు మాత్రమే ఎ. పి. యస్. టి. సి. సరఫరా చేసినట్లు తెలిసింది. ఈ పుస్తకాలన్నీ జిల్లా విద్యాశాఖకు ఏడు శాతం కమిషన్ ఇస్తున్నటా, విద్యాశాఖ పాఠశాలలకు కమిషన్ ఇవ్వడం లేదని తెలుస్తున్నది.

పాఠశాలలకు సరఫరా చేస్తున్న నోటు పుస్తకాల బండిల్స్‌లో పుస్తకాలు తక్కువ తున్నట్లు కొన్ని పాఠశాలలోని స్టోర్స్ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రతి బండిల్స్‌లోనూ 10 నుండి 20 వరకూ పుస్తకాలు తగ్గుతున్నట్లు వారుచెపు తున్నారు. నోటు పుస్తకాల ధరలుగూడా గత సంవత్సరంకన్నా పెరిగాయి. 192 పేజీల చౌండు పుస్తకం 175 పైసల నుండి 210 పైసలకు, 96 పేజీల పుస్తకం రూపాయి నుండి 120 పైసలకు, 48 పేజీలపుస్తకం 40 పైసల నుండి 50 పైసలకు పెంచారు.

నిమయినా పాఠ్య పుస్తకాలకై, నోటు పుస్తకాలకై అటు విద్యార్థులు, ఇటు అధ్యాపకులు ఈ సంవత్సరం గూడా పలు అవస్థలకు లోనుగాక తప్పేట్లు కనిపించడంలేదు. (వి)

'యువశక్తి' నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 21:

ఆంధ్రప్రదేశ్ యువశక్తి నూతన కార్యవర్గం సభలో ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ వి. మల్లికార్జున్, ఉపాధ్యక్షులు : శ్రీ జి. వి. గాంధీ శ్రీ కిషోర్ హెచ్, పారయార్, ప్రధాన కార్యదర్శి శ్రీ యం వేణుగోపాల్ సహాయ కార్యదర్శి శ్రీ రాజేశ్ శేంద్ర, కోశాధికారులు శ్రీ యస్.ఆర్. శంకర్ రావు, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యన్. వి. రావు, శ్రీ జి. నర్సింగ్‌రావు యాదవ్, కవ్వీనర్ శ్రీ పి. వి. రాజు, శ్రీ వి. ఉమాశంకర్,

కాత్రడ్ఢీన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకపు మరియు కొనుగోలు
సుల్తార్ పాట్. హైదరాబాద్. ఫోన్:42714
ఆశీస్సు GANESH & CO.
ఆబిడ్‌రోడ్. హైదరాబాద్
ఫోన్: 32861
సుల్తార్ పాట్
ఫోన్ 41587

super quality
MONITOR
VOLTAGE STABILIZER
7 yrs. Warranty
అధికారిక డీలర్:
శ్రీ వెంకటేశ్వరా కంపెనీస్
కామ్ హౌజ్ (కింద, కోటి బస్ టర్మినస్ సమీపం, హైదరాబాదు.
ఫోన్: 44635

Buy your favourite
Dyanora
Today's Top seller
AUTHORISED MAIN DEALER
HYDERABAD RADIO HOUSE.
PHONE: 222287

LAMSA
GOLDEN JUBILEE 50 YEARS
Special Tea
Chocolate Tea
NILGIRI TEA EMPORIUM
Moazamjahi Market, Hyderabad.
Estd. 1933

SAMARIAS
సమరియాస్ ఫైనాన్సెస్
గోల్డెన్ ఇన్వెస్ట్‌మెంట్ నెల
మా అన్ని బ్రాంచీలలోను

కాలపరిమితి	మామూలు వడ్డీ	కలవగం అదనపు వడ్డీ
12 మాసాలు	17%	18%
24 మాసాలు	18%	19%
36 మాసాలు	19%	20.5%
60 మాసాలు	19.5%	21.5%

ముఖ్యాంశాలు :
1. వడ్డీ ప్రతీ మాసం చెల్లించబడును.
2. చెక్కులు డ్రాఫ్టులు బ్యాంకు కమిషన్ లేకుండా కలక్టు చేయబడును.
3. అత్యధిమం డిపాజిటు రూ. 500/-లు, రూ. 100/-ల గుణకములలో
4. పై అదనపు వడ్డీరేటు 30.6.83 వరకు అమలులో వుండును.

బ్రాంచీలు : ఫోను నం:
మద్రాసు : 168, బిగ్ స్ట్రీటు, మద్రాసు-5 841671
బెంగళూరు : 12/4, డికెన్‌సన్ రోడ్డు, బెంగళూరు-42 579542
త్రివేంద్రమ్-4 • తిరువెళ్ళ-1 • రన్ని-1 • కొట్టయామ్-1
ఆల్లెపి-1 • ఎర్నాకులమ్-31 • కాలికట్-2.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :
29, లజ్ అవెన్యూ, మద్రాసు-4 75523-75524

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. ద్వాదశి బుధవారం

1983 సం. జూన్ 22 బుధవారం. శు. ద్వాదశి: వ. 10.28, నక్షత్ర: వ. 3.38, వర్జ్యం: సా. 7.53 మొదలు 9.35 వరకు

1983వ సం. జూన్ 23: గురువారం శు. త్రయోదశి: వ. 11.14. అమావాస్య: సా. 5.09, వర్జ్యం: రా 11.12 మొదలు 12.56 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్,
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. ద్వాదశి బుధవారం

శ్రీమతి గాంధీ పర్యటన లక్ష్యం

కొంతకాలంగా శ్రీమతి గాంధీ అంతర్జాతీయ స్థాయిమీద తమ పేరు పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తూనే ఉంది. ఆసియాడ్ క్రీడలు, తటస్థ దేశాల సమావేశం-ఈ రెండూ ఆమెకి ఈ విషయంలో బాగా తోడ్పడి ఉండాలి. జూన్‌లో ఆమె ఆస్ట్రియా, యుగోస్లావియా, స్కాండినేవియన్ దేశాలకి వెళ్లి వచ్చారు. వెళ్లిన ప్రతిచోటా ఆమె పాత మాటలే చెప్పారు. భూగోళం అంతటా కొత్త ఆర్థిక వ్యవస్థ ఏదయినా నెలకొనాలి; ఆయుధాల తయారీ విలువలు తగ్గాలి; ఐక్యరాజ్య సమితియొక్క పర్వ ప్రతినిధుల సభ సమావేశం ఉత్తర దక్షిణ దేశాలమధ్య సంబంధాలని పెంపొందించటానికి ఉపయోగపడగలదు; భూగోళంమీది వాతావరణాన్ని కాపాడుకోవాలి; భారతదేశంయొక్క సమయిక్యతకి అప్పాయం ఏమీలేదు; పాకిస్తాన్-చీనాలతో భారతదేశం సంబంధాలు అభివృద్ధి చెందాలి. ఇటువంటి భావాలని కాదనేవారు సాధారణంగా ఉన్నత పదవులలో ఉండరు, పశ్చిమ యోరోపు దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉంది. వీటిలో సంఘ సంక్షేమ కార్యక్రమాలుగా పిలువబడేవి చాలా పెంపొందాయి. ఈ దేశాలలో దారిద్ర్యం అన్నది ఇంచుమించు లేనట్లేనని చెప్పబడుతూ ఉంటుంది. ఇక్కడ పత్రికలలో, రేడియోమీదా, టెలివిషన్ మీదా చర్చలు, వ్యాఖ్యలు చాలా నిర్మొహమాటంగా జరుగుతాయి కాబట్టి భారతదేశంలో వామపక్షాలకి చెందినవారుగా పరిగణింపబడేవారి భావాలని కొన్నిటిని ప్రతిధ్వనించేవి అక్కడి ప్రచార సాధనాలలో కనపడుతూ, వినబడుతూ ఉంటాయి; కాని, పాశ్చాత్యదేశాలు మొత్తంమీద కలిసికట్టుగానే పనిచేస్తాయనటంలో అనత్యం లేదనిపిస్తుంది. భారతదేశంలో ఈమాత్రం ఐకమత్యం ఉందంటే, ఇక్కడ ఇంకా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పని చేస్తోందంటే దానికి చారిత్రక కారణాలనదగినవి ఉంటాయి. ఇప్పుడు అధికారంలో ఉన్నవారు వాటిని ఎక్కడనుంచో తీసుకు వచ్చి ప్రతిష్ఠించలేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినకొత్తలో విదేశాలవారు ఏమనుకుంటున్నారన్న విషయానికి ప్రచార సాధనాలలో కావలిసినంత ప్రాముఖ్యం వుండేది. ఇది క్రమంగా క్షీణించిపోవటం సహజం. భారతదేశంలో ఉన్నత పదవులలో ఉన్నవారికి ఒకప్పుడు వామపక్షాలవారుగా చెలామణి అయ్యేవారి అభిప్రాయాలంటే భయం కొంత ఉండేది. శ్రీమతి గాంధీకి ఇప్పుడు అటువంటి భయం ఏదీ ఉన్నట్లు తోచదు. ఆమెకే కాదు, దేశంలో వివిధ రాజకీయ వాదులు ఎందరో ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. వామపక్షాలుగా పిలువబడే వాటి నాయకులు మతం, ప్రాంతం, భాష ఇవే ప్రధానం అని చాటే రాజకీయ పక్షాలవారితో పొత్తు కుదుర్చుకోవ్టానికి సందేహించటం లేదు. జాతీయస్థాయిమీద శ్రీమతి ఇందిరాగాంధీకి పోటీ ఏదీ కనిపించటం లేదు. కీ. శే. టిటో, సుకర్నో, నాసర్, పండిత నెహ్రూలవలెనే ఆమె కూడా విదేశీ విధానంమీద ఎక్కువశ్రద్ధ చూపిస్తున్నారన్న అనుమానం ఎందరికో కలుగుతుంది.

వెంకటగిరి తాలూకాలో టెలిఫోను సౌకర్యాలు

వెంకటగిరి, జూన్ 21: నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకా, వెంకటగిరి పట్టణంలో 100 లైన్లు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి, నిడిగల్లు, బయంపు, బాలాయపల్లి, గ్రామాలలో 25 లైన్ల చిన్న టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు ఏర్పాటు కాబడి పని చేయుచున్నవి.

ఇవిగాక కూటు నడుగు, వెంగమాంబాపురం, కరయ్యూరు, మన్యూరు, కొనగేడు, ఉప్పరి గ్రామాలలో గ్రామ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి సర్వీసులు నడపబడు చున్నవి.

నిడిపల్లి, బయంపు, బల్లి కదుగూరు గ్రామాలలో 'రైవేట్ కంట్రోలు, పబ్లిక్ టెలిఫోన్లు' అనగా రైవేటువారు అద్దెకు తీయబడు టెలిఫోన్లు ఏర్పాటు కాబడి పని చేయుచున్నవి.

నెల్లూరు వెంకటగిరి మూడు బాలర్ల టెలిఫోను సౌకర్యము త్రవేశ పెట్టబడి వున్నది.

వెంకటగిరి తాలూకాలో మొత్తము 127 టెలిఫోన్ సర్వీసులు ఇవ్వబడివున్నవి. వెంకటగిరి టౌన్‌లో 88 సర్వీసులు, గ్రామ ప్రాంతాలలో 30 సర్వీసులు వున్నవి.

టెలిఫోను సౌకర్యము దృష్ట్యా, బంగారు పేట, నెల్లూరు గ్రామాలలోను జారీలు లక్ష్యము ప్రకారము త్రేంద్ర గ్రామీణ పబ్లిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు మంజూరు చేయుటకు తగినవి, వెంకటగిరి సెంటర్‌లో టెలిఫోన్ సర్కూల్ పోస్ట్ సర్వీసు త్రవేశ పెట్టవలెనని ప్రజలు కోరుచున్నారు.

కేంద్ర రాష్ట్రాలమధ్య సత్సంబంధాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాల తీరుతెన్నులను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం సర్కారియా కమీషన్‌ను నియమించడంలో దేవ్యాన్నంగా ఈ విషయంపై చర్చ బయలు దేరింది. మన రాజ్యాంగ పాలన ప్రారంభం నుండీ మనది ఫెడరల్ పాలనా, యూనిటరీ పాలనా అనేది విషయంపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. అయితే 1966 వరకు కేంద్ర—రాష్ట్రాలలో ఇంచుమించుగా ఒకే పార్టీ అధికారంలో యుండటంతో పెద్ద వివాదాంశంగా తయారు కాలేదు.

1967లో పలు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు రావడం, వాటిని పడగొట్టడానికి కేంద్రంలోని పెద్దలు అనేక ప్రయత్నాలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలపై ప్రశ్నలు ఉదయించాయి. శ్రీనగర్ హరియాణాలో రాష్ట్రాలలో కేవలం కీలుబొమ్మ మంత్రి వర్గాలు నెలకొనటానికి ప్రయత్నించడం జరిగింది. ఆ సమయంలో గూడా ప్రశ్న ఉదయించ లేదు.

రాష్ట్రపతి పై కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యాన్ని మొదటగా ప్రశ్నించింది తమిళనాడులోని డి. ఎం. కె. ప్రభుత్వం. ఆ తర్వాత జమ్మూ కాశ్మీర్‌లోని శిరోమణి పార్టీ అని చెప్పవచ్చు. 1980లో ఈ వివాదంపై పశ్చిమ బెంగాల్‌లోని మార్క్సిస్టు ప్రభుత్వం బాంగ్లా బంద్ నిర్వహించడంలో వివాదాంశంగా తయారయినది.

తిరిగి గత జనవరి ఎన్నికలలో ఆంధ్ర, కర్నాటకలలో కాంగ్రెసేతర మంత్రి వర్గాలు రావడంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలపై చర్చ ప్రారంభ మయింది. సర్కారియా కమీషన్ ఏర్పాటుకు దారి తీసింది.

1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా భారత దేశాన్ని ఒక ఫెడరల్ రాజ్యంగా రూపొందించాలని బ్రిటిష్ పాలకులు ఆశించారు. కానీ రాజ్యాంగ నిర్మాతలు మాత్రం సృష్టివైవిధ్య అవగాహనను కనబరచారు. భిన్నత్వంలో ఏకత్వం అనే మన సాంస్కృతిక విశిష్టతను గుర్తించి రాష్ట్రాలను ఫెడరల్ ప్రతిపత్తిని కల్గిస్తూనే జాతీయ సమైక్యతకు ప్రాధాన్యత కల్గించి కేంద్రానికి ఎక్కువ అధికారాలను దారదత్తం చేశారు.

శ్రీ నెహ్రూ కాలం వరకూ వివిధ రాష్ట్రాలలో రాజకీయాలలో ఉద్దండులయిన వారు ముఖ్యమంత్రులుగా యుండటం, ప్రజాస్వామ్య వాదినని పిలుచుకోవాలని శ్రీ నెహ్రూకు మక్కువుగా వుండటంతో కేంద్ర రాష్ట్ర అవధ్య సౌహార్దానికి అవకాశం ఏర్పడినది. శ్రీ అన్నాదురై, శ్రీ అబ్దుల్లా వంటివారు ఈ విషయంలో వివాదాలకు దిగినప్పటికీ వారి నిజాయితీ ఇతర రాష్ట్రాల ప్రజల దృష్టిలో శంకించ బడింది. అందుచేత అంతగా సమర్థన లభించ లేదు.

కానీ శ్రీమతి గాంధి హయాంలో కేంద్రాన్ని మరింత చటిష్టం చేయడం ద్వారా అన్ని విషయాలలో రాష్ట్రాలు కేంద్రంపై ఆధార పడవలసిన అవసరం ఏర్పడింది. కేంద్ర, రాష్ట్రాలకు వారధులుగా పడవ వలసిన గవర్నర్లు ప్రధాని కనుసన్నలలో మెలిగే వారు గావడంతో కొన్ని సమస్యలేర్పడ్డాయి.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో ముఖ్యంగా ఆర్థిక రాజకీయాలలో నేడు వివాదాలకు ఆస్కారం కలుగు తున్నది. బ్రిటిష్ మన రాజ్యాంగం అట్టి వివాదాల పరిష్కారానికి తగిన నిబంధనలు ఏర్పర్చింది. కానీ ఆచరణలో పాలకులలో నిజాయితీ లోపించడంతో చిక్కు ఏర్పడుతున్నది.

ఆర్థికంగా రాష్ట్రాలకు నామ మాత్రపు అధికారాలు మిగిలాయి. పన్నులలో పెద్ద శాతం కేంద్రానికి పోతున్నాయి. రాష్ట్రాల ఆదాయాలు 55 శాతం వరకూ పిబ్బంది జీతాలకు సరిపోతున్నది. ప్రపంచ బ్యాంకువంటి అంతర్జాతీయ సంస్థల నుండి రాష్ట్రాలు పొందు సహాయంలో సహితం మూడింట రెండు వంతులు కేంద్రానికి పోతున్నది. దురదృష్టం ప్రకృతి వంటి వైరిత్యాలలో లభించే కేంద్ర సహాయానికి సహితం పట్టి చెల్లింప వలసి వస్తున్నది.

అగ్గిపెట్టెలు, చెప్పులు, వంటి చిన్న చిన్న పరిశ్రమలకు సహితం కేంద్ర అనుమతి కావాలి. కేంద్ర ప్రభుత్వం ఆధనంలోని ప్రణాళికా సంఘం దయాదాక్షిణ్యాలపై రాష్ట్రాలు ఆధార పడుతున్నాయి. అందుకని కేవలం కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల నుండే గాక, స్వంత పార్టీముఖ్యమంత్రుల నుండి కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలు విమర్శలకు గురవు తున్నాయి.

ఆర్థిక విషయాలలోకేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక విషయాలు సమన్యయం సాధించడానికి మన రాజ్యాంగంలోని 280వ ప్రకరణ అనుసరించి ఆర్థిక సంఘం ఏర్పాటు గూడా, కానీ ఆచరణలో ఆసంఘం ఒక సలహా సంఘంగా మిగిలిపోయి కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం ఎక్కువ అధికారాలు చెలాయించడములో వివాదాలకు ఆస్కారము కలుగుతున్నది.

రాజ్యాంగంలోని 356వ ప్రకరణను ఉపయోగించు కొని రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను విధించడం, కొందరు గవర్నర్లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయ దూతలుగా వ్యవహరించడం కూడా లేనే సందర్భాలలో విమర్శలకు దారి తీసింది.

అయితే రాజ్యాంగంలోని 263వ ప్రకరణాన్ని అనుసరించి అంతర్ రాష్ట్ర పరిషత్‌ను ఏర్పాటు చేయవచ్చు. రాష్ట్రాల మధ్య కేంద్ర, రాష్ట్రాల మధ్య వచ్చే వివాదాల పరిష్కారానికి ఒక సమన్వయ వేదికగా వినియోగ పడగలదు. ఆవిధమైన వేదిక ఏర్పాటు నేటి పరిస్థితులలో అత్యంత ఆవశ్యకం.

ప్రణాళికా సంఘానికి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం ద్వారా కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలు కొంతవరకు అరికట్టవచ్చు అని కొందరు భావిస్తున్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల మధ్య సాధారణంగా వివాదాలకు కారణమవుతున్నది. నదీ జలాల పంపిణీ విషయంలో గూడా అఖిల భారతస్థాయిలో ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థను ఏర్పాటు చేయవచ్చు.

— ప్రవీణ్.

శ్రీ గోపాలకృష్ణయ్య వివరణ

ఆర్యా నేను అధికార భాషా కమీషన్ అధ్యక్షుడిగా ఉండగా 17-7-74 ఆంధ్రపత్రికలో ఒక వార్త వచ్చింది. గుంటూరు జిల్లాలో 4 కోట్ల రూపాయలతో 25000 కదుళ్ళతో ఒక పహకార మాలు మిల్లు స్థాపించుచున్నారని, దానినిఎక్కడ పెట్టడం అనేదినిర్ణయించటానికిన తెనపల్లిలో 18-7-74న సమావేశంజరుగుతున్నదని, హైద్రాబాద్‌లో అదిచూచినత్తెనపల్లి వచ్చిసమావేశంలో పాల్గొన్నాను. స్థానిక రైతులు, పెద్దలతోబాటు సత్తెనపల్లిలో పెట్టవలసిందిగా కోరాను. ఆ నాటి కలెక్టరు శ్రీ చంద్రయ్య గారు అంగీకరించారు. సత్తెన పల్లిలో ఉన్న 'స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీ జి. యస్.అంజనేయులుగారితో గ్రామాలు తిరిగి ఒక లక్ష విలువ గలిగిన షేర్లు సేకరించగలిగాం. 1975లో శాతవాహన ప్రత్తి ఉత్పత్తి దారుల సహకార సూలు మిల్లు పేరుతో రిజిస్టర్ చేశారు. ఇంతలో భూమి తనఖా బ్యాంకు వారు గురజాల పంచదార మిల్లుకు ఇచ్చినట్లు రైతులకు అప్పు ఇస్తామనిదానినివారువాటాలుగాచెల్లించవచ్చునని అన్నారు. సంతోషించి 8 లక్షలకు దరఖాస్తులు సేకరించాం. కానీ రిజర్వ్ బ్యాంక్ వారు చక్కెర ఫ్యాక్టరీలకు వాటాకు అప్పుఇవ్వటానికి అంగీకరిస్తాం కానీసూలుమిల్లులకుఇవ్వలేదులేదనితనఖాబ్యాంకునుమూడుసంవత్సరాలతర్వాత ఆదేశించారు.అంతటితో పని ఆగిపోయింది. ధనం బ్యాంకులో వేశాం. కానీ కొందరు నాపై ఆరోపణలు ప్రారంభించి ఎన్నికలకు వాడుకున్నానన్నారు. ప్రాజెక్టు వచ్చే అశ కన్పించక సంఘం రద్దుకుప్రభుత్వాన్ని కోరాను. అందుకు అప్పటి వరకూ ఉన్న వాటాదారుల సమావేశాలు వేశారు. 7-12-78 న జిల్లా కలెక్టరు శ్రీ రాంబాబు, చేనేత జాయింట్ డైరెక్టర్ శ్రీ యానాదయ్య గారు అదు నెలల గడువివ్వ వలసిందిగాను, ఈలోగా ప్రభుత్వం ఏ విధంగానైనా ముందుకు వస్తే సరే లేకపోతే రద్దు చేద్దాం అన్నారు. సమావేశం అంగీకరించింది19 7.79 సమాకెవరికి తెలియకుండానేమాదరఖాస్తులేకుండానే కేంద్ర ప్రభుత్వపునరావాసశాఖవారు 15లక్షల షేరుధనంకిందరాష్ట్రప్రభుత్వంద్వారా చెక్కు పంపించారు. 31-12.79 న అధికారులు వచ్చి 600 లంక కౌంది శీకులకు పని కల్పించేందుకు 90లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని. 16 లక్షలు వచ్చిందని పని ప్రారంభించగోరారు. పారిశ్రామికంగా వెనుక బడ్డ ప్రాంతం ప్రత్తి పుష్కలంగాఉత్పత్తి అవుతున్న ప్రదేశంలో ఈ నాలుగున్నర కోట్ల ప్రాజెక్టును పోగొట్టుకోరూడదని అంగీకరించాం

6.2 80 న స్థల నిర్దేశం జరిగింది స్థానిక ముస్లింలు, అనేక మంది అవరోధాలు కల్పించినా తమ భూములు బజారు ధరకు ఇవ్వటానికి అంగీకరించారు. రైతాంగం 23 లక్షల షేరు ధనం సేకరించారు. ఢిల్లీ లోని జాతీయ సహకార అభివృద్ధి సంస్థ 90 లక్షలు ప్రభుత్వం ద్వారా ఇవ్వటానికి21-2.80న అంగీకరించిమొదటి వాయిదాగా 4.75 వేలు జారీ చేశారు. 18-10-80నపునాదివేయడం జరిగింది. భారతీయపారిశ్రామికాభివృద్ధి బ్యాంకు వచ్చి540లక్షలప్రాజెక్టునివేదికతయారు చేసి ఇంత తక్కువలో ఇది సాధ్యం కాదని అయినా నిర్మాణం చూచి సంతృప్తి చెంది 21.4.82 న వగం అప్పుగా ఇవ్వటానికి అంగీకరించారు. రెండు సంవత్సరాలలో 27.10.82 న ఉత్పత్తి ప్రారంభించటం జరిగింది. 600 లంక నిరాశ్రయులకు ఉద్యోగాలు చూపవలసిఉండగా,స్థానికులుప్రాంతాల వారు ఉద్యోగాల కోసంఅభ్యర్థించారు. అధికారులు, మంత్రులు, ఎమ్. ఎల్. ఎ. ల సిఫారసులపై కొందరిని గుమస్తాలుగా 20 కి మించకుండా వేసుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టి వారు శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ నాయ కత్వాన 150 మంది తమ వారిని చేర్చుకోవలసిందిగా 16.10.82 న కోరగా మేనేజింగ్ డైరెక్టర్ సాధ్యం కాదన్నాడు. ఆనాటి నుండి కసితో పగ సాధింపుతో ఉన్నారు. ప్రారంభోత్సవం నాడు తమ వారికి ఉద్యోగా లివ్వవలెనని ముఖ్యమంత్రి రాక సందర్భంగా సల్లజండాలు చూపారు. శ్రీ యజ్ఞనారాయణ గారువచ్చినపుడునేనుస్వయంగా వారికి జరిగిన పనిని చూపించాను. పునాది వేసిన రెండు సంవత్సరాలకు ఉత్పత్తి రాకపోయినా, స్థల నిర్ణయం అయిన నాటి నుండి మూడు సంవత్సరాలకు పైగా ఉండవలసినాకు సత్తెనపల్లిలో ప్రాజెక్టు కోరికే తప్పవ్యాపారంలో శ్రద్ధ లేదని బొంబాయి ఢిల్లీ, హైద్రాబాద్, గుంటూరు, సత్తెనపల్లి, ప్రజలకు అధికారులకు, పత్రికల వారికి ఖచ్చితంగా చెపుతూ వచ్చాను

అదే విధంగా ఉత్పత్తి ముఖ్యమంత్రిచే27.10.82నప్రారంభోత్సవం జరిగినా వ్యాపార సరళిలో నడవటానికి సెంట్రలీ ఎక్స్పయిజ్ వారి అజమాయిషీ ఉండవలసినందున 1.1.83న వ్యాపార సరళి ప్రారంభమైనది. 5-2 83 కు స్థల సేకరణ జరిగి 3 సం॥ పూర్తి అవుతున్నందున నేనన్నట్లు రాజీనామా ఇవ్వదలిచాను. కానీ ఆ రోజు జిల్లా కలెక్టరుగా శ్రీ గోపాల రావు గారు మారి శ్రీ నరసింహారావు గారు చార్జి తీసుకున్నందున కొత్త కలెక్టరు గారికి చెప్పి రాజీనామా ఇవ్వవలెన ని 20-2-83 న రాజీనామా ఇచ్చాను.

ప్రాజెక్టు తప్ప వ్యాపార శ్రద్ధలేని నేను పని ప్రారంభించిన ఇరవయి అయిదు రోజులకు రాజీనామా ఇస్తే శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ గారు 15-6-83 ఆంధ్రపత్రికలో పని ప్రారంభించిన నాలుగు నెలలకు యాజమాన్యం అవకతవకలు క్రుతిమించినవనే వైస్ చైర్మన్ రాజీనామాఇచ్చారు అని ప్రకటించడం శ్రీ మల్లాదిబోటి నాయకుడికి ధర్మం కాదు. పోనీ నన్నడిగారా? పోనీ పిలిచి అడగవచ్చు కదా?

ఆంధ్రపత్రిక గుంటూరు విలేఖరి ఇంత ప్రాజెక్టు పని జరుగుతున్నప్పుడు గాని, నిర్మాణం అప్పుడుగానీ ఒక్క మాట కూడా పత్రికలో వ్రాయలేకపోయారు. పైగా ఒకప్పుడు అంటే గత ఎపెంబ్లీ ఎన్నికల సందర్భంగా 30.11.82 పత్రికలో సత్తెనపల్లి అఖిల పక్ష అభ్యర్థిగా వోట్ చేయటానికి శ్రీ వావిలాల ఒక పక్క తెలుగు దేశంతో మరొక పక్క అధికార పార్టీ మద్దతును పొందటానికి ప్రయత్నిస్తున్నట్లు రాజకీయవర్గాలలో వినవచ్చిందని బురద చల్లటానికి ప్రయత్నించారు. (శ్రీ గోపాల కృష్ణయ్య ఈవార్తని ఖండిస్తూఇచ్చిన ప్రకటన ఆంధ్రపత్రిక ప్రకటించింది సం.)

మిల్లులో 6 లక్షల మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఆరోపణలపై మిల్లు నిర్వహణ లోని అవకతవకలపై వెంటనే రాష్ట్రముఖ్యమంత్రి జోక్యంకలుగ చేసుకోవలెనని ఆంధ్రపత్రిక15.9.83నప్రకటించారు. అందరి రికమెండేషనులతో ఉద్యోగాలలో ప్రవేశించి అవకతవకలు చేసి భారతీయ జనతా పార్టీ అండన చేరి మిల్లు ఉత్పత్తికి విఘాతం కలిగించటానికి ప్రయత్నం చేస్తున్న వారి వలెనే ముగ్గురు ఉద్యోగస్తులు ఈ చివర మూడు నెలల్లో 19000 రూపాయల మేరకు తప్పుడు బిల్లులుసృష్టించి ఆ మేరకు ధనం అపహరించినట్లు మే నెలలో కనుగొనటం, అన్వేషణ జరగటం వారి నుండి ఇప్పటికి 15800 రూపాయలు రాబట్టడం జరిగింది. వారిపై తగు చర్యలు తీసుకుంటూ ఉండగా తామే ఏదో అంతా కనుక్కున్నట్లు పత్రికలలో ప్రకటన చేయటం కనీసం నిజా నిజాలు తెలుసుకోవలసిన గుంటూరు లోని పత్రికా విలేఖరి ఆ మాత్రంగానైనా సత్తెనపల్లి వెళ్ళి కనుక్కునే ఓపిక లేకపోవడం బాధాకరంగా ఉంది.

మొదటి నాలుగు నెలలలోఉత్పత్తి తర్వాత ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని మిల్లులలో మిన్నగా గణుతికెక్కనూలుకు మంచి గిరాకి వస్తుండగా భారతీయ జనతా పార్టీ ట్రేడ్ యూనియన్ ప్రారంభించి కార్మికులను లంక నిర్వాసితులను రెచ్చగొట్టి, గృహ నిర్మాణానికి అడ్డంకులు కలిగిస్తూ పోలీసులతో సంఘర్షణలు ప్రోత్సహించి, లంక నిర్వాసితులు ఈ కారణాన వెళ్ళిపోతే తమ వారిని చేర్చుకోవలెనని, అట్లాంటి వాటికి మేనేజింగ డైరెక్టరు లొంగలేదని యం. డి ని మారిస్తే తమకు అడ్డంకి పోతుందని అభాండాలతో ప్రకటనలు ప్రకటించడం లేక లేక వెనుకబడ్డ ప్రాంతంలో ప్రత్తి పండే ప్రాంతంలో అతి తక్కువ పెట్టుబడితో అవి తక్కువ కాలంలో అందంగా సమర్థవంతంగా నిర్మాణమైనదని సంతోషిస్తున్న పరిశ్రమ నాలుగు నెలలు గడిచినందుకు సహించలేక ఈ విధమైన ప్రకటన లివ్వటం దురదృష్టం. అందులో నేను మేనేజిమెంటు అవకతవకలు భరించలేక రాజీనామా ఇచ్చాననటం సత్యదూరం. ఏమాత్రంగానైనా నిష్కామంగా పని చేయటానికి ప్రోత్సహించలేరా; సహకార సూలు మిల్లులుసస్థపడటానికి ప్రైవేటు మిల్లులు లాబాలు గడించడానికి కారణాలు సమీక్షించేందుకు పరిశీలన సంఘం వేస్తే వేతనాలలో ఉన్న తేడాలు, మరి ఇతరకారణాలు గమనిస్తే సరిపోతుంది. నిజాయితి గల ఐ. ఏ. ఎస్. అధికారిచే విచారణ జరిపించాలన్నారు. దీని అధ్యక్షుడు జిల్లా కలెక్టరని గుర్తు లేదనుకుంటా. వారు ఐ. ఏ. ఎస్, కారనో, వారంత నిజాయితీ పరులు కారనో. ఎట్టి విచారణకైనా మిల్లు సిద్ధంగా ఉండవలసిందే. ఉంది కూడా. ముఖ్య మంత్రిగా శ్రీ ఎన్. టి. రామారావు గారు ఎన్నికయిన వెంటనే 25-1 83 న వారిని మిల్లుని సందర్శించవలసిందిగా స్వయంగా కోరాను. అర్థిక మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కర రావు గారు 17-2-83 న సందర్శించారు. మేనేజిమెంటు లోని అవక తవకలు సహించలేక రాజీనామా ఇచ్చాననటం వ్యాపార దృష్టి మినహా నిర్మాణకార్యక్రమంలో పాల్గొన కూడదు కాబోలు. విచారణ చేయించండి కాని కార్మికులను, లంక కాందిశీకులను రెచ్చగొట్టి మిల్లు ఉత్పత్తిని స్థంభింపజేయవలదని మనవి.

—వావిలాల గోపాలకృష్ణయ్య, సత్తెనపల్లి.

వోల్టేజి సమస్య

ఆర్యా ఆకీవీడు ప్రాంతంలోసబ్ స్టేషన్ నిర్మిస్తే వోల్టేజి పడిపోవటం తగ్గ గలదు.

జి విద్యాసాగర్ రావు, మాదవాడ, ఆకీవీడు 534235.

మరో ప్రపంచానికి శ్రీశ్రీ మహాప్రస్థానం

(గత సంచిక తరువాయి)

2

కాల్పనిక కవితావేశంలోంచి, అభ్యుదయ కవిత్వానికీ, అభ్యుదయ కవిత్వం నుంచి విప్లవ కవిత్వానికీ ప్రయాణం చేసినవారు శ్రీశ్రీ. కాల పరిణామంతో పాటు, కవితా పరిణామ దిశను ఎప్పటికప్పుడు సూచించిన ప్రయోగవాది. ప్రగతిశీలి శ్రీశ్రీ. అతను ముట్టని సాహిత్య ప్రక్రియలేదు. తూర్పు దేశాల్లో, పడమర దేశాల్లో వచ్చిన సాహిత్య ప్రయోగాలను ఆకళించుకొని తెలుగు సాహిత్య రంగంలో వాటిని సమర్థవంతంగా నిర్వహించినవాడు శ్రీశ్రీ. అది వాస్తవిక కవిత, చైతన్య స్రవంతిగ అతను రాసిన వ్యాసం, కాటేటి రాయి కులోల్లో ఆ ప్రక్రియను ప్రవేశ పెట్టిన విధం, మహాప్రపంచం నాటికలు, ఇద్దు సృష్టించి మహాప్రస్థానం సాగించినవాడు శ్రీశ్రీ. అలజడి లేకుండా, ఆందోళన పూపిరిగా, తిరుగుబాటు వేదాంతంగా,కవిత్వరచన చేసినవాడు శ్రీ శ్రీ. భిభత్సాలను,అనుభవాలలో పడబోస్తూ, జీవితాన్ని కవిత్వంలోకి తర్జుమా చేస్తూ, ఆవేశాలకి ఆకారాలు వెతుకుతూ మహాప్రస్థానంసాగించానని తనరుతూనే చెప్పుకున్నాడు శ్రీశ్రీ. లోహ విహంగాలను ఎదిరించి, మత్తభుజంగాలను కదిలించి, మనవుమృదంగాలను పలికించి, శాంతి తరంగాలను కెరలించి,సంత్రసగిరి పరిహద్దులను ముట్టి, అంతరాళ భయంకర ప్రాంతాలలో కవితా విహారం చేసి, ముళ్ళదారిగానున్న కవిత్వ పంథదయాయంలో సంచరించి, అదర్శమయం అనితం సాధ్యమూ అయిన పరలోక పంథ దాయాన్ని పుష్పించి అశేష పీడిత జనాళిక హృదయాల్లో ఆశా దీపాలు పెట్టిన ఫకత ఒక్క శ్రీశ్రీ దే. నిరవధారులై చెరసాలలో చిక్కువాళ్ళు, లోహ రాక్షస పదఘట్టనచే కొన ప్రాణంతో కదిలేవాళ్ళు, కష్టం చాలక కడుపు మంటచే తెగించి పమ్మెలు కట్టేవాళ్ళు లచేకులు, అభాగ్యులు అంతా విప్లవశంఖం వినిపిస్తారనే భవిష్యదాశా గీతాన్ని, భవిష్యత్ కవితా పంథదాయాన్నిఆలపించినవాడు శ్రీశ్రీ. అభినవ కురుక్షేత్రంలో నవయుగ భగవద్గీతా జంజము ప్రవరించి మంటలలో మాట్లాడించి రక్తంలో రాగాలాపన చేయిస్తూ నవే సాయుధ పోరాట గీతాన్ని వినిపించినవాడు శ్రీశ్రీ. తన అక్షరమే ప్రజా సాహిత్యంగా తన శ్వాసే ప్రజా శ్వాసగా, తన పంథా విప్లవ పురోగాముల పంథాగా, తన కవిత్వం తన సోదరులంతా పంచుకునే తెలుగు రక్తం జడిగా తన గీతం హృద్యంగా తన జాతికి నైవేద్యంగా 73 సంవత్సరాలు పరిశ్రమించి తా నూహించిన మరో ప్రపంచంలో విశ్రాంతి తీసుకోవడానికి మహాప్రస్థానం చేశాడు శ్రీశ్రీ.

ఈ నిరాశామయ లోకంలో
కదన శంఖం పూరిస్తున్నాను!
ఇక్కడ నిలబడి విప్లవ
ఇనాళ ఆవాహనం చేస్తున్నాను
అందుకో ఈ చావిన హస్తం
ఆవేశించు నాలో
ఇలా మాడు నీ కోపం
ఇదే నా మహా ప్రస్థానం

(అయిపోయింది)

—టి. ఎల్. కాంతారావు.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

48 వ సర్గ

సకాలస్యా విధారోఽస్తి
కృతాంతశ్చ సుదుర్జయః
యత్రరామ స్సహ భ్రాత్రా
శేతే యధివిపాతితః 19

జగదేకవీరుడు నా రాముడుఅన్నిటా తనకి తమ్ముడనిపించుకున్న లక్ష్మణునితో యుద్ధభూమిలో పడిపోయాడంటే కాలానికి అసాధ్యం లేదనిన్నీ, విధి (యముడు)(దుర్జయుడు) బలీయంలని అనుకోవాలి.

నశోచామి తథా రామం
లక్ష్మణం చ మహాబలం
నాత్మానం జనకీం వాపి యథా
శ్వశ్రూంతపస్వినీమ్ 20

పూజ్యురాలైన మా అత్తను తల్చుకుని విచారించవలసి వస్తుంది. అలా పడి ఉన్న రామలక్ష్మణుల గురించిగాని, నా కోసంగాని మా అమ్మను తల్చుకుని గాని అంత విచారం నాకు కలుగలేదు.

సాతువింతయతే నిత్యం
సమాప్త వ్రతమాగతం
కదాద్రక్ష్యామి సతాంచ
లక్ష్మణం చ సరాఘవమ్ 21

ఆమె ప్రతిక్షణం ఒకే ఆలోచనలో ఉంటుంది. అరణ్యవాస వ్రతం చెల్లించివచ్చే నాకొడుకునీ, నాకోడలినీ, నాచిన్ని లక్ష్మణుణ్ణీ ఎప్పుడు చూస్తానా అని ఎదురుచూస్తూ ఉంటుంది.

-: ఏడవకు :-

పరిదేవయమానాం తాం రాక్షసీ
త్రిజటా బ్రవీత్

అలా దుఃఖిస్తూన్న సీతను ఓదార్చుతూ ప్రక్కనున్న త్రిజట ఇలా అన్నది.

మా విషాదం కృత

ఆర్ష విద్యాలంకార శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

దేశమున విద్య వళ్ళించి పట్టభద్రులై వచ్చి, సంస్కృత భాషాభిమానులై, జాతీయ వాదులై ప్రముఖ పాత్ర వహించి— కాంగ్రెసు వాదిగా ప్రభుత్వ రంగమున మంత్రి పదవు లధిష్ఠించి, ఆధ్యాత్మిక చింతనులై గ్రంథ రచయితలై, ఆర్ష మతాభిమాను లైన దిట్టలు ప్రేమ్లిమాదలెక్కపెట్టదగి వంత మందే వుంటారు. ఆ కోవకు చెందిన మహానీయ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

శ్రీ చంద్రమౌళి 1898 నవంబరు 15 న చిత్రైతు కుటుంబములో మోపర్రులో జన్మించారు తండ్రి సుదర్శనం తల్లి నాగమాంబ. వీరిద్దరు దైవభక్తులైన ఆదర్శ దంపతులు, వారి చరిత్ర 'ధన్యజీవనము' గ్రంథ రూపము దాల్చినది. తల్లి తండ్రుల వారసత్వమే శ్రీ చంద్రమౌళిలో ప్రవేశించి సంస్కృత భాషాధ్యయనపరునిగా, ఆర్షసంప్రదాయాభిమానిగా, దైవభక్తునిగా తీర్చి దిద్దినది.

శ్రీ చంద్రమౌళి ఉన్నత విద్య ముగించుకొని, స్కాట్లండ్ వెళ్ళి ఎడిన్బర్గ్ విశ్వవిద్యాలయ పట్టభద్రులై (1924) స్వదేశానికి వచ్చి వాటికి గాంధీజీ జాతీయ ఉద్యమ ప్రభావ గాలుల్లో పీల్చుకున్నవి. గవర్నమెంటు ఉద్యోగానికి పిలిచినా మంచి ఉద్యోగమే చేయ చేయి. ఉజ్జ్వల భవిష్యత్తుగల శ్రీ చంద్రమౌళిని జాతీయోద్యమం ఆకర్షించినది. 1926 న కాంగ్రెసులో చేరి ప్రముఖులైనారు. ప్రధానంగా నిర్మాణ కార్యక్రమ దక్షులైన శ్రీ గొట్టిపాటి వీరాస్వామిశాస్త్రిగారి అనుయాయులు కావడంతో వారి ప్రభావ వీచికలు వీరిపై లడి సేవా నిరతులైనారు

జైళ్ళ యాత్రలు

1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనుటతో ప్రారంభమైన శ్రీ చంద్రమౌళి 1932, 1940 ఉద్యమాలలో పాల్గొని శిక్షలనుభవించారు. 1942 సమరంలో డెటినియ్యాగాలంధింపబడ్డారు. దాదాపు ఐదేండ్లు 8 జైళ్లలో శిక్షలనుభవించారు. అచ్చోట గీర్వాణభాషను నేర్చి చేసుకున్నారు. అనారోగ్యమునకు గురియై విడుదలకొన్నారు

1937 నిడవ 1946 లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనసభ్యులైనారు, గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులై పనిచేసారు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులుగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వున్నారు 1947—52 మద్రాసు ప్రభుత్వంలో స్థానిక పరిపాలనమంత్రిగా— తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ గోపాల రెడ్డి మంత్రిమండలిలో రెవిన్యూ దేవాదాయ శాఖ మంత్రిగా, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో సహకార, దేవాదాయశాఖల మంత్రిగా 1956 వరకు వున్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్టు బోర్డు అధ్యక్షులై, ఆర్ష ధర్మ సంస్కృతుల యభివృద్ధికై ఎంతో కృషి చేశారు. ఆర్ష సంస్కృతి పరుసు నేర్పాటు చేశారు. వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కార్యవర్గ సభ్యులై వేదము— సంగీతము— సంస్కృతం వంటి వాటికి డిగ్రీ కోర్సులు ప్రవేశ పెట్టించారు.

భద్రాచల దేవాలయ పునరుద్ధరణ దేవాదాయ శాఖ మంత్రిగా వుండగానే భద్రాద్రి రామాలయ ఉద్ధరణ సంఘాధ్యక్షులుగా లక్షల ధనము వసూలు చేసి ఆలయాభివృద్ధికి కృషి చేసి రూపు రేఖలు దిద్దారు. వారి ఆధ్యాత్మిక దైవచింతనంకేది పైలురాయి. శ్రీ చంద్రమౌళి వేద మతాభిమానాలు. ఆర్షధర్మ రక్షణతత్పరులు. ఆగమ శాస్త్రముల పట్ల సంస్కృతుల పట్ల విదేయులు. కనుకనే శ్రీ రామాలయ గర్భాలయ నిర్మాణ సందర్భములో శాస్త్ర సంబంధంగా వచ్చిన వివాదంలో భద్రాద్రి ఆలయ ఉద్ధరణ కమిటీ అధ్యక్ష పదవిని, టి. టి. బోర్డు అధ్యక్ష పదవికి, తుదకు శాసన సభ్యత్వమునకు కూడా రాజీనామా యిచ్చి తప్పుకున్నారు. కాంగ్రెసు వ్యవహారాలు నచ్చక ఇచ్ఛవరటునచేసి సభ్యత్వం వదులుకుని రాజకీయములకు దూరమయినారు.

శ్రీ చంద్రమౌళికి శ్రీమద్రామాయణ అభిమాన కావ్యం. గీర్వాణ భాషను జీర్ణించుకున్న శ్రీ చంద్రమౌళి రామాయణ సాగరమును మథించి వారు రచించిన రామాయణ సుధాలహరి పండితుల ప్రశంసలందుకున్నది. 1950లో వారు రచించిన భారతీయ ప్రతిభకు పి. వి. రాజమన్నార్ తొలి పలుకు వ్రాసి ప్రశంసించారు. ఆ గ్రంథం అయిదు ముద్రణలు పొందినదంటే దాని విశిష్టత విదితం. ఇటీవల వారు రచించిన "ఉజ్జ్వల తరంగిణి" "భాగవత సుధ" "వివేకానందస్వామి", గ్రంథములు ఆర్షమత సంస్కృతులకు సంబంధించిన ఆధ్యాత్మిక గ్రంథములే. ప్రక్క వ్యాసమున రచించారు.

సమాసమాన జీవితమును పూర్తిచేసుకొని 85 నడుస్తున్నది. వైరాగ్య చింతనతో వానప్రస్థాశ్రమము గడుపుచూ గుంటూరులో — మోపర్రులో దైవచింతనతో, శ్రవణముతో రచనలతో సత్కాలక్షేపం చేస్తున్న పెద్దలు పరికాల మిత్రులు శ్రీ చంద్రమౌళిగారు ధన్యజీవి. ఇటీవలనే వారి సతీమణి స్వర్గస్థురాలైనది. కుమార్తె గోపాలస్వామి, కోడలు ఉన్నారు.

— మల్లెల శ్రీరామమూర్తి



చాలా పెద్ద సొర చేప పడ్డది

అంతకు ముందెన్నడూ పట్టి ఉండనంతటి పెద్ద సొరచేపను ఆ నౌక పట్టింది. కేరళతీరంలో సొరచేపలు లభించే కొత్త ప్రదేశాన్ని "అళికోడ్" వద్ద "మత్స్య సుగంధి" నౌక ఇటీవల కనిపెట్టింది.

ఈ సొర చేప పొడవు 302 సెంటీమీటర్లు, బరువు 235 కిలోగ్రాములు. మూడు వారాల సముద్ర అన్వేషణలో 100 చేపలను పట్టడం మామూలు విషయం కాగా మత్స్య సుగంధి యిటీవల జరిపిన అన్వేషణలో సొరచేపలు వంటి 432 పెద్ద చేపలను పట్టింది. వాటి బరువు 16 టన్నులు.

"మత్స్యసుగంధి" భారతప్రభుత్వానికి చెందిన అన్వేషణలు జరిపే తొలి నౌక. 80×12 600 మీటర్ల లోతున 10,000 కాకేర్లను ఆ నౌక వినియోగించింది 250 గంటల సముద్ర యానంలో.

పశ్చిమ దేశాలలో షార్క్ షిప్ సూప్ ప్రత్యేక వంటకం. 30 కిలోగ్రాముల బరువున్న సొరచేప ఒక కిలోగ్రాము పొలును ఇస్తుంది. దాని ఖరీదు రు. 460 వుంటుంది. పోతే సొర చేప మాంసానికి కూడా దేశంలోనూ, ఎగుమతి వివణిలోనూ మంచి గిరాకీ ఉన్నది. షార్క్ లివర్ అయిల్ చాలా విలువయినది.

కాబట్టి కొత్తగా కనిపెట్టిన సొర చేపల పనరులను సక్రమంగా వినియోగించుకుంటే విదేశీ మారక ద్రవ్యం అధికంగా సంపాదించవచ్చు. ★

గిరిజన సంక్షేమం ఉత్పత్తి మాటేనా

అశ్వారావుపేట గిరిజన సంక్షేమం కోసం రకరకాలపథకాలు అమలు చేస్తున్నాం. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాం అంటారు ప్రభుత్వం వారు. కాని చాలా మంది గిరిజనుల జీవితాలు ఇంకా దిగజారి మరింత ఆధ్వాన్న స్థితిలోకి వెళ్ళి పోయాయి. "ఎరుకల" పని వాస్తవంగా అలాగే జరిగింది. బుట్టలు, చాపలు అల్లి గ్రామాలలో తిరుగుతూ వాటిని అమ్ముకోవటం ఎరుకల ప్రధాన వృత్తి. కాని ఆ వస్తువులకు ఈ నాడు గిరాకీ పడి పోయింది. దాంతో వారు ఉదర నిమిత్తం బహుకృత వేషం అని ఏ పని దొరికితే ఆ పని చేస్తూ పొట్ట పోసుకోవాలని తాపత్రయ పడుతున్నారు.

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట తాలూకాలోని నారాయణపురం, అశుపాక గ్రామాలకు చెందిన కొంత మంది ఎరుకలు ఆడవుల వెంట తిరిగి తేనెను సేకరించి దానిని అమ్ముతూ పొట్ట పోసుకుంటున్నారు. ఆ విధంగా తేనె అమ్ముతూ అశ్వారావుపేట వచ్చిన వీరిని ఆంధ్ర పత్రిక విలేకరి కలసి ప్రశ్నించినపుడు అనేక ఆసక్తికరమైన విషయాలు బయట పడ్డాయి.

ఉన్న వూరిలో పొట్ట గడవక యిలా దేశాల వెంబడి తిరుగుతున్నాం దొరా. పూర్వం ఈతాకు బుట్టలు, చాపలు అమ్మి వాటిని గడిదలపై వేసి పూళ్ళు తిరిగి అమ్మి పొట్ట పోసుకునే వాళ్ళం. ఈ రోజుల్లో ఆ చాపలు, బుట్టలూ ఎవరు కొంటారు? ప్లాస్టిక్ బుట్టలు వచ్చి మా కడుపు కొట్టాయి అన్నాడు ఎరుకల పెద్ద లింగన్న. ఆ కారణంగా వీరు ప్రాణాలు తెగించి అరణ్యాల వెంటా, ఆగాధాల వెంటా పడ్డారు. ఆడవులలో తేనె పట్టనను పట్టి తేనె సేకరించి గ్రామాలలోను, పట్టణాలలోను అమ్ముతుంటున్నారు. అయినా గిట్టుబాటు కాకపోవటం లేదు బాబూ. ఇంత కష్టపడితే ప్రాణాలు పైతం తెగించి తేనె పట్టు కొచ్చినా దానం వమ్మటం లేదు. కల్తీదంటున్నారు. కొంతమంది బెల్లం పాకమంటూ, కుక్కలను పిలిచి వాటికి పోస్తే విషం తెలుతుందని అద మాయిమ్మన్నారు. కొంతమంది తల్తీ చేసే మాట నిజమే. అయినా ఆ పాపం అందరికీ అంటగట్టి మేం ఎంత మంచి తేనె పట్టుతెచ్చినా కొనటానికి జంకుతున్నారు. ఒక వేళ కొన్నా మరీ తక్కువ ధరకు అడుగుతూ వుంటారు. ఈ కారణాలన్నిటివల్ల ఈ పని కూడా మా పొట్ట నింప లేక పోతోంది అని వాపోయాడు ఆ అభాగ్యుడు. తేనే తీయటానికి వెళ్ళేటప్పుడు కొండ కొమ్మల్లో పాకటానికి వీలు తాళ్ళను ఉపయోగిస్తారు. ఇది చాలా సాహసంతో కూడిన కార్యం.

అయినా వీరు ప్రాణాలకు తెగించి అందుకు సిద్ధపడతారు. తాళ్ళను నడుముకు కట్టుకొని కొండల పైకి ఎగబాకుతారు. లోయలలోకి దిగుతూ వుంటారు. ఏ చిన్న పొరపాటు జరిగినా తాడు తెగినా, చేయి జారినా ప్రాణాలపై ఆశ వదులుకోవల్సిందే. ఆడవులలో విష పురుగులతో పాటు పెద్ద తేనెటీగల బెద కూడా అధికంగా వుంటుందట. వాటన్నిటిని తప్పించుకొని, ప్రాణాలకు తెగించి తేనె పట్టుకొచ్చినా, దానికిగిట్టింపు ధర రావటం లేదు" అని వివరించారు. వారికి వర్షాకాలంలోను, శీతా కాలంలోను తేనె ఎక్కువగా దొరుకుతుంది. కాని ఈ రోజుల్లో నే తేనె ఎక్కువగా కొనరట. అయినా ఏం చేస్తాం? అయిన కాడికి అమ్ముకొని అర్దాకలి తీర్చుకుంటాం అంది తేనె సీసా చేతిలో పుచ్చుకొని చంకలో పిల్లవాన్ని ఎత్తుకున్న వోయువతి. అశ్వారావుపేట, సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో తేనెకు కాస్త ధర పలుకుతుంటిట. భద్రాచలం, పాల్వంచ వంటి చోట్ల మరీ తక్కువకు అడుగుతారు. అదీ కాక అక్కడ పోటీ ఎక్కువ. అందుకే ఇలా ధర ఎక్కువన్న ప్రాంతం వైపు వస్తుంటాం అంది ఆమె ఏడుస్తున్న పిల్లవాణ్ణి సముదాయిస్తూ. ఒక్క తేనె అమ్ముతేనే పింపొట్టు గడుస్తుందయ్యా అంది చిక్కమ్మ అనే మరో యువతి. క్రిందట ఈ వెంట్రుకలు సేకరించి వాటితో రకరకాల జడ కుచ్చులు కట్టి అశ్వారావుపేట, దమ్మపేట, నారాయణపురం, కొత్తగూడెం, జంగారెడ్డి గూడెంలో పెద్ద ఎత్తున జరిగే సంతలలో అమ్ముతూ వుంటారట. మగవాళ్ళు తేనె, జడ కుచ్చుల్లు అమ్ముతుంటే ఆడవారు సోది తట్టా, తంబూరా వుచ్చుకుని బయలు దేరుతూ వుంటారు. అవును బాబూ మేం సోది కూడా చెపుతూ వుంటాం. ఎన్ని పాట్లు పడితే నేం మాకు పిరోజా రెండు పేళ్లూ పోట్లకి పొవుకదా— అంటూ ఎరుకలందరి తరపున గట్టిగా నిట్టూర్చింది శ్రీమతి చిక్కమ్మ.

— పి. మధుసూధనరావు

పల్లెసీమ

రూ. 15 లు బహుమతి

"మా ఊరి సమస్య" లో ఒక ఊరికి సంబంధించిన ఏదో ఒక సమస్యని గురించి చాలా టూకీగా వెయ్యటానికి మాత్రం వీలయ్యేది.

కొత్త శీర్షిక "పల్లెసీమ"లో అంతకన్నా కాంతం వివరంగా గ్రామాల సమస్యలని గురించి చదువరులు రాసి పంపితే వెయ్యటానికి అవకాశం ఉంటుంది!

"పల్లెసీమ" శీర్షికకి రాసి పంపేవారు గమనించవలసిన విషయాలు:

(1) ఈ శీర్షికకి పంపే రచనలు 350 అక్షరాలు మించి ఉండరాదు.

(2) తెలుగువారి గ్రామాల పరిస్థితి ఎలాగ ఉందో టూకీగా చెప్పే రచనలనే "పల్లెసీమ"లో వెయ్యాలనుకుంటున్నాము.

(3) ఈ శీర్షికకి రాసేవారు తమ ఊరిని గురించి గాని, తమ ప్రాంతంలోని గ్రామాల పరిస్థితిని గురించి గాని, మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలని గురించి గాని రాయవచ్చు నన్నమాట.

(4) నగరవాసుల జీవనానికీ, గ్రామవాసుల జీవనానికీ మధ్య కల వ్యత్యాసాలుకూడా "పల్లెసీమ" రచనల వస్తువుకావచ్చు.

(5) రచనలు కాగితానికి ఒక పైపున మాత్రమేరాసిఉండాలి.

(6) "పల్లెసీమ"కి పంపే ప్రతి రచనతోనూ ఈ కింది కూపన్‌ని జతపరచాలి.

(7) ఆంధ్రపత్రికలో వచ్చిన ప్రతి "పల్లెసీమ" రచనకీ రు. 15-00 బహుమతి ఇస్తాము.

(8) ప్రచురింపబడని రచనలు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు. ఈ విషయములో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలూ జరుపబడవు.

(9) కవరుమీద "పల్లెసీమ" అని స్పష్టంగా రాయాలి.

(10) రచనలు ఈ కింది చిరునామాలలో దేనిలో ఒకదానికి పంపాలి. (వ్యక్తుల పేరు పంపరాదు!)

పంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
గాంధీనగర్,
విజయవాడ-520003.

లేదా

పంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
బషీర్ బాగ్,
హైదరాబాదు-500029

పాఠకులు ఎప్పటిలాగే ఈ శీర్షికలో పాలుగొని దానిని విజయవంతం చెయ్యగలరని ఆశిస్తున్నాము!

పేరు.....
చిరునామా.....
.....
.....
ఊరు.....
.....
తాలూకా..... జిల్లా..... పిన్.....

ఉద్యోగాలు రాని కండక్టర్లు

తెనాలి, జూన్ 21 ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రోడ్ రవాణా సంస్థలో 1979—80 సం. సంవత్సరాలు 28 మంది కండక్టర్ ఉద్యోగాలకు ఎంపిక జరిగిప్పటికి ఉద్యోగాలు రాని స్థితిలో ఉన్నట్టు గుంటూరుజిల్లాయువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పగడాల బాబ్జీ ఒక ప్రకటనలో తెలిపారు.

9179—80 సం.లో 100 మందిని కండక్టర్ ఉద్యోగానికి ఎంపిక చేసి, ఏవో కారణాలపై 72 మందిని మాత్రమే ఉద్యోగాలకు తీసుకొన్నట్లు, మిగిలిన 28మంది అలాగే ఉండగా, మరల 79సం.లో మరో 50మందిని ఎంపిక చేసారు.

పైన పేర్కొన్న 28 మంది ఆ 50 మందిలో లేరు. అలాగే 1983 లో కూడ ఒకజట్టుకు కండక్టరు ఉద్యోగాలు ఇచ్చినారు అందులోను ఆ 28 మందికి అవకాశం ఇవ్వలేదు.

దీనికి కారణాలు, బాధ్యులు ఆలోచిస్తే ఎవ్వరికైనా తెలియగల నిజం. వారు అటు ఉద్యోగంరాక, ఇటు వేరేపనిచేయలేక త్రిశంకు స్వర్గంలాంటి జీవితం గడుపుతున్నారు.

దీని విషయమై శ్రీ పగడాల బాబ్జీ రవాణా మంత్రితో మొరోరాండం సమర్పించగా, తప్పక పరిశీలించి వారికి న్యాయం చేయగలనని మాట లిచ్చినట్లు చెప్పారు. (శ)

దానంతట అదే పడితేనే రైలుగేటు

ప్రస్తుతం మనదేశంలో కాపలా లేని రైల్వే లెవెల్ క్రాసింగ్‌లు 30 వేలకు పైగా ఉన్నవి. వీటన్నింటికి గేట్‌మన్‌లను నియమించాలన్నా, బ్రిడ్జిలను నిర్మించాలన్నా భారీవ్యయంతో కూడిన పని. కాపలాలేని రైల్వేగేట్ల వద్ద తరచుగా అనేక ప్రమాదాలు సంభవించి ధన, ప్రాణ నష్టాలు జరగడాన్ని చూస్తున్నాము.

ఈ ప్రమాదాలకు పరిష్కారంగా రైలు గేటు వద్దకు వచ్చేముందే నిర్ణయించిన సమయానికి ఆటోమేటిగ్గా పడే గేటును గుంటూరులో ఒక ప్రయివేటు సంస్థలో ఎలక్ట్రిషియన్‌గా పని చేయుచున్న శ్రీ డి. వి. లక్ష్మీనారాయణ కనిపెట్టారు. ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద ఆటోమేటిక్ గేటు స్విచ్ అమర్చడానికి కేవలం రెండు వేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

భూమిని ఋణ విద్యుత్‌గా ఉపయోగించి అతి తక్కువ ఓల్టేజీని విద్యుదయస్కాంతానికి సరఫరా చేసి అయస్కాంత ఆకర్షణ, వికర్షణలచే ఆటోమేటిక్‌గా గేటును పనిచేయించవచ్చునని శ్రీలక్ష్మీనారాయణ తెలిపారు. ఈ పద్ధతిలో రైలు పట్టాలనే విద్యుత్ వాహకాలుగా వినియోగింపవచ్చును. ఏదయినా ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రయోగాత్మకంగా అమర్చి ప్రదర్శింపగలమని అందుకు అనుమతి ఇవ్వమని రైల్వేబోర్డు చైర్మన్‌కు శ్రీ లక్ష్మీనారాయణ సంవత్సరం క్రితము ఉత్తరం వ్రాశారు అయినప్పటికి ఎప్పటికప్పుడు వివిధ స్థాయిలలో పరిశీలిస్తున్నాం అని తప్ప సరయిన సమాధానం లభింపలేదు. ఉత్సాహంతో నూతన పరికరాలు కనుగొనాలనే పట్టుదలతో కృషి చేస్తున్న తన వంటి యువకున్ని ప్రభుత్వం ప్రోత్సాహింపవలసినదిపోయి, నిర్లిప్తతతో వ్యవహరిస్తుందని ఆయన బాధపడుతున్నారు.

ఆటోమేటిక్ రైలుగేటును రూపొందించిన శ్రీ లక్ష్మీనారాయణ మూడు ఫీజుల విద్యుత్ సౌకర్యం గలవారి కొరకై ఆటోమేటిక్ చేంజి ఓవర్ స్విచ్‌ను గూడా రూపొందించారు. ఈ స్విచ్ వలన మూడుఫీజులుగల ఇళ్ళు, వ్యాపారసంస్థలు, సినిమాహాల్స్ ఏదైనా ఒక ఫీజు పోతే మిగిలిన రెండు ఫీజులలో ఏదో ఒక ఫీజునుండి విద్యుచ్ఛక్తిని ఆటోమేటిక్‌గా పొందవచ్చు.

అంతేగాక వైరింగ్‌లో లోపం ఉంటే ఈ స్విచ్ తెలియపరుస్తుంది. జనరేటర్ గానీ, ఎమర్జెన్సీ లైటుగానీ ఉంటే ఏదో ఒక ఫీజ్ గానీ పోయినప్పటికీ ఆటోమేటిక్‌గా స్టార్టు అవుతాయి. సాధారణంగా ఒక సెక్షన్ కోల్ మీద కరెంటు పోతే ఫ్యూజ్ కాలి ఆఫీసు సిబ్బంది వచ్చి సరిచేసే వరకూ ఇంట్లో కరెంటు ఉండదు. కానీ ఈ స్విచ వల్లన ప్రత్యామ్నాయ సరఫరా జరిగే వరకు కరెంటు సరఫరా కొనసాగుతుంది.

ఈ స్విచ్ వల్లన ఫ్యూజ్‌కాల్ ఆఫీసులో కూడా ఫ్యూజ్ అఫ్‌కాల్ కొరకై పడ్తిది తగ్గుతుంది. స్విచ్ పని చేసే తీరును విద్యుత్‌శాఖ అధికారులు పరిశీలించి, సంతృప్తినీ వ్యక్తపరుస్తూ సర్టిఫికెటు గూడా ఇచ్చారు. గుంటూరు పట్టణంలో కొన్ని గృహాల్లో ఈ స్విచ్‌ను అమర్చితే బాగానే పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ స్విచ్ పనిచేసే విధానాన్ని ప్రదర్శింపమని కోరుతూ కర్ణాటక విద్యుత్ బోర్డు చీఫ్ ఇంజినీరు నుండి ఒక లేఖ గూడా శ్రీ లక్ష్మీనారాయణకు వచ్చింది.

భూమ్యాకర్షణ శక్తిని ఋణ విద్యుత్‌లో శూన్యంచేసే సిద్ధాంతంపై ఈ స్విచ్‌ను రూపొందించారు. అయిస్కాంతక్షేత్ర గరిమ నాభి స్థానం వద్ద అయిస్కాంతక్షేత్ర బలతీవ్రతలో మార్పులు తెప్పించడం ద్వారా ఈ స్విచ్ పనిచేస్తుంది.

స్విచ్‌లు అందరికీ అందుబాటులో యుండే విధంగా మోడల్‌ను బట్టి రూ. 350 నుండి 600లోపు ప్రజలకు అందింపవచ్చు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తే ఇంకా తక్కువ ధరకి గూడా సరఫరాచేయవచ్చు. ఈస్విచ్‌ల కొరకై పెద్ద, పెద్ద కంపెనీల నుండి ఆర్డర్లు వచ్చినను ఆర్థిక ఇబ్బందుల వల్లన వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయలేక పోతున్నానని శ్రీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రభుత్వమే ఇటువంటి స్విచ్‌లను తయారు చేసి మార్కెటు

(మిగతా 8 వ కాలంలో)



ఆటోమేటిక్ రైలుగేటు

నిర్మాతగా మారిన విలన్

చాలా రోజుల కిందట గీత అనే స్యూడేవ్ చిత్రం వచ్చింది. ఆ చిత్రంలో ప్రసాద్ అనే కొత్త హీరో పరిచయం చేయబడ్డాడు. సినిమా చూసిన వారంతా హీరో బావున్నాడనే అన్నారు- అతనిపేరే గీతాప్రసాద్. ఆ చిత్రం తర్వాత- హీరో ఛాన్సులు గొద్దిగా వచ్చాయి. మిగతా పాత్రలకు

పిలుపులు చాలావచ్చాయి. కానీ వచ్చిన వేషమల్లా వేస్తే.... హీరో ఛాన్సులు పోతాయని కొందరు వెనక్కిలాగేడు.. నిజమే అనుకొన్న హీరో ప్రసాద్.... కొన్ని దెబ్బ తిన్నాడు. విలన్ వేషాలు వొప్పుకొన్నాడు. విలన్‌గా మంచిపేరు తెచ్చుకున్నాడు- నిన్న మొన్నటి అడవి సింహాలు చిత్రం వరకూ విలన్‌గా నటిస్తున్నాడు.... కానీ— తాను సినిమా రంగంలో ప్రవేశించింది.... నిర్మాతగా నిలబడాలని! కానీ హీరో అయాడు.

ఇప్పుడు నిర్మాతగా మారేడు. మిత్రుల సహకారంతో, తోటి నటీనటుల తోడ్పాటుతో 'మా ఇంటి ప్రేమాయణం' అనే హాస్య చిత్రం తీశాడు. నవలలు.... పత్రికలు అంటే కొంత అభిరుచి గలవాడు.... ప్రసాద్ బాబు. అందువల్లనే తన తొలి చిత్రానికి.... రచయిత యర్రంశెట్టి శాయి రాసిన 'ప్రేమకు ఫుల్‌స్టాపు వుందా?' అనే నవలను తీసుకున్నారు.

అంతులేనికథ, పుట్టింటి గౌరవం, ఒకే రక్తం, మనపూరిపాండవులు, రక్తబంధం లాంటి మంచి చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకొన్న ప్రసాద్ బాబు.. నటునిగా విరమించడం లేదు- తన అభిరుచికి తగిన చిత్రాలను అప్పుడప్పుడు నిర్మించాలనే ఆశయంతో నిర్మాతగా మారేడు- 'మీరు విలన్ అంటున్నారు. కానీ... నేను ఎటువంటి పాత్రలయినా ధరించాలని నిర్ణయించుకున్నాను.. మా ఇంటి ప్రేమాయణం విజయవంతం అయితే.. నిర్మాతగా నిలబడి.., నటునిగా నటిస్తూ.. ప్రజాదరణ పొందాలని నా కోరిక...' అన్నాడు ఆయన.

— సుధ.

"అక్రమంగా నడుస్తున్న ప్రయివేటు బస్సులు"

గుంటూరు, జూన్ 21: ఆలిండియా టూరిస్టు బస్ వర్కర్ల సమాఖ్య గుంటూరు నుండి హైదరాబాద్‌కు లగ్జరీ కోచ్ బస్‌లను ప్రయివేటు బస్ యజమానులు నడుపుతున్నారని ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ గుంటూరు శాఖ కార్యదర్శి శ్రీ కె. దేవయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇటువంటి రెండు బస్సులను గత గురువారం నాడు ఆసిస్టెంట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ కృష్ణారెడ్డి పట్టుకొని కేసు నమోదు చేయడంపట్ల ఆయనకు వారు వ్యక్తం చేశారు.

ఈ విధంగా బస్సులను నడపడం వారి కిచ్చిన పర్మిట్ల నిబంధనలకు వ్యతిరేకమని, వారు కట్టే పన్ను తక్కువయినందున రాష్ట్ర ప్రభుత్వం, ఆర్. టి. సి. గూడా నష్టపోవుతున్నదని శ్రీ దేవయ్య తెలిపారు.

కొద్దికాలం క్రితం ప్రయివేటు బస్సులలో అక్రమంగా ప్రయాణీకులను చేరవేయడాన్ని, ఆర్.టి.సి. రూట్లలో ప్రయివేటు బస్‌ల రూటు పరిధిని 8 కి. మీ. నుండి 24 కి. మీ. కు పెంచడాన్ని నిరసిస్తూ తమ ఉద్యోగులు రవాణాశాఖ అధికారుల ఎదుట ప్రదర్శన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

గుంటూరు, విజయవాడ పెద్ద వాణిజ్య కేంద్రాలయినందున ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను విస్తరించాలని, ఆర్. టి. సి. బస్‌ల సంఖ్యను పెంచి ప్రయివేటు బస్ యజమానులు అక్రమంగా బస్‌లను నడుపకుండా నిరోధించాలని శ్రీ దేవయ్య కోరారు. ఈ విధంగా అక్రమంగా ప్రయివేటు బస్సులను నడుపుతుంటే ప్రజలు, రవాణా సంస్థ ఉద్యోగులు, రవాణాశాఖ అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయనవిజ్ఞప్తి చేశారు. (వి)

(6 వ కాలం తరువాయి)

చేయదలిస్తే సహకారం అందించగలనని ఆయన తెలిపారు.

ప్రభుత్వ సహకారం ఉంటే ఈ స్విచ్‌ను ఇంకా అధునాతనంగా అభివృద్ధి చేయవచ్చు. దీనివల్ల వ్యాపార సంస్థలు, సినిమా హాల్సు, ఇండ్లకు మాత్రమే గాక విద్యుత్ శాఖకు గూడా ప్రయోజనకారిగా ఉంటుంది. అయితే యువకులలోని ఇటువంటి సృజనాత్మక ప్రతిభను ఆదరించి ప్రోత్సాహింపే చిత్తశుద్ధి గత పాలకులలో కానరాక వెనుకబడిందారు.

— చలసాని నరేంద్ర.

శ్రీ కృష్ణాశ్రమము

హరిజన పారిశ్రామిక పాఠశాల

గుంటూరు — 522 006

హరిజన, గిరిజన, తదితర దళిత వర్గములకు చెందిన బాలురకు వడ్రంగము, సిమెంటు, ఇనుప పోతపనులు, టర్నింగు, మోల్డింగు, వెల్డింగు శాఖలలో ఉచిత పారిశ్రామిక విద్య నేర్పబడును. భోజనము, వసతి ఉచితము. వయస్సు 14 సం. నుండి 17 సం. వరకు కలిగియుండి, కనీసము '5'వ తరగతి ప్యాసై యుండవలెను. దరఖాస్తులు 30-6-1983 లోపుగా పంపగోరుతున్నాము.

బి. సుందరరావు
మేనేజరు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారంనాడు పారిశ్రామిక నిలయ నిర్మాణ పోటీలో బహుమతులను అందజేస్తున్న దృశ్యం. కార్మిక మంత్రి శ్రీ ఎం. రామచంద్రరావును కూడా చిత్రంలో చూడవచ్చు.

ఇక జిల్లాలలో అన్నీ పరిశ్రమలే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21:

స్థానిక వనరులు ఆధారంగా ప్రతి జిల్లాను పారిశ్రామికమయం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

లాస్ ప్రివెన్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కాస్టిక్ ఫ్యాక్టరీలు, టాయిలర్లు శాఖ, జాతీయ భద్రతామండలి రాష్ట్రశాఖల ఆధ్వర్యంలో ఉత్తమ పారిశ్రామిక విలయ నిర్వహణకు మంగళవారం ఉదయం రవీంద్రభారతిలో అయన బహుమతి ప్రదానం చేశారు.

"నాకు ఆశ మామూలుగానే ఎక్కువ. ముఖ్యమంత్రి అయాక అంతులేకుండా మరీ ఎక్కువయింది. వనరులు అన్నీ వాడి, ప్రతి జిల్లాను పారిశ్రామికం చేయాలనేది నా ఆశ. దీని కోసం సంపన్నులను కలవాలనుకొని, పరిశ్రమలు పెట్టవలసిందిగా వారిని నేను అహ్వానిస్తున్నాను పరిశ్రమలు పెట్టేవారికి అన్ని వసతులు సమకూరుస్తాం" అని ఆయన చెప్పారు

ఎంతో పెట్టుబడి పెట్టిన అనేక పరిశ్రమలు నష్టాలతో కుంటుపడడం బాధాకరం. విజ్ఞానమైనవారితో సంపన్నులు పొత్తుకలిసి పరిశ్రమలను స్థాపిస్తే ఈ దుస్థితి దాపురించదు. బంగారానికి సువాసన వచ్చినట్లు వారి పెట్టుబడికి సార్థకత ఏర్పడుతుంది" అని అయన అన్నారు.

దేశంలో వలసినంత సాంకేతిక పరిజ్ఞానం వనరులు వున్నప్పటికీ విదేశీ దిగుమతులపై ఆధారపడడం వల్లనే పారిశ్రామిక పురోగతి కుంటుపడిందని అయన ఆవేదన ప్రకటించారు. పరిశ్రమలలో కార్మికులకు భద్రత లేకపోతే ఉత్పత్తి తగ్గి పారిశ్రామికీకరణ దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ మాధవరం రామచంద్రరావు మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్య తీవ్రతను పరిష్కరించడానికి పరిశ్రమలు ఎక్కువగా రావాలని కార్మికులు యజమానుల మధ్య సౌహార్ద్రత వుంటేనే ఇది సాధ్యంకాగలదని అన్నారు పాక్టరీలలో ప్రమాదాలు జరిగి, ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా భద్రతా చర్యలను పట్టిష్టం చేయాలని అయన సూచించారు భద్రతలను ఉత్పత్తిలోను అంతర్జాతీయ కీర్తి సాధించిన విజయవాడ ధర్మల్ కేంద్రానికి ప్రత్యేక బహుమతి ఇస్తున్నట్లు జాతీయ భద్రతా మండలి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ సుధాకర్ చెప్పారు.

పారిశ్రామిక విలయ నిర్వహణ పోటీలో 140 ఫాక్టరీలు పాల్గొనగా, 28 ఫ్యాక్టరీలకు బహుమతులు ఇస్తున్నామని, విజయనగరం ఆంధ్రా అయిల్ అండ్ కేక్ ప్రొడక్ట్స్‌కు ప్రోత్సాహక బహుమతి ప్రకటించామని చెప్పారు. లాస్ ప్రివెన్షన్ అసోసియేషన్ ఎం.డి. శ్రీ ఎల్.పి. మెహతా స్వాగతం పలికారు.

బొబ్బిలి శ్రీ రామ సుగర్స్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, విశాఖపట్నం రీ. హిందుస్తాన్ పోలిమర్స్ కోరమాండల్ ఫెర్టిలైజర్స్, భారత్ హెవీప్లేట్స్ అండ్ వెసెల్స్ (అన్ని విశాఖ) కాకినాడ శ్రీ రామదాసు మోటరు ట్రాన్స్పోర్టు బొమ్మూరు హిందూస్థాన్ మిల్క్ ఫుడ్ ఐందరు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఇయ్యూరు కె.సి.సి. లిమిటెడ్, చీరాల ఐ.ఎల్.టి.డి ఫాక్టరీకి, నెల్లూరు ఇండో నేషనల్ సంస్థకు ముఖ్యమంత్రి అవార్డులు బహూకరించారు.

తరువాతి మోపెడ్స్ ఇండియా, దొలతాపురం కడప కోఆపరేటివ్ నూలర్స్, కిరిబెర (అనంతపురం జిల్లా) సూపర్ స్పిన్నింగ్ మిల్స్, రామ గుండం ఎఫ్.సి.ఐ., భద్రాచలం పేపర్ బోర్డు, పాల్వంచ నవభారత్ పెట్రోఅయిల్స్, బార్నర్ హిందూస్తాన్, ఎ.పి.డైరీ పెడరేషన్ మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ. అల్కాలీ అండ్ కెమికల్ కార్పొరేషన్ ఎ. పి ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ యునైటెడ్ బ్రూవరీస్ శ్రీ అంబుజా సిమెంట్స్ (అన్ని హైదరాబాదే) కు కూడా బహుమతులు లభించాయి.

భువనగిరి సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్, పటాన్ చెరు. నాగార్జున స్టీల్స్ మిర్యాలగూడా లకు సిమెంట్స్‌కు కూడా ముఖ్యమంత్రి అవార్డులు లభించాయి.

పాఠశాలల నిర్మాణానికి బ్రిటన్ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 21:

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి బ్రిటిష్ ప్రభుత్వము రూ 15 కోట్లు సహాయాన్ని అందించడానికి అంగీకరించిందని, ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు మంగళవారం ఉదయం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఈ మొత్తాన్ని 1981.84, 84-85 సంవత్సరాలలో ఖర్చు చేయవలసి వుందని అయన అన్నారు. ఈ పథకం మొదటి దశలో పొందిన అనుభవాన్ని అనుసరించి, మిగిలిన మరో 1.4 కోటి పౌండ్లు సహాయం అందజేసే విషయం బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలించ గలదని ముఖ్యమంత్రి తెల్పారు.

పాఠశాల భవన నిర్మాణం మొదటి దశను నాలుగు విభాగాలుగా అమలు చేయనున్నట్లు శ్రీ రామారావు చెప్పారు. మొదటి విభాగంలో రంగారెడ్డి జిల్లా మెదక్, నల్లగొండ జిల్లాల్లో ఈ పథకం అమలు జరుగుతుంది. రెండవ విభాగం కింద ఖమ్మం జిల్లాలో అమలు చేస్తారు. మూడవ విభాగంకింద చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలుజిల్లాలు నాల్గవ విభాగంకింద కోస్తాంధ్ర జిల్లాలు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో అమలు చేస్తారు

ఈ భవనాల నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చులో 11 శాతం కేంద్రం. 30 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

పోలీస్ సిబ్బంది నియామకం

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 ఏళ్ళ మంది 55 ఏళ్ళకు తగ్గించడం వల్ల పోలీస్‌శాఖలో ఏర్పడిన ఖాళీలు భర్తీ చేసేందుకు 1981 మంది సివిల్ పోలీసు, 816 మంది హెడ్‌కానిస్టేబుల్లు, 448 మంది సాయుధ పోలీస్, స్పెషల్ పోలీస్ బెటాలియన్‌కు 68 మంది కేడెట్‌లను ఎంపిక చేయడానికి చర్యలు ప్రారంభమయ్యాయని ముఖ్యమంత్రి చెప్పారు.

హిందూపురం, పోరంపాడు, కుదుచేడులలో మరో మూడు పోలీస్ శిక్షణ పాఠశాలలు ఏర్పాటుచేసి, వాటికి అదనపు సిబ్బందిని మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి తెల్పారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పుల వెనుక దురుద్దేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 21:

పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరించాలనే మిషతో అన్ని పంచాయతీ సమితులను రద్దు చేయాలని ప్రభుత్వ పరిశీలనలోగల ప్రతిపాదని దురుద్దేశ్యపూర్వకమైనదని జనతాపార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి విమర్శించారు.

పంచాయతీ సమితులకు పార్టీ చిహ్నాలు లేకుండా రెండేళ్ళ క్రితమే ఎన్నికలు జరిగాయనీ, సమితి అధ్యక్షులకు మరో మూడేళ్ళ పదవీకాలం ఉందని శ్రీ రెడ్డి మంగళవారం పత్రికల వారితో అన్నారు.

పదవీ కాలం సగం కూడా పూర్తి గాకుండానే పంచాయతీ సమితులను రద్దు చేయాలనుకోవడం ప్రజాస్వామ్య కలుపు అను కాలరాయడమేనని శ్రీ రెడ్డి విమర్శించారు. తెలుగు దేశం పార్టీలో సంప్రదింపులేని అత్యధిక సంఖ్యాకులైన సమితి అధ్యక్షులు ఉన్నందువల్లనే ప్రభుత్వం ఈ సంస్కరణకు పాల్పడుతోందని అయన ఆరోపించారు. ఏదైనా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టేముందు చర్చ జరిగాలని, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని అయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు ఏర్పడినప్పటికీ ప్రభుత్వం కక్ష మూసుకుని పాలనాగాటూ తనను ఎవరూ చూడడంలేదని భావించే పిల్లిమాదిరిగా వ్యవహరిస్తోందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. 1982 నవంబర్‌లో అనావృష్టి పరిస్థితులగూర్చి తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ ఎన్. టి రామారావు గొంతు ఎండుకొని అరిచారని 1983 జూన్‌లో ముఖ్యమంత్రిగా అయన నెలలు మూసుకొని ఎవరూ ఏమీ అనడంలేదని అనుకొంటున్నారని అయన విమర్శించారు.

ఇంతవరకు వర్షాలు పడనందువల్ల తెలంగాణాలోను, రాష్ట్రంలోని ఇతరచోట్ల పశుగ్రాసం కొరత, మంచినీటి సమస్య ఏర్పడిందని ఇందుకై విడుదలచేసిన నిధులు ఎంతమాత్రం సరిపోవడంలేదని అయన అన్నారు.

కొన్ని వర్గాలకు చెందిన విద్యార్థులకే మధ్యాహ్నభోజన పథకం వర్తింప చేయాలని ప్రభుత్వం ఇటీవలచేసిన నిర్ణయాన్ని బట్టి ఈ పథకం అమలులో విఫలమైనట్లు సరోక్షంగా ఒప్పుకోవడమేనని అయన అన్నారు: ప్రస్తుతం ఈపథకం అమలుకు గ్రామసర్పంచ్‌లు బాధ్యత వహించడానికి నిరాకరించడంలో ఈపథకం విఫలం కాలేదని శ్రీరెడ్డి పేర్కొన్నారు.

అనంతపురం హౌసింగ్ బోర్డు ఇళ్ళ నిర్మాణంలో అవకతవకలు

అనంతపురం, జూన్ 21:

అనంతపురంలో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఇళ్లు లోపభూయిష్టంగా వున్నాయని గట్టిగా వాదనే కూరిపే కూలిపోయే స్థితిలోవున్నాయి ఈ ఇళ్ళను ప్రజలకు కేటాయించకుండా ఖాలీపుదల చేయించాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. నరసప్ప ముఖ్యమంత్రికి బ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఈ భవనాలను సున్నం, ఇసుక కలిపి కట్టారు. పైన మాత్రం సిమెంటు పూశారు. పునాదులు 3 అడుగుల లోపున వున్నాయి. దాలా మటుకు ఇళ్ళు భూమి కన్నా ఎత్తుగా కట్టనందువల్ల రోడ్డు పేవ్ ఇళ్ళ వల్లంలో వుంటాయి వర్షపు నీరు ఇళ్ళలోకి ప్రవహిస్తుంది. వాణ్యతగల ఇటుకలను కూడా వాడలేదు. చౌకబారు కర్ర వాడినందువల్ల తలుపులు, కిటికీలు ఇప్పటికే అష్ట వంకర్లు తిరిగాయి అని ఆయన లేఖలో పేర్కొన్నారు.

ఈ ఇళ్లు నివాసయోగ్యాలుగా మార్చడానికి తగిన జాగ్రత్తలను కూడా అన్వేషించాలని, నిపుణులచేత ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని కూడా అయన కోరారు. ఇళ్ళ నిర్మాణం కోసం చెల్లించిన దర మార్కెట్ ధర కంటె ఎక్కువ వున్నదని ఇవన నిర్మాణానికి కూడా అవసరమైన ఖర్చుకన్నా ఎక్కువ చూపిస్తున్నారని సమగ్రమైన దర్యాప్తు జరిపితేగాని అన్ని విషయాలూ బయటికి రావని శ్రీ నరసప్ప తెలిపారు.

గృహ నిర్మాణ నియమావళికి విరుద్ధంగా నిర్మాణంలో విపరీతమైన జాప్యం జరిగింది. జాప్యంవల్ల ఖర్చుతో పెరిగాయి. ఆ భారం దురభాస్తుదారుల మీద వేశారు. ముందు అనుకున్న కన్నా ఎక్కువ చెల్లించలేని వారికి వారు మొదట కట్టిన డిపాజిట్ డబ్బు వాపసు ఇవ్వాలని అని ఆయన కోరారు.

ఈ పథకాన్ని 1979 ఏప్రిల్ మే, నెలల్లో ప్రారంభించారు. సంవత్సరంలోపు ఇళ్ళు నిర్మాణమౌతాయని. అయితే 83ఏ ఏప్రిల్ వరకూ దరఖాస్తులు పెట్టుకుని డిపాజిట్ చెల్లించిన వారికి ఎలాంటి సమాచారమూ అందలేదు. ఏ ఏప్రిల్ నెలాఖరులో కొందరికి ఇవ కేటాయిస్తూ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాంతీయ ఇంజనీర్ కార్యాలయం నుంచి పుత్తరాలు వచ్చాయి. డబ్బు వెంటనే చెల్లించకపోతే డిపాజిటు సొగొట్టుకుంటారని ఈ లేఖలో తెలిపారు. ఇవ చూపే అద్దుతం వున్నాయి. డబ్బు కట్టాలో లేదో తెలీక కొట్టుమిట్టాడుతున్నారు తెలియక తలదూర్చిన ప్రజలు.

"రైతుల పాలిట మహమ్మారి బాంకు నిర్వహణాధికారి"

వరంగల్, జూన్ 21:

అన్ని కార్యాలయాల్లోకు లంచగొండి తనాన్ని నిర్మూలించి ప్రజలకు ఎలాటి ఇబ్బంది లేకుండా చేస్తామనిహామీ ఇచ్చిన శ్రీ ఎన్.టి.ఆర్ ప్రభుత్వంలో లంచగొండితనం, గిరిజనులపై వేధింపుచర్యలు ఏమాత్రమూ తగ్గలేదు అని చెప్పటానికి నిదర్శనంగా మహబూబాబాద్ వ్యవసాయ వృద్ధి బ్యాంక్‌నూ, బాంక్ మేనేజర్‌ను పేర్కొనవచ్చు.

బాంక్ మేనేజర్ ఋణాలు ఇవ్వడంలో గిరిజనులను తీవ్రంగా బాధిస్తుంటారని బాంకు అధ్యక్షులో డైరెక్టర్లతోను చాలా అసహ్యంగా ప్రవర్తిస్తుంటారని, లంబాడా తెగకు చెందిన వారు రైతు శ్రీ చిక్యా నాయక్ ఆరోపించారు. ఋణం కోసం దరకాస్తు పెట్టుకున్న వారు రైతులు తిట్టి బయటకు గెంటి వేయటం జరిగిందనీ, అంతేకాక "నీ సంగతి తరువాతచూస్తా" నని బెదిరించడం జరిగిందని కూడా అయన తెలిపారు.

ప్రస్తుతపు మేనేజరు వచ్చినప్పటినుండి బాంకులో అవినీతి పెరిగిందనీ, లంచమిస్తేనే ఋణాలు మంజూరు అవుతున్నాయనీ. ఇంజన్ల కంపెనీ వారితో, పైరవీకార్లతో ఋమ్మక్కై బ్యాంకులో పాటు రైతులుకూడా వలన మయ్యేలా చేస్తున్నారని కొంతమంది రైతులు పేర్కొన్నారు.

ఋణాల వసూలు కార్యక్రమం చాలా ఘోరంగాఉంటుందని వారు తెలుపుతూనోటీసులైనా జారీ చేయకుండా ఋణాలవసూలు పేరుతో రైతుల భార్యల మంగళసూత్రాన్నీ, వస్తువులనీ ఎత్తుకు పోతున్నారనీ, తిట్టి కొట్టి ఋణాలు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయాలన్నీ వారు విజ్ఞప్తి పత్రంపై వ్రాసి వెంటనే చర్య తీసుకొనవలసినదిగా వారు మేనేజింగ్ డైరెక్టరును కోరారు.

(వి)

నాటుసారా కాస్తున్న ఆరుగురి అరెస్ట్

కర్నూల్, జూన్ 21

కర్నూలు జిల్లా ఎక్సైజు శాఖవారు పత్తికొండతాలూకాలో ఇటీవల మెరుపు దాడులు జరిపి వందలాది లీటర్ల బెల్లపు పూటను, నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంలో ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండుకు పంపారు.

ఎక్సైజు డిప్యూటి కమీషనర్ శ్రీ డి. బాలముకుందరావు ఆంధ్ర పత్రిక విలేకరితో మాట్లాడుతూ, నల్లచెరువు గ్రామంలో ఇటీవల జరిపిన దాడిలో 4 లీటర్ల నాటు సారాను, 16 లీటర్ల బెల్లపు పూటను స్వాధీనం చేసుకొని, రంగయ్య, నరసింహులు అనే వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

నల్లకుంట్లలో రంగయ్య అనే వ్యక్తిని అరెస్టుచేసి, అతని నుండి 40 లీటర్ల బెల్లపు పూటను స్వాధీనం చేసుకొన్నట్లు అయన తెలిపారు.

బెందిలి గ్రామంలో 200 లీటర్ల బెల్లపు పూటను నరసింహులు నుండి స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేశారు.

ఎం. అగ్రహారంలో బోయ ఐతన్నను అరెస్టుచేసి అతని నుండి 16 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పాత తాండలో 810 లీటర్ల బెల్లపు ఊటను, నల్ల చెరిమిలో 5 లీటర్ల నాటు సారాను తమ సిబ్బంది స్వాధీనం చేసుకొన్నారని, ఈ సందర్భంగా మారప్పనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు శ్రీ బాలముకుందరావు వివరించారు.

ఉద్యోగుల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చర్చల సరళి

(1వ పేజీ తరువాయి)

కూడా ఉద్యోగం ఇవ్వలేదనీ, అందుచేత యీ వాదం సరయినది కాదని ఉద్యోగుల ప్రతినిధులు అన్నట్లు తెలిస్తోంది.

ఆర్డినెన్సును ఉపసంహరించుకోవలసిన అవసరాన్ని ఉద్యోగుల ప్రతినిధులు వివరిస్తూ బిటిష్ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించలేదని చెప్పినట్లు తెలుస్తోంది. లక్షలాది మంది ఉద్యోగులకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం దాన్ని ఉద్యోగుల నాయకులు గర్హించారు. రిటయిర్మెంట్ వయస్సును 55 ఎళ్లగా అంగీకరిస్తే ఆర్డినెన్సును ఉపసంహరించుకోలమని ముఖ్యమంత్రి సూచించగా, ఆ మేరకు నిర్ణయం తీసుకొనే అధికారం తమకు లేదని ఉద్యోగుల ప్రతినిధులు చెప్పారు. అయితే 58 ఏండ్లకు పెంచాలన్న నిర్ణయం ఎంతో ఆలోచన చేసి తీసుకొన్నదనీ పేర్కొంటూ, కృష్ణస్వామి రిపోర్టును ముఖ్యమంత్రి ముందు ఉంచినట్లు తెలుస్తోంది. 58 ఏళ్ళకు పెంచవలసిన అవసరాన్ని యీ విషేదికలో ఉన్నంగా చర్చించారనీ, ఇదువంటి నిర్ణయంపై ఉద్యోగులతో సంప్రతింపులు జరపకుండా ప్రభుత్వం తనకు నచ్చిన నిర్ణయం తీసుకోవడం ఎంతమాత్రం సమంజసం కాదనీ వారు వాదించినట్లు తెలుస్తోంది.

ఉద్యోగుల గౌరవాన్ని ప్రభుత్వం కాపాడితే, తమ ఆర్థిక సంబంధమైన కోర్కెలను ఉపసంహరించుకో గలమని ఉద్యోగుల నాయకులలో ఒకరు ఒక దశలో చెప్పినట్లు తెలుస్తోంది. ఉద్యోగులతో ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు వారిని గురించి మందిగా చెపుతూ, బహిరంగ సభలలో ఉద్యోగులను తీవ్రంగా విమర్శించడాన్ని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఒక వార్తాపత్రికలో ప్రచురించబడిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అయనకు చూపారు. ఉద్యోగుల విషయంలో ముఖ్యమంత్రి చెబుతున్న మాటలకు, చేస్తున్న చేతలకు పొంతన లేకుండా ఉన్నదనీ, ఉద్యోగులనీ విడినాడాలనీ మరో ఉద్యోగులనాయకులు అన్నట్లు తెలుస్తోంది.

ఆర్డినెన్సులో హైకోర్టు సిబ్బందిని చేర్చే అధికారం ప్రభుత్వానికి ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమీ రాలేదని కూడా తెలిసింది.

ఎన్టీఆర్ వివరణ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీక్షాంజ్లపై వారి వివిధ సంఘాల నాయకులకు ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు మధ్య జరిగిన చర్చలు జరిగాయి.

ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరించడం, గత డిసెంబరు 25 న జరిగిన ఒప్పందంలో అంశాలన్నిటిని అమలు చేయడం, అందరికీ కిలో రెండు రూపాయలకు బియ్యం సరఫరా చేయడం నిరుద్యోగ భృతి చెల్లించడం, ఉద్యోగుల విషయంలో ఇక ముందు ఎవిధమైన నిర్ణయమైనా వారి సంఘాలతో సంప్రదించి తీసుకోవడం మొదలైన డిమాండ్ల పాదపకోసం జూలై నెల మధ్యనుంచి విరవిధక సమ్మె ప్రారంభించ నున్నట్లు ఉద్యోగులు నోటీసు ఇచ్చారు.

ప్రజలందరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులు తమకోర్కెల గురించి ఆలోచించాలని వారికి తాను తెలియ జేసినట్లు ముఖ్యమంత్రి మంగళవారం ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

రిటైర్మెంట్ వయసు మొదట 55ఏళ్లనని, కొద్దిమంది ప్రకిందట దానిని 58 కి పెంచారని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచే దుర్దేశ్యంతో దీనిని ఇప్పుడు 55కు తగ్గించిందని తాను ఉద్యోగులకు వివరించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

రిటైర్మెంటు వయసు తగ్గించడంపై కోర్టులో వేసిన దృష్టాన్ని ప్రభుత్వపై ఖర్చుకి బలం చేకూర్చే ఉద్దేశ్యంతో ఆర్డినెన్సు జారీచేసినట్లు ముఖ్యమంత్రి ఉద్యోగులకు చెప్పారు. అయితే సుప్రీం కోర్టులోవున్న కేసుతో సంబంధం లేని నిబంధనలను తొలగిస్తూ ఆర్డినెన్స్ సవరించడానికి తన సుముఖతను ఉద్యోగులకు తెలియ జేశానని ముఖ్యమంత్రి అన్నారు.

మైనర్ బాలికపై అత్యాచారం

నల్గొండ, జూన్ 21

నల్గొండ జిల్లా చండూరు తాలూకాలోని అంగడిపేట గ్రామంలో ఒక మైనరు బాలికను యాదయ్య అనే యువకుడు మానభంగం చేసినట్లు తెలిసింది.

లక్ష్మమ్మ (12) అనే ఈ బాలిక వివాహంకి వెళ్ళి వస్తుండగా అమె వెంట వస్తున్న వరుసకు అన్న అయ్యే అమె బంధువుయాదయ్య (26)మార్గ మధ్యంలో అమె పై ఈ అత్యాచారానికి పూనుకొన్నాడు.

ఇంటికి వచ్చిన బాలిక పరిస్థితికి అనుమానం వచ్చి అమె తల్లి దండ్రులు ప్రశ్నించగా బాలిక ఏడుస్తూ సంగతి చెప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు యాదయ్య పరారీలో ఉన్నాడు.

(హి. స.)

అభినందన టెలిగ్రామ్‌లు: అడ్వాన్స్ బుకింగ్

న్యూఢిల్లీ, జూన్ 21

పండుగలు, తదితర సత్కార్యాల సందర్భంగా బంధుమిత్రులకు పంపే అభినందన సందేశాలకు సంబంధించిన టెలిగ్రామ్‌లను సంతతిపాలా శాఖ ఒక నెలరోజులు ముందుగానే స్వీకరించి నిర్ణీత దినాన చిరునామాదారునికి అందచేస్తుంది.

అభినందన సందేశాలను పంపేవారు యాదు సమీప్తంగా అదనంగా చెల్లించవలసిన డబ్బులేదు, చిరునామాదారుకు సందేశం అందచేయవలసిన లేదీని మాత్రం స్పష్టంగా తెలియచేయవలసి వుంటుంది.

ఈ నడుపాయం దేశవ్యాప్తంగా అభిస్తుంది.

శ్రీశ్రీ కిసాశుతర్పణం

కడప, జూన్ 21:

మహాకవి శ్రీ శ్రీ మృతికి కడప సాంస్కృతిక సమాఖ్య పక్షాన శ్రీ రాదేయ, శ్రీ తేజస్విని నాళి తర్పణం చేశారు.

సభలు-సమావేశాలు

సాయంకాలం 6 గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో శ్రీశ్రీ సంస్మరణ సభ అధ్యక్షులు డాక్టరు దాశరథి వరలు శ్రీయులు ఏ ఎం సూదనరావు, ఎల్లోరా పాలుకూరి సాంబశివరావు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూన్ 21:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
మసూరి హాతవి	రు. 350.00
హాంస పాతవి	రు. 260.00
హంస కొత్తవి	రు. 240.00
జొన్నలు తెల్లవి	రు. 200.00
పచ్చవి	రు. 130.00
మొక్క జొన్న లోకల్	రు. 130.00
రాగులు	రు. 120.00
సజ్జలు	రు. 135.00
గోధుమ అన్వి	రు. 310.00
శనగలు	రు. 250.00
అముదాలు	రు. 425.00
నువ్వులు	రు. 730.00
ఎనుపు కొమ్ములు	
పొట్టివి	రు. 800.00
మిర్చి పెద్దరకం	రు. 520.00
దొడ్డు	రు. 500.00
ఉల్లిపాయలు	రు. 100.00
దనియాలు	రు. 450.00
చింతపండు	రు. 410.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 320.00
నిజామాబాదు రకం	రు. 230.00
10 కిలోల ఖారగాయల రకము	
పట్టిమండి:	
ఇంగాళాదుంపలు	రు. 21.00
టమాటోలు	రు. 55.00
బెండకాయలు	రు. 31.00
వంకాయలు	రు. 18.00
పచ్చిమిర్చి	రు. 28.00
హిస్సాంగింజ్:	
ఇంగాళాదుంపలు	రు. 20.00
టమాటోలు	రు. 54.00
బెండకాయలు	రు. 28.00
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 32.00
మీరాలం మండి	
ఇంగాళాదుంపలు	రు. 19.00
టమాటోలు	రు. 50.50
బెండకాయలు	రు. 30.00
వంకాయలు	రు. 17.00
పచ్చిమిర్చి	రు. 27.50
పచ్చ అరటిపళ్ళ గెల	రు. 35.00
మోసంబి పండ	రు. 60.00
యాపిల్స్:	
రాయల్ డెలీషియస్	రు. 280.00
సహారా	రు. 160.00

కోడిగ్రుడ్డు ధరలు

హైదరాబాదు, జూన్ 21:

బొంబాయి మార్కెట్ ధర.

నూటికి రూ. 53.50

హైదరాబాదు మార్కెట్

కొమగోలు ధర నూటకి రూ. 49.00

బోకు అమ్మకం ధర నూటకి రు. 50.00

విల్లర ధర నూటకి రు. 52.00

న్యాయాధికారి పదవుల్లో రిజర్వేషన్

(1-వ పేజీ తరువాయి)

ముఖ్యమైన నిర్ణయాన్ని మంత్రి వర్గం గ్రహించినట్లు ముఖ్యమంత్రి తెల్పారు. ఇటువంటి పదుపాయం జఘన్య వర్గాలకు ఇది వరలో లేక పోవడం వల్ల వారికి అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు,

ఇంతకుముందు ప్రభుత్వాలు ఇటువంటి నిర్ణయాలు తీసుకోనందు వల్ల న్యాయాధికారి పదవులు (జడ్జీ ప్రాసిక్యూటర్ ప్రభుత్వ ప్లీడర్లు) 278 వుండగా వెనుకబడినతరగతులవారు 29 షెడ్యూల్డ్ కులాలకు మూడు మాత్రమే అవి ఉన్నాయని, షెడ్యూల్డ్ తెగలవారు అసలే లేరని ముఖ్యమంత్రి వివరించారు.

అందువల్ల ఇకనుండి ఈ ఉద్యోగాల్లో షెడ్యూలు కులాలకు 14 శాతం షెడ్యూలు తెగలకు నాలుగు శాతం, వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

సినిమా టికెట్ల బ్లాక్ మార్కెట్

సినిమా థియేటర్ల టికెట్ల బ్లాక్ మార్కెటీనను నిరోధించడానికి 1983 ఆంధ్ర ప్రదేశ్ సినిమాల (క్రమబద్ధం) చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. సంఘ విద్రోహ శక్తులు తమకు తాముగాను, లేదా ధియేటర్ యజమానులతోనూ కుమ్మక్కు అయిగాని టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వల్ల ప్రజలు యిబ్బందులకు లోనవుతున్నారని ఈ సందర్భంలో వస్తున్న అన్ని విధమైన నేరాలను అరికట్టడానికి వీలుగా చట్టాన్ని సవరించ గలమని ముఖ్యమంత్రి చెప్పారు.

సినిమా టికెట్లు బ్లాక్ మార్కెట్ గురించి హైదరాబాద్ పిలిం ఛాంబర్ ఎ పి. సినీమా ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఇదివరకే ప్రభుత్వానికి విన్నవించాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సినిమా టికెట్లు అనధికార వ్యక్తులు విక్రయించినా, థియేటరు యజమానులు గాని వారి పక్షాన నటించకుండ గాని సినిమా టికెట్లు ఎక్కువ ధరకు విక్రయించిన వారెవరో ఒకసారి విక్రయించబడిన టికెట్లను థియేటర్ యేనేజర్లు గాని, వారి పక్షాన మరెవరైనాగానీ విక్రయించినా, మూడు నెలలు జైలు శిక్ష పడడానికి లేదా వెయ్యి రూపాయలు జరిమానా విధించడానికి వీలు కల్పిస్తూ చట్టాన్ని సవరిస్తారు.

ఆంధ్రకేసరి

ఆంధ్రకేసరి చిత్రానికి విడుదల నిరోధం తొలగింపు

ఆంధ్రకేసరి చిత్రానికి విడుదల నిరోధం తొలగించినట్లు ఆంధ్ర ప్రదేశ్ సినిమాల (క్రమబద్ధం) చట్టాన్ని సవరించడం, మినహాయించడమైనదిగా ఆ చిత్ర నిర్మాత సినిమా విడుదలైన వారానికి తమ వద్దకు వచ్చారని ముఖ్యమంత్రి శ్రీ రామారావు తెల్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎన్ను మినహాయించి నప్పుడు టికెట్ ధర రూపాయి మాత్రమే వుండాలని తాము చెప్పగా నిర్మాత వెళ్ళిపోయారని మళ్ళీ రాలేదని ముఖ్యమంత్రి తెల్పారు.

నేరస్తులకు బెయిల్

తీవ్రమైన నేరాలకు అలవాటు పడి

తుంగభద్ర దిగువ కాలువ రిపేరులో లక్షలు మిగుల్చుకొన్న కంట్రాక్టర్లు

అలూరు, జూన్ 21:

గత మార్చి ఏప్రిల్ నెలల్లో అలూరు అలూరాలని పెద్దగానే పోవు మండి పావురం గ్రామం వరకు తుంగభద్ర దిగువ కాలువ రిపేరులో ముగ్గురు కంట్రాక్టర్లు ఒక్కొక్కరు సుమారు నాలుగు లక్షల రూపాయలు వరకు మిగుల్చుకొన్నారని ఇందులో యింజనీర్ల హస్తం ఉన్నదని అలూరు ఎం. ఎల్. ఎ. శ్రీ బసప్ప తెలిపారు. రాష్ట్ర పభుత్వం గట్టాయించిన ఈ మొత్తం డబ్బులు కంట్రాక్టర్లు ఇంజనీర్లకు దిగమింగారని ఆరోపించారు. ఇసుక డిడ్డలు, సిమెంటు ఇసుక పనులలో సరిగా జరగలేదని కాల్వ రిపేరుకి కావలసిన సామాన్లు తగిన నైజాల బాటిని ఉపయోగించకుండా అతి తక్కువ నైజాల సామాన్లు వాడారని బిల్లు పదుపు బిండ్లను పెద్ద ఎత్తున అక్రమం జరిపారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని వెంటనే దర్యాప్తు జరిపి దర్యాలు గెకొనాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, అదే విధంగా రు. 60 వేలు ఖర్చు పెట్టిన చేసిన హోళ, కొక్కిరచేడు వంతెన గురించి దర్యాప్తు చేయాలని కోరారు. రు. 160 లక్షల ఖర్చుతో 1981లో వంతెన నిర్మాణం ప్రారంభించారని ఇద్దరు కాంట్రాక్టర్లు కుమ్మక్కై కేవలం అరవై వేల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టి మిగతా డబ్బులను దుర్వినియోగ పరిచారని ఆయన అన్నారు. సగంలో ఆగిపోయిన వంతెన పనిని తిరిగి ప్రారంభించాలని వంతెన పూర్తి అయితే ఆ గ్రామాలకు రహదారి ఏర్పడుతుందని, ఉరవకొండ ముప్పైకిలోమీటర్లు దగ్గరపడుతుందని అన్నారు. వర్షాకాలం రాకముందే ఈ వంతెన నిర్మిస్తే ప్రజలకు చాల అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఇందుకు సంబంధిత అధికారులను విచారిస్తే మూడో కంట్రాక్టరు కోసం గాలిస్తున్నామని అధికారిని మాపెత్తి మీద అధికారులు పేకారని చెప్పారు. వెంటనే ఈ రెండు వ్యవహారాలను సమగ్రంగా దర్యాప్తు చేయాలని శ్రీ కె. బసప్ప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్టేట్ బాంక్ వారిచే "తుమ్మల బైలు" గ్రామం దత్తత

కడిరి, జూన్ 21:-

కడిరి తాలూకా తుమ్మల బైలు గ్రామం చాలా వెనుకబడిన పల్లె. ఈ గ్రామంలో సుమారు ఎనభై శాతం నుగాలీలు నివసిస్తున్నారు. రిజర్వేషన్ సౌకర్యాలులేని కారణంగా ప్రభుత్వం మరచి ఈ గ్రామాన్ని నిర్లక్ష్యం చేసింది. వీరు కష్టపడి పండించే పంటను దళారులు తూనికలు చేస్తున్నారు.

ఈ గ్రామస్థులకు సహాయ పడటానికి స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయాభివృద్ధి శాఖ ముందుకు వచ్చి గ్రామాన్ని దత్తతీసుకున్నది. గ్రామాభివృద్ధి పథకం క్రింద ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ గ్రామంతో కలిపి ఇప్పటికి ముప్పై గ్రామాలకు ఆర్థిక సహాయం అందజేయడమైనదని బ్యాంకు మేనేజరు శ్రీ కె. పుల్లయ్య వివరించారు. (కం)

పారిశుద్ధ్యంలేని సూర్యాపేట

సూర్యాపేట, జూన్ 21:

నల్గొండ జిల్లాలోని సూర్యాపేట పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందినా మున్సిపాలిటీ వారి నిర్వహణా లోపం వలన పారిశుద్ధ్యంలో చాలా వెనుకబడింది.

సూర్యాపేట ఆరవ వార్డులోని తుమ్మరి వాడలను 16 వార్డులోని శాఖా గ్రంథాలయం వెనుక ఏర్పడిన ప్రక్కనున్న కాలువకాఫీసు బస్టాండ్‌లలోనే కాక సాక్షాత్తు మునిసిపల్ కార్యాలయం ముందే చెత్తకుప్పలు దర్శనమిస్తూంటాయి.

ఈ ప్రదేశాలలో ఎక్కువగా కుళ్ళిన పదార్థాలు ఉండడంవల్ల దుర్గంధం వలన దేశ రోగాలకు దారితీస్తున్నది. వీటివలన దేవాలయాలు మసీదులముందు కూడా చెత్తకుప్పలే.

ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా మున్సిపాలిటీ అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారని ముఖ్యంగా 2, 6, 9, 10, 15 వార్డులలో చెత్తకుప్పలు ఎక్కువగా ఉన్నాయనీ విటిని రెండురోజుల కొకసారి తీయడంవల్ల ప్రజల ఆరోగ్యానికి కొన్ని అల్లరి గురి అవుతున్నట్లు తెలిసింది.

ఇది ఇలా వుండగా 4, 7, 8, 9, 15 వార్డుల కొచ్చిలర్స్ కనబడంలేదని ప్రజలు ఆరోపించారు. కట్టకుమునిసిపాలిటీకి ఒక ట్రాక్టర్ ఒక ట్రాక్టర్ డ్రైవరు ఉండటం వల్ల ఇటీవల 70 మంది రోజు కూలీ పని వారిలను తొంగించడంవల్ల చెత్త కుప్పలు పాలుగు రెట్లు పెరిగాయి. ఉన్న సిబ్బంది అయినా సక్రమంగా పనిచేయనందున కట్టణం దుర్గంధ పూరితంగా తయారైందని ప్రజలు విమర్శించారు. (హి స)

పోలీసు పటేల్ ఇంట్లోనే దోపిడి

సూర్యాపేట, జూన్ 21:

సూర్యాపేట వార్ల ఖమ్మంపాడు గ్రామంలో కొండపు దొంగలు శ్రీ వలా జానకిరెడ్డి భూతం కోటిరెడ్డి, ముదిరెడ్డి సింగిరెడ్డి మరి ఇద్దరి ఇళ్ళలో ప్రవేశించి 14 తులాల బంగారం, ఆరు వేల రూపాయల నగదు దోచుకొనిపోయారు.

వార్ల ఖమ్మంపాడు గ్రామ పోలీస్ పటేల్ శ్రీ వలా జానకిరెడ్డి ఈ విషయం తెలియజేస్తూ దొంగలు 30 మందీ పైగా ఉండవచ్చునని, చివరికిటన ఇంటిని కూడా దోచారని, మిగిలిన ఇళ్ళలోని వారు నిద్రిస్తుండగా వారి పెట్టెలు గొడుసులు కత్తిస్తుండగానే

సినీమా కబుర్లు



"ఎక్స్ కాలిబర్" చిత్రంలో ఒక సన్నివేశం.

సాహసకృత్యాలు ట్రిక్ సీన్లతో తీసిన 'ఎక్స్ కాలిబర్'

కత్తియుద్ధాలు, అశ్విక దళాల పరుగులు, జనాలమధ్యనిండే రంగురంగుల దృశ్యాలు, మాయలు, టిక్‌సీన్లు, వంచన ఎదురెత్తులు, రాజ్యాధికారం కోసం అన్నా చెల్లెళ్ళ క్రమ్యుటాట మొదలయిన పెక్కు విన్యాసాలతో నిండిన "ఎక్స్‌కాలిబర్" చిత్రం రాజధానికాని శ్రీనివాస 55 థీయేటర్‌లో విడుదలయినది. త్వరలో మరికొన్ని ముఖ్య కేంద్రాలలో విడుదలవుతుంది.

ఎటీన కాలంలో ఇంగ్లాండు అశాంతితో కల్లోలంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ఈ కథ జరుగుతుంది. యూథుడు అనే రాజు కోసం అన్వేషణ సాగింది. అన్నకు అధికారదక్షత అన్నీ వున్నాయి కాని సింహాసనం అనే మాంత్రికుని మాయలో అడ్డదారి పెట్టి రాజు అవుతాడు. తాని ఒక దశలో అతని సోదరి మోర్గానా ఎత్తుగడలకు లొంగిపోయి శక్తిని పోగొట్టుకుంటాడు. చివరకు పవిత్ర జలాలను త్రాగి ఐక్యత ఉద్భవించి వల్లీ విజృంభిస్తాడు. "ఎక్స్ కాలిబర్" అనేదిఒక కృపాణం. అగ్నికంత శ్రమలోని వారికి ఈ వస్తువు తీవ్ర వంతమయినది. అదికొనానికి అది శక్తి అగత్యం కలిగిస్తున్నది.

అర్థరీ గురించి మెర్లిన్ రచించిన కథ ఈ చిత్రానికి ఆధారం. బర్మన్‌లో చిత్రీకరించారు. తారాగణం రాయల్ షేక్స్‌పియరియన్ కంపెనికి, చెందినవారు. అబ్బీ థియేటరుకు చెందినవారు. దర్శకుడు జాన్ బూర్మన్.

పగటింగులు లేని రాజధాని స్టూడియోలు

జంటనగరాలలో నాలుగు స్టూడియోలున్నాయి. వీటిలో గత రెండు నెలలుగా ఒక్కచిత్రం షూటింగు కూడా జరగలేదని తెలిసింది. నగర వరినాలలో ఎక్కడా బోర్డులో కూడా చిత్రీకరణ జరగలేదు. ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే చిత్రపరిశ్రమ బాగా బలం పుంజుకుంటుందని ఆశించిన ప్రజలకు పరిస్థితి అగమ్యగోచరమైనది. అగ్రనటులు ఎక్కువగా ఉన్నారు. ఇప్పుడు ఎవరి ఇంటి వద్ద వారు కూర్చుని ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు పిలుపు వస్తుందో అని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎవరి ఇంటి వద్ద వారు కూర్చుని ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు పిలుపు వస్తుందో అని ఆశతో ఎదురుచూస్తున్నారు.

'రంగుల కల'కు విదేశాల ఆహ్వానం

'రంగుల కల' యు పొందుతున్న విశ్వసనీయ సినీ గురించి విని, సుప్రసిద్ధ ఇంటర్నేషనల్ వారికి ప్రాం వివరాలు తెలిపించుకున్న వివిధ అంతర్జాతీయ జాతీయ చిత్రోత్సవ సంస్థలు 'రంగుల కల' పట్ల ఆసక్తి చూపుతున్నాయి. పోలెండ్ అంతర్జాతీయ జరిగిన చిత్రోత్సవానికి రమ్మని అక్కడి ఒక ఆహ్వానం అందింది కాని కారణాంతరాలవల్ల ఆ అవకాశాన్ని నిర్మాతలు వినియోగించుకోలేక పోయారు. న్యూయార్క్ చిత్రోత్సవానికి కూడా రంగుల కల కి ఆహ్వాన వచ్చింది.

కొడిరామకృష్ణ వివాహం

యువదర్శకుడు చి. కొడిరామకృష్ణకు లెనిన్ వాస్తవ్యులు డా. సుధాకర్ మూర్తి చి. సౌ. పద్మతో మద్రాసులో ఈ నెల 19 ఉదయం వివాహం జరిగింది. పలువురు పాత్రికేయులు సినీ పరిశ్రమ ప్రముఖులు నిర్వహించిన వధూవరులనాశీర్వదించారు.

పులి-బెబ్బులి

నిర్మాత అర్. వి. గురుపాదం తీసిన "పులి-బెబ్బులి" చిత్రం జంటనగరాలలో వెంకటకృష్ణా పిలింస్ ద్వారా విడుదలయినది. వెంకటేశ్, మీరా జాస్మిన్ తదితరులు. ప్యారడైజ్, విమల్, రాధిక కోణార్క్, సత్యం, శ్రీదేవి, రాయల్, రాజ్యలక్ష్మి థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు. నిరంజీవి, కృష్ణంరాజు, రాధిక జయప్రద పుష్పలత త్యాగరాజు తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకులు కె. ఎస్. ఆర్. దాసు.

రంగుల పులి

విశ్వజిత్ కంబైన్స్‌వారి 'రంగులపులి' రీలీజ్, కమల్, మీరా, రాజాజాక్స్, శోభన, శ్రీరమణ, చి తాజి థియేటర్లలో శ్రీ నేషనల్ అట్టు పిక్చర్సు ద్వారా విడుదలయినది. మోహన్‌బాబు, రంగనాథ్ కొల్లాపూడి, గిరిబాబు త్యాగరాజు అరుణ సుమలత నటించిన ఈ చిత్రానికి దర్శకుడు కోడిరామకృష్ణ. నిర్మాత ఎం. రవి శేఖరరాజు.

లజ్జబండ డ్రయిన్ రైతుల నిరాహార దీక్ష

మచిలీపట్నం, జూన్ 21: బందరు, గూడూరు, పెడ్లమర్రూడు ఫిర్కాలలోని పంట భూములకు ముంపు బాధ తొలగించేందుకు లజ్జబండ డ్రయిన్ అభివృద్ధి పరచాలని కొన్ని ఏండ్లుగా ఈ ప్రాంతం రైతులు ఆందోళన జరపటం, ఈ విషయంలో ప్రభుత్వం అలక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా మొత్తం గూడూరు గ్రామం పోర్టుమెంటు ఎన్నికలను బహిష్కరించి కాపీపెట్టు పంచాయితీ ప్రభుత్వం కదిలి రాలేదు— యిప్పుడు ఈ బాధకు తోడుకు మరింత ప్రమాదకరమైన అనే గ్రామాలకు, గ్రామస్థులు మొత్తం ముంపుకు గురి అయ్యేలాగున 50 మీ 1వరాల కాస్ మెంటు నీటియా పక్కన ఎలమర్రు డ్రైనుకు తీసుకు వచ్చి లజ్జబండలో కలపేటకు పూనుకోబడుతున్న వార్త తెలిసి రైతులు ఆందోళనకు పూనుకున్నారు.

లజ్జబండ డ్రయిన్ పరిస్థితిని కూలంకషంగా పరిశీలించిన ఎస్టిమేట్సు కమిటీ లజ్జబండలో మరో డ్రైను తవ్వవలసిన పిపారసు చేయటం జరిగింది. అంటే లజ్జ సంవత్సరాలుగా శాసనసభ్యులుగా పుట్టపాలు, ప్రస్తుత శాసనసభ్యులు ఎలకుర్రు డ్రైనును లజ్జబండలో కలుపుటకు వ్యతిరేకించినా, ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడనాడకుండా ఎలకుర్రు డ్రైనును లజ్జబండలో కలిపేందుకు నిర్ణయించి డ్రైను పనిని కొనసాగించుటకు తీసుకున్న నిర్ణయం వారాలక్రమము, అన్యాయమే అని, అందుకు వ్యతిరేకంగా ఎలకుర్రు డ్రైనును— లజ్జబండ డ్రైనులో ఏ పరిస్థితిలోనూ కలపరాదని లజ్జబండ డ్రైను అభివృద్ధి కార్యాచరణ కమిటీ ఉద్యమం చేపట్టింది.

జూన్ 21 న ఉదయం నుండి కృష్ణా జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షల ఉద్యమం ప్రారంభిస్తున్నారు.

బందరు పంచాయితి సమితి అధ్యక్షులు శ్రీ వింగంకుర్తి వీరాస్వామి (అంబులు) నాయకత్వంలో మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ బూర గడ్డ రమేష్ నరసింహరావు, మాజీ సమితి అధ్యక్షులు శ్రీ శేషమని వీరలక్ష్మీరావు, సర్పంచులు శ్రీ మెట్ల వీరయ్య(పెదన) ఆకుమర్రి లక్ష్మయ్య (గూడూరు) బూర గడ్డ రమేష్ నాయుడు (కంకటావు) మాగంటి శేషతారం(కొడాలపేట) బలి చెట్టి నారాయణరావు (జక్కంచర్ల) బత్తిన శ్రీ కృష్ణ పరమాత్మ, మరికొందరు గ్రామ పంచాయితీ అధ్యక్షులు మొదలగు బృందంగా 21 న రిలే నిరాహార దీక్షలో పాల్గొంటారని, అవసరమైతే ఈ ఉద్యమం యింకా తీవ్రతరం చేయటానికి కూడా వీరు సంసిద్ధంగా వున్నారని, యింత అన్యాయం ఎదుర్కొనటానికి అవసరమైతే లాఠీఛార్జి కూడా అయ్యేలా కొందరు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

కృష్ణా సెంట్రల్ బిడ్డర్లోమేజు డ్రైనుకు లజ్జబండ, యాది గూడూరు గ్రామములో ప్రారంభం (బందరు తాలూకా) అయి వారేపేట, అయినమర్రు, కంకటావ, కప్పలదొడ్డి, పెదన, కొత్తపాలెం, రుద్రవరం, దేవరపల్లి, మంగలూరు, జింజేరు, మచిలీశ్వరం గ్రామాల మీదుగా బంగాళాఖాతంకు పెడన్డం సమీపంకు చేరుతుంది. మొత్తం కాలువలు పరిధి (డ్రైన్) 114.50 కిలోమీటర్లు వెడల్పు మొత్తం పైపు పిట్టు ఈ డ్రైను కాండర్ ఫ్లాట్‌లతో 2457 కూడాలు.

1969-70 లో దీని మొదటగా అభివృద్ధి చేసారని ప్రమాణాలు పేర్కొంటున్నా, అప్పటి నుండి ప్రవాహమైన మళ్ళీ పూడికలుగా జరుగుతూ వుంది.

పీ కాస్త వర్షం పడినా లజ్జబండ డ్రయిన్ ముంపుకు గురయి గూడూరు, వారేపేట, అకుమర్రు మొదలైన గ్రామాలు 1500 ఎకరాలు తరుచుగా ముంపుకు గురి అవుతుంటాయి. భారీ వర్షాలలో మొత్తం ముంపుకు గురి కావటం మామూలైపోయింది.

చేరళ్ళ ప్రత్యేకత

కరీంనగర్, జూన్ 21: ముగ్గురు శాసన సభ్యులు, ఒక లోక్ సభ సభ్యుడు కరీంనగర్ జిల్లాలోని నేరేళ్ళ శాసనసభ నియోజకవర్గంలోని గ్రామాలకు చెందినవారే కావడంతో ఈ నియోజకవర్గం ఒక విశిష్టతను సంతరించుకొన్నది.

పెద్దపల్లి (రిజర్వుడు) శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలలో విజయాన్ని సాధించిన తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మంతి సత్యనారాయణ నేరెళ్ళ (రిజర్వుడు) శాసనసభ నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి గ్రామం.

అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికలలో పెద్దపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ మోహన్ రెడ్డి స్వగ్రామం వల్లంపూర్ కరీంనగర్ నియోజకవర్గం నుండి సంజయ్ విదర్ మంచ్ కాంగ్రెస్ అభ్యర్థి శాసనసభకు ఎన్నికైనారు.

శ్రీ మృత్యుంజయ స్వగ్రామం-గంధీరావుపేట

గంధీరావుపేట గ్రామస్థుడైన శ్రీ కె. రాజు నేరెళ్ళ శాసనసభ నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికయ్యారు. (కరీం)

ప్రొద్దుటూరు హార్మోనియం కళాకారుడు శ్రీ బొల్లవరం సుబ్బరాయాచారి తన సన్మాన సభలో కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం. చైర్మన్ శ్రీ నరాల బాలిరెడ్డి చిత్రంలో వున్నారు.

హార్మోనిస్టు సుబ్బరాయాచారికి సన్మానం

ప్రొద్దుటూరు, జూన్ 21: ప్రొద్దుటూరు రాగసుధా నాట్యమండలి మునిసిపల్ హైస్కూలు ఆరు బయట నాట్యశాలలో స్థానిక హార్మోనియం కళాకారుడు శ్రీ బొల్లవరం సుబ్బరాయాచారికి సన్మానం చేశారు.

సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ అబ్దుల్‌ఖాదర్ అధ్యక్షత వహించారు. ప్రముఖ రాజకీయ నేత శ్రీ నరాల బాలిరెడ్డి శ్రీ అవారి గుణగణాలను పస్తుతిస్తూ పుష్పగుచ్ఛం అందించారు. శ్రీ రాజన్న ఆధ్వర్యంలో కళాకారుడ్ని శాలువతో సత్కరించి సన్మానించారు.

శ్రీ సుబ్బరాయాచారి 1925 లో బొల్లవరంలో జన్మించారు. తన ఎనిమిదవ ఏటనే హార్మోనియం చేపట్టి గత ఏడు పదేళ్ళ సంవత్సరాలు కొన్ని వందల నాటకాలకు సంగీతం అందించారు. అనేక మంది కళాకారుల అభివృద్ధికి కారకుడైనారు. ప్రస్తుతము వయస్సుమీదపడి వుండికూడా నిరంతరం నాటకాలకు సేవ చేస్తున్నారు.

సన్మానాంతరం శ్రీ "దత్తకీ కావ వివాహమనియు" నాటకం ప్రదర్శించారు. శ్రమతో రాత్రం అభినయులతో పై కళ పన్నువలంపినది.



తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ తాలూకా తంటికొండలో హిందువులుగా మారిన క్రైస్తవులు గోపూజ చేసి గోదావరి తుట్టూ ప్రదక్షిణము చేస్తున్న దృశ్యము.

జూన్ 16 న ఆస్ట్రియాలోని ఇన్స్‌బ్రూక్‌లో ఇన్స్‌బ్రూక్ సిటీ కౌన్సిల్ తనకు బహూకరించిన ఆస్ట్రియన్ అశ్వాన్ని ప్రేమగా నిమురుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి.

అన్నం పెట్టనందుకు బడిపిల్లల ఎడుపు

ఆలూరు, జూన్ 21: ఈ నెల 13 నుండి ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం పిల్లలకు కూడా పరోక్ష నిస్సహాయులు తలగిలించింది. ఈ పథకాన్ని నిలుపుదల చేయడంతో తమ పిల్లలకు అన్నం పెట్టలేక పోయారు. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు.

ఈ పథకం పెద్ద బెడదగా తయారైంది అయిన తెలిపారు.

అన్నం పెట్టనందుకు బడిపిల్లల ఎడుపు

ఆలూరు, జూన్ 21: ఈ నెల 13 నుండి ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం పిల్లలకు కూడా పరోక్ష నిస్సహాయులు తలగిలించింది. ఈ పథకాన్ని నిలుపుదల చేయడంతో తమ పిల్లలకు అన్నం పెట్టలేక పోయారు. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు.

ఈ పథకం పెద్ద బెడదగా తయారైంది అయిన తెలిపారు.

లంచాలు మరిగిన అధికారి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21: రవాణాశాఖలో మోటారు వాహనాల అసిస్టెంటు ఇనస్పెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు లంచాలు తీసుకొంటున్నాడు వల్ల అయన్ను సస్పెండు చేయవలసిందిగా అవినీతి నిరోధక శాఖను కోరింది.

రంగారెడ్డిజిల్లా షామీర్ పేట చెక్ పోస్టువద్ద అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక దాడి జరపగా, శ్రీ వెంకటేశ్వర్లు డ్యూటీలో వుండి మామూలుగా మామూళ్లు వసూలు చేస్తున్నట్లు కనుగొనడం జరిగింది.

ఆ చెక్‌పోస్టు నుండి పోయే వాహనాల నుండి రు. 615 లు మామూళ్ళుగా వసూలు చేసిన మొత్తాన్ని అవినీతి నిరోధక శాఖ అధికారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడమే గాక అక్కడి అనేక అవక తవకలు జరుగుతున్నట్లు అవినీతి నిరోధక శాఖ డైరక్టరు శ్రీ సుశీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



మహారాజా నేషనల్ టేప్‌రికార్డర్

కేవలం రూ. 55/- లకే

పక్కిన అందమైన కేబినెట్‌లో బిగించబడి, ఆటోస్టాప్, బిల్ట్ ఇన్ మైక్ కంట్రోల్ స్విచ్-కం-చేంజర్ లాంటి సౌలభ్యాలు కలిగి, ఆటోలెవల్ కంట్రోల్‌తో కూడి, అయస్కాంత హెడ్ ఇయర్ ఫోన్ సాకెట్ వీర్యాలు గలదు. ధర రు 550 అయితే కేవలం రు. 55 లకే మా సేల్స్ ప్రమోషన్ పథకం క్రింద పొందవచ్చు. అద్దాలకు అవసరం లేదు. నేడే మీ పేర్లు నమోదు చేసుకోండి. ఏజెంట్లు కూడా కావలెను. AIR LINKER (AP)

114 A, Krishna Nagar, Near Kamal Cinema, NewDelhi-29

విజయవంతమయిన 15 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు.

అస్తమిస్తున్న సూర్యుని తీవ్రత అత్యల్పం. శెక్కలొచ్చిన పిల్లలు తల్లిదండ్రులు చంపి డబ్బు ఆశించగూడదు! ప్రేమను ఆశించాలి! ఎన్నెన్నో కోరికలు చంపుకొని తమ ప్రేమ ఫలితాన్ని సంతోషపెట్టాలని చూసిన తల్లిదండ్రులకు చివరకు ఏమి మిగిలింది?

సంధ్య థియేటర్ ఎంఎం
నిన్న హైదరాబాద్
2-15 5-45 9-00
అలంకార్
నిన్న - సికింద్రాబాద్
మధ్యాహ్నం 2.15 6.00 9.00

రాఘవ మహల్ కర్నూలు
కాకతీయ పిక్చర్ ప్యాలెస్
వెంకటేశ్వర రాజరాజేంద్ర
కరీంనగర్

బుకింగ్:- సంధ్య 35 ఎంఎం. లో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

వనితలకి మంచి అవకాశం!

జంట నగరాలలో

వనితలు సమస్యలు

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో వనితా లోకం ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటోంది.

వీటిని సలహాగారి దృష్టికి తీసుకువస్తే, అవి పరిష్కారం అయ్యే అవకాశాలు అధికం అవుతాయి.

ఇప్పటికే ఆంధ్రపత్రికలో వనితావాణి, విద్యారంగం —వేట సమస్య, నగరాలలో సమస్య వంటి శీర్షికలద్వారా ఎన్నో రకాల సమస్యలకి చర్చావేదికలు ఏర్పాటు చేశాము.

దాదాపు ఇరవయి లక్షల జనాభా గల జంట నగరాలలో నివసించే వనితల కోసం ఒక ప్రత్యేకమైన శీర్షిక ప్రారంభిస్తే బాగా ఉంటుందని

జంట నగరాలలో వనితాలోకం సమస్యలు అన్న శీర్షికని మొదలు పెట్టాము.

ఈ కొత్త శీర్షిక! హైదరాబాదు, సికింద్రాబాదులలో నివసించే వనితలకి మాత్రం పరిచయం అయి ఉంటుంది.

జంట నగరాలలో వనితలు ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారు.

ఏ సమస్య గురించి అయినా సరే వనితలు తమకు తోచినది రాసి పంపించాలని మా కోరిక.

కనీసం 500 నుంచి 1000 అక్షరాల దాకా ఉంటే బాగా వుంటుంది. ఇంతకు మించిన వాటిని వెయ్యటం కష్టం.

రాజధానిలోని వనితా లోకం ఈ కొత్త శీర్షికలో ఉత్సాహంతో పాల్గొని దానిని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

ప్రచురించిన ప్రతి రచనకీ రు. 20 లు పారితోషికం పంపుతాము.

రచయిత్రులు తమ రచనలో తమ పోటోలు కూడా పంపితే బాగుంటుంది. పోటోలు వెనుక రచయిత్రి సంతకం ఉండాలి.

నిబంధనలు:

★ రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే, కాగితానికి ఒక వంపు మాత్రమే పేజీలో రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాద్—29 కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ రచనలలో బాగుగా తమ స్వంత విశ్లేషణలా, లేదా సమాజం పోకడ కలిగిన కథలను బాగుపరచువారికి ప్రచురణకి స్వీకరించబడని రచనలూ, పోటోలు (తిప్పి పంపగలము.

★ అంది నిర్ణయాలు సంపాదకులవే. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటానికి వీలు ఉండదు.

★ రచనలు పంపే కవరు మీద స్పష్టంగా "జంట నగరాలలో వనితాలోకం సమస్యలు" అని రాసి ఉండాలి.

★ ప్రతి రచనతోనూ ఈ క్రింది కూపను జతపరచాలి. కూపను జతపరచని రచనలు ప్రచురణకి పరిశీలించడం జరుగదు. వాటి ప్రతిమీద పంపుతున్న రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి.

పేరు _____

పూర్తి చిరునామా _____

_____

_____

_____

తా. క. క.

తెలుగు సాహిత్య పత్రిక

1-7-1983 సంచిక

విశేషములు:

★ శంఖమంబోవని తీర్థము

★ గుండె గుండెకొక దీపం

★ దారితప్పిన కథ

సీరియల్స్:

★ తిరుచరణాలు

★ ఇది మేఘసందేశమా...

★ అతడు అడవిని జయించాడు

★ జీవన్ వ్యథలు



సూపర్ స్టార్ కృష్ణ

వ్యాసాలు, కథలు: నెక్స్ జీవిత పరమార్థమా?; మరణించిన వ్యక్తిని హత్యచేసిన స్త్రీ!, లోకంపోకడ, న్యాయస్థానాలు లేవు, ఇవేమిన మనుషులు, సినిమా, ధర్మపథం, మొదలగు మామూలు శీర్షికలన్నింటిలో....

పైవారమే ప్రారంభం కొత్త సీరియల్:

మానస మురళి

రచన: కొడాలి సాంబశివరావు